# భారతశక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 92 | హైదరాబాద్ | బుధవారం 24-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

రైల్వే సరికొత్త సిగ్నలింగ్ వ్యవస్థ.. తగ్గనున్న ప్రమాదాలు

## నేటి భారతం

- ఆడ, మొగ ఎప్పటికీ ఒకటి కాదు.. సమానం అసలే కాదు.. ఎలాగో తెలుసా..?
- అతడు వీర్యాన్నిస్తే ఆమె దాన్ని బిడ్డగా మారుస్తుంది.. అతడు బియ్యాన్నిస్తే ఆమె వాటిని అన్నంగా మారుస్తుంది.. అతడు చిరునవ్వును ఇస్తే ఆమె ప్రశాంత ఇస్తుంది.. అతడు గృహాన్ని ఇస్తే ఆమె దాన్ని స్వర్గసీమగా మారుస్తుంది..
- అంటే మీకు ఏమి అర్థం అయ్యింది..? అతడు ఆమెకు ఏమి ఇస్తాడో దానికి పదింతలు చేసి తిరిగి ఇస్తుంది..
- మరి ఏమేమి అందిస్తున్నారు.. ఎంత లాభం పొందుతున్నారు..? ఒక్కసారి ఆలోచించండి..
- ఇప్పటికి అర్థం అయ్యిందా ఆడవారు మొగవారికి ఎప్పుడూ సమానం కాదు..
వారు అంతకు మించి గొప్పవారు..
ఈ నిజాన్ని గ్రహించండి..

– బోయినపల్లి రమణా రావు, సీనియర్ జర్నలిస్ట్
(మేధావి విలియం గోల్డింగ్ మాటల నుంచి స్ఫూర్తి)

## ఢిల్లీలో వేడుకగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

- ఉత్తమ నటులుగా అవార్డు అందుకున్న షారుఖ్, విక్రాంత్
- మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డుల ప్రదానం


11లో



## జర్మనీకి భారత పర్యాటకుల వెల్లువ..

యూరప్‌లోనే టాప్3 డెస్టినేషన్!

11లో

## తిరుమల శ్రీవారికి విలువైన కానుక సమర్పించిన తెలంగాణ ఎంపీ


11లో

- శ్రీవారికి రూ.60 లక్షల విలువైన స్వర్ణాభరణం సమర్పణ
- 535 గ్రాముల బరువున్న స్వర్ణాభరణం
- రంగనాయకుల మండపంలో ఆభరణాన్ని స్వీకరించిన అధికారులు
- వివరాలు వెల్లడించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

## కులగణన తేల్చాకే స్థానిక పోల్స్..


11లో



## అమెరికాకు గుడ్ బై చెప్పండి...

భారతీయ నిపుణులకు బెటర్ వర్క్ వీసాలు ఆఫర్ చేస్తున్న ఐదు దేశాలు

## ప్రజల సొమ్ముతో పండుగ కానుకలు వద్దు

కేంద్ర ఆర్థిక శాఖ కీలక ఆదేశాలు

- దీపావళి సందర్భంగా ఆర్థిక శాఖ నిర్ణయం
- మంత్రిత్వ శాఖలకు తాజాగా ఆదేశాల జారీ
- ఆర్థిక క్రమశిక్షణ కోసమే నిర్ణయమని వెల్లడి


11లో

## మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనుకాడం


11లో



## కొంపలు ముంచుతున్న కోలివింగ్ షేర్ హాస్టల్స్..

- ప్రభుత్వ నియంత్రణ కరువవడంతో పెను ముప్పు..
- హైదరాబాద్ లో అడుగడుగునా షేర్ హాస్టల్స్..
- బాధ్యత, నియంత్రణ లేకుండా నడుస్తున్న హాస్టళ్లు..
- ఈ హాస్టళ్ల నిర్వాహణకు ఎవరు అనుమతులు ఇస్తున్నారు..?
- జీ.హెచ్.ఎం.సి. అధికారులు ఏమి చేస్తున్నారు..?
- పోలీస్ వ్యవస్థ అనేది అసలు పని చేస్తోందా..?
- ప్రభుత్వం దృష్టికి ఈ కల్చర్ వ్యవహారం రాలేదా..?
- పరోక్షంగా అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించడం కాదా..?
- ఓయో హోటల్స్ పై ఉక్కుపాదం మోపుతున్నారు..
- మరి వాటికంటే ప్రమాదకరంగా ఈ హాస్టల్స్ సాగుతున్నాయి..
- నియంత్రణ లోపించడంతో విచ్చలవిడితనానికి కేరాఫ్ అడ్రస్ గా మారిపోతున్నాయి..
- ఈ కల్చర్ ని తుదముట్టించాలని డిమాండ్ చేస్తున్న " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

12లో

# సంపాదకీయ

## జీఎస్టీ సవరణతో అమెరికాకు చెక్

జీఎస్టీ శ్లాబుల్లో మార్పులతో కోట్ల మంది భారతీయుల రోజువారీ ఆర్థిక భారం కొంత తగ్గనుంది. నిత్యావసరాలైన పాలు, బ్రెడ్ వంటి వాటితోపాటు జీవిత బీమా, ఆరోగ్య బీమా, ప్రాణాధార ఔషధాలు లాంటి వాటిపై పన్నును పూర్తిగా తొలగించారు. చిన్న కార్లు, టెలివిజన్లు, ఎయిర్ కండిషనర్ల మీద పన్ను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతుంది. ఇతర సాధారణ వస్తువులైన హెయిర్ ఆయిల్, సబ్బు, షాంపూ వంటి వాటిపై 12 లేదా 18 శాతానికి బదులుగా 5 శాతం పన్ను మాత్రమే ఉంటుంది. వస్తు సేవల పన్నుల శ్లాబుల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల ప్రారంభంలో ప్రకటించారు. దీని వల్ల పన్నుల విధానం సరళీకృతంగా మారుతుందని...ఇంటి ఖర్చులు తగ్గుతాయని భావిస్తున్నారు. విజయ దశమి పండుగ సందర్భంగా ప్రజలు కొత్త కార్లు, దుస్తులు కొనుగోలు చేస్తారు. ఇలాంటి సమయంలో జీఎస్టీ రేట్లు తగ్గించడం పండగ సీజన్‌లో కొత్త వస్తువుల కొనుగోలుకు ఉత్సాహాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. పన్ను తగ్గింపు వల్ల వినియోగ వస్తువులైన ప్యాకేజ్డ్ ఫుడ్, దుస్తుల అమ్మకాలు ఈ నాలుగు నెలల్లో పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. అమెరికా విధించిన 50శాతం సుంకాల ప్రభావాన్ని జీఎస్టీ సవరణ తగ్గించవచ్చు. ప్రజలకు డబ్బు మిగలడం వల్ల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది బడ్జెట్‌లో ఆదాయపు పన్ను శ్లాబులను మార్చడం ద్వారా రాయితీలు, రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించడం, తాజాగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ కోతలు కొనుగోళ్లు పెరగడానికి సానుకూలంగా ఉన్నాయి. రిలయన్స్, హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్, మహీంద్రా అండ్ మహీంద్రా లాంటి సంస్థలు పన్నుల తగ్గింపు లాభాన్ని వినియోగదారులకు అందించడం ద్వారా అమ్మకాల్ని పెంచుకుంటున్నాయి. ఆగస్టులో ప్రధాని మోదీ ప్రకటన తర్వాత కార్ల తయారీ సంస్థలు ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో కార్ల కంపెనీల షేర్లు 6-17 శాతం పెరిగాయి. జీఎస్టీ సవరణల తర్వాత కార్ల గురించి అడిగే వారి సంఖ్య పెరిగిందని డీలర్లు చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది అమ్మకాలు 30 నుంచి 40శాతం పెరుగుతాయని భావిస్తున్నట్లు ముంబయిలోని హీరో మోటోకార్ప్ షోరూమ్ డీలర్ ఒకరు చెప్పారు. "ధరలు తగ్గడంతో తొలిసారి బైక్ కొంటున్న వారి నుంచి ఎంక్వైరీలు ఎక్కువగా వస్తున్నాయి" అని హీరో మోటోకార్ప్ సంస్థ ఇండియా చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అశుతోష్ వర్మ వివరించారు. ఇప్పటి వరకు ఇలాంటి పరిస్థితి "తక్కువ ధర మోడళ్ల" విషయంలోనే ఉండేదని ఆయన అన్నారు. తాను ఈ ఏడాది 200సీసీ బైక్ కొనాలని భావిస్తున్నట్లు విశాల్ పవార్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చెప్పారు. "పండుగ డిస్కౌంట్లు, పన్నుల కోత వల్ల ఏదైనా కొనడానికి ఇదే మంచి సమయం. ఈ దసరా పండగ సందర్భంగా నేను బైక్ కొంటున్నాను" అని ఆయన అన్నారు. ఇకపై తమ ఉత్పత్తుల కొనుగోళ్లు పెరుగుతాయని వినియోగ వస్తువుల తయారీ సంస్థలు కూడా ఆశాభావంతో ఉన్నాయి. పన్ను తగ్గింపుతో పాటు దేశావ్యాప్తంగా ఈ ఏడాది పంటలు బాగా పండటంతో ఎయిర్ కండీషనర్ల వంటి వస్తువుల మార్కెట్ మెట్రో నగరాలను దాటి విస్తరిస్తుందని భావిస్తున్నట్లు గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన సవ్యసాచి గుప్తా చెప్పారు. అయితే జీఎస్టీ తగ్గించడం వల్ల గోద్రెజ్ లాంటి కంపెనీలు డిమాండ్ ఏ మేరకు ఉంటుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో ధరల తగ్గింపుకు సంబంధించిన లేబుల్స్ ముద్రించడంలో బిజీగా మారాయి. మేం పాత, కొత్త ధరలను పక్క పక్కనే ముద్రిస్తున్నాం. దాని వల్ల వినియోగదారుడికి ధర ఎంత తగ్గిందో తెలుస్తుంది" అని సవ్యసాచి గుప్తా బీబీసీకి చెప్పారు. చిన్న బ్రాండ్లు, దుకాణదారులు తగ్గిన పన్నులకు అనుగుణంగా ధరల్ని సవరించే పని పూర్తి స్థాయిలో చేపట్టలేదు. వారి వద్ద తగినంత సమయం, వర్కర్లు లేకపోవడంతో తగ్గిన ధరలతో ప్యాకింగ్ చేయడం కష్టంగా మారింది. ముంబయిలోని ప్రఖ్యాత క్రాఫోర్డ్ మార్కెట్ నగరంలో అతి పెద్ద హోల్‌సేల్ రిటైల్ మార్కెట్. ఇక్కడ సుగంధ ద్రవ్యాల నుంచి గుండీల వరకు అన్నీ అమ్ముతారు. జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల గురించి ఈ మార్కెట్‌లో కొద్ది మంది దుకాణదారులకు మాత్రమే అవగాహన ఉంది. అవగాహన ఉన్న వారిలోనూ అయోమయం కనిపిస్తోంది. తాను హోల్‌సేల్‌గా కొనుగోలు చేసిన వస్తువుల ధరల్ని సవరించిన శ్లాబులకు అనుకుణంగా ఎలా మార్చాలనే దాని గురించి సరఫరాదారులతో చర్చిస్తున్నట్లు టపాసుల దుకాణం నిర్వహిస్తున్న షేక్ రెహమాన్ చెప్పారు. ఆయన దుకాణానికి పక్కనే ఉన్న బ్రైడల్ షోరూమ్‌లో నిరాశ కనిపిస్తోంది. ప్రభుత్వం రెండున్నర వేల రూపాయల కంటే తక్కువ ఉన్న దుస్తులపై జీఎస్టీ తగ్గించింది. అంత కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై జీఎస్టీ 18శాతంగా ఉంది. పెళ్లికి ధరించే దుస్తుల ధరలు రెండున్నర వేల రూపాయల కంటే ఎక్కువే ఉంటాయి. దీంతో నరేష్‌కు చెందిన బ్రైడల్ షోరూమ్‌లో దుస్తులు కొంటే 18శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. దీని ప్రభావం సరఫరా వ్యవస్థలతో పాటు డిజైనర్లు, చేనేత కళాకారులు, రిటైలర్లు, కస్టమర్లపై పడుతుంది. "భారతీయులు పెళ్లికి ధరించే దుస్తుల మీద భారీగా ఖర్చు పెడతారు. పెళ్లిళ్ల సీజన్ త్వరలో ప్రారంభం కానుంది. అయితే పన్నుల పెరుగుదల వల్ల ఈ ఏడాది కొనుగోళ్లు కాస్త మందగించవచ్చు" అని నరేష్ చెప్పారు అయితే జీఎస్టీ తగ్గింపు ప్రభావం విస్తృత స్థాయిలో సానుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. "జీఎస్టీ తగ్గించడం వల్ల మధ్య తరగతి ప్రజల నెలవారీ ఖర్చులో మూడోవంతు ప్రయోజనం కలుగుతుంది. దీని వల్ల వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది" అని క్రిసిల్ రేటింగ్ ఏజెన్సీ చెబుతోంది. జీఎస్టీ సవరణ ప్రభావం "తయారీ సంస్థలు ధరల తగ్గింపును ఏ మేరకు వినియోగదారులకు అందిస్తాయి" అనే దానిపై ఉంటుందని రేటింగ్ ఏజన్సీ క్రిసిల్ ఒక నివేదికలో తెలిపింది. దీని ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంపైనా ఉంటుందని అంచనా వేసింది. వస్తు సేవల పన్ను శ్లాబుల్లో మార్పుల వల్ల ఏడాదికి వేల కోట్ల రూపాయల ఆదాయం నష్టపోతామని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే మూడీస్ లాంటి రేటింగ్ ఏజన్సీస్ మాత్రం ప్రభుత్వ అంచనాల కంటే ఎక్కువే ఉండవచ్చని భావిస్తున్నాయి. రానున్న సంవత్సరాల్లో ఖజానాపై భారం ఇంకా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నాయి. గతేడాది 20శాతం పెరుగుదలతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో కేంద్ర ప్రభుత్వ పన్ను వసూళ్లు స్వల్పంగా పెరిగాయి. అయితే ఖర్చుల పెరుగుదల 20 శాతం కంటే ఎక్కువగా ఉందిఆర్థిక లోటు నియంత్రణ, ఆదాయ వ్యయాల మధ్య అంతరం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల నిర్మాణంలో వేగానికి రానున్న రోజుల్లో బ్రేకులు వేయాల్సి రావచ్చు.

# ఎమ్మెల్యేలపై చర్యలు...

అమరావతి, సెప్టెంబర్ 23, (భారత శక్తి):
అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన వైసీపీ? 11మంది ఎమ్మెల్యేలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో ఆ పార్టీకి టెక్నికల్‌గా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కలేదు. అయితే? సభలో నాలుగు పార్టీలు ఉండగా? మూడు కూటమి మిత్రపక్షాలే. ఇక మిగిలి ఉంది మేమే కాబట్టి? మాకు ఆ హోదా కావాలన్నది వైసీపీ డిమాండ్. ప్రధాన ప్రతిపక్ష హోదా ఎలాపడితే అలా ఇచ్చేసేదికాదని, సభా నియమాల ప్రకారం నడుచుకుంటూ అందుకు తగ్గట్టు జనం ఇచ్చిన తీర్పును బట్టే ఇచ్చేదన్నది ప్రభుత్వ వాదన. ఈ విషయంలో వైసీపీ కోర్ట్‌కు వెళ్ళినా లక్ష్యం మాత్రం నేరవేరలేదు. తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఉండదు కాబట్టి మేం? అసెంబ్లీకి రాబోమంటూ? పట్టుదలగా ఉన్నారు మాజీ సీఎం జగన్. ఈ పరిస్థితుల్లో? వైసీపీ ఎమ్మెల్యేలకు కొత్త భయం పెరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరిగే ప్రతీసారి వైసీపీ వాళ్లు సభకు రావాలి.. రాకుంటే చర్యలు తప్పవని అంటున్నారు స్పీకర్, డిప్యూటీ స్పీకర్. బడ్జెట్ సెషన్‌లో వైసీపీ సభ్యులు మమ అనిపించినా? టెక్నికల్‌గా అవి కౌంట్‌లోకి రాలేదు. దీంతో వరుసగా 60 రోజులు సభకు హాజరుకాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవచ్చని తాజాగా హాట్ కామెంట్స్ చేశారు ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు. ప్రస్తుతం సెషన్ నడుస్తున్న క్రమంలో? సభకు హాజరవకుంటే? అనర్హత వేటు వేస్తామని, మీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కూడా హెచ్చరించారు. ఇదే ఇప్పుడు పొలిటికల్ హాట్ అయ్యింది. తమ ఎమ్మెల్యేలపై చర్యల అంశంలో గతంలోనే స్పందించారు వైసీపీ అధ్యక్షుడు జగన్. వాళ్లకు బుద్ధి పుట్టినట్టు చర్యలు తీసుకోమనండి? ఎవరు కాదన్నారంటూ రియాక్ట్ అయ్యారాయన. తాజాగా వైసీపీ ఎల్పీ సమావేశంలో కూడా ఇదే అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వాళ్ళు ఈ అంశాన్ని జగన్ ముందు ప్రస్తావించటంతో ఆయన కూడా గతంలో స్పందించిన తరహాలోనే చర్యలు తీసుకోనివ్వండి.. చూద్దాం అన్నట్టు తెలిసింది. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించటానికే కదా? మనం సమయం అడుగుతోంది. టెక్నికల్ రీజన్స్‌తో ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా కనీసం నిర్దిష్ట సమయం ఇస్తామని కూడా క్లారిటీగా చెప్పడం లేదు? 40 శాతం ఓట్లు వచ్చిన మనల్ని సాధారణ సభ్యులుగా పరిగణించి రెండు, మూడు నిమిషాల సమయం ఇస్తే సరిపోదు కదా.. అని జగన్ అన్నట్టు చెప్పుకుంటున్నారు. అదే సమయంలో? సభకు వెళ్ళని సభ్యుల మీద ఏకపక్షంగా చర్యలు తీసుకోవడం కూడా సాధ్యం కాదనేది వైసీపీ వర్షన్. చర్యలు తీసుకోబోయే ముందు స్పీకర్ వైసీపీ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలి. ఆ నోటీసులకు వాళ్ళు సమాధానం చెప్పాలి. ఆ సమాధానాలకు సంతృప్తి చెందక పోతేనే.. స్పీకర్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ విషయంలో ఇప్పటికే వైసీపీ కోర్ట్‌కు వెళ్లి ఉండటం, స్పీకర్ యాక్షన్ తీసుకున్నా తిరిగి కోర్టును ఆశ్రయించే అవకాశం ఉండటం లాంటి కారణాలతో సాగదీత ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.
అంతేతప్ప ఇప్పటికిప్పుడు యాక్షన్ తీసుకునే అవకాశం ఉండకపోవచ్చన్నది విశ్లేషకుల మాట. దీంతో ఒకరిద్దరు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మినహా మిగతా వారిలో దాని గురించి అంత టెన్షన్ లేనట్టు తెలుస్తోంది. ఒకవేళ సీరియస్ యాక్షన్ తీసుకున్నా? దానికి విరుగుడు మందును పార్టీ అధినేత జగన్ ఎలాగూ సిద్ధం చేస్తారు కాబట్టి కంగారేం లేదన్నది సీనియర్ ఎమ్మెల్యేల అభిప్రాయం అట. సభకు హాజరవలేదని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకున్న దాఖలాలు దేశంలో ఎక్కడా లేవని గుర్తు చేస్తున్నారు పొలిటికల్ పండిట్స్. రాజకీయ సవాళ్ళకు, చట్టపరంగా తీసుకునే చర్యలకు చాలా తేడా ఉంటుందని భావిస్తున్నారు. అయితే? ఇవన్నీ తెలియకుండానే స్పీకర్, డిప్యూటీ స్పీకర్ కామెంట్స్ చేస్తారా అన్నది ఇంకో క్వశ్చన్. దీంతో గవర్నమెంట్ యాక్షన్, అందుకు వైసీపీ రియాక్షన్ ఎలా ఉండబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది.

### రాజీనామాకు సిద్ధమౌతున్న

# మరో ఏడుగురు ఎమ్మెల్సీలు

విజయవాడ, సెప్టెంబర్ 23, (భారత శక్తి):
ఏపీలో విచిత్ర రాజకీయ పరిస్థితుల కొనసాగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూటమి టార్గెట్ చేస్తోంది. కూటమిని తట్టుకొని నిలబడాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే పోరాడుతోంది. ప్రభుత్వ వైఫల్యాలను వైసీపీ ఎమ్మెల్సీలు ఎండగడుతున్నారు. మండలి చైర్మన్గా వైసీపీ నేత ఉండడంతో గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. మంత్రులు ధీటుగా బదిలిస్తున్నారు కానీ.. కూటమి ఎమ్మెల్సీ ల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందడం లేదు. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి శాసనమండలిపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున వైసీపీ ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ఏడాది కిందట వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు ఇప్పుడు కూటమి బాటపడుతున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత దాదాపు ఆరుగురు వరకు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి. వారి రాజీనామాకు చైర్మన్ తెలపకపోవడంతో పొలిటికల్ జంక్షన్ లో నిలబడి పోయారు. అయితే ఇప్పుడు ప్రత్యేక వ్యూహంతో కూటమి ఆహ్వానించడంతో ఆ పార్టీలో చేరిపోయారు. అయితే మండలి పై పూర్తి పట్టు సాధించేందుకు చంద్రబాబు గట్టి ప్లాన్ వేసినట్లు సమాచారం. శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత ఉంది. 2027 నాటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం మండలిలో 58 మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం అధికారికంగా తెలుగుదేశం పార్టీకి 10, జనసేనకు ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. అయితే మార్చిలో జరిగిన ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్సీలు కూటమికి సొంతమయ్యారు. ప్రస్తుతం శాసనమండలిలో టిడిపి కూటమి బలం 16 మంది ఎమ్మెల్సీలు. మరో ఏడుగురు ఎమ్మెల్సీలు కూటమి పార్టీల్లో చేరారు. ఈ లెక్కన కూటమి బలం 23 కు చేరింది. ఇంకా చాలామంది ఎమ్మెల్సీలు టిడిపి కూటమి టచ్ లోనే ఉన్నారు. ఈ లెక్కన మరో ఏడుగురు ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకుంటే.. మండలిలో కూటమికి చేజిక్కినట్టే. మొన్న ఆ మధ్యన విజయనగరం జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్సీ టిడిపికి సహకరించారని అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే.
అయితే ఆయన కోర్టుకు వెళ్లి ఎమ్మెల్సీ పదవిని తిరిగి పొందారు. టిడిపికి మద్దతు గానే ఉన్నారు. అలాంటి చాలామంది ఎమ్మెల్సీలు ఉన్నారు. ప్రస్తుతం మండలి చైర్మన్ వద్ద ఏడుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా లేఖలు ఉన్నాయి.
అవి ఆమోదానికి నోచుకోవడం లేదు. దీంతో ఎమ్మెల్సీలు కోర్టుకు వెళ్లారు. వారి రాజీనామాల విషయంలో కోర్టు అనుకూల తీర్పు ఇస్తే.. మరో ఏడుగురితో సైతం రాజీనామా చేయించేందుకు కూటమి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. తద్వారా సభలో 30 మంది ఎమ్మెల్సీలతో చైర్మన్ మోసేన్ రాజు పై అవిశ్వాసానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ కోర్టుకు ఆశ్రయించారు. దీంతో ఓ పదివేల రూపాయలు జరిమానా కట్టాలని శాసనమండలి కార్యాలయానికి ఆదేశించింది కోర్టు. ఈ కేసు విచారణకు గాను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని కోర్టు ఆ నిర్ణయానికి వచ్చింది. దీంతో రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల విషయంలో కోర్టు సానుకూల తీర్పు వస్తుందని భావిస్తున్నారు. కోర్టు తీర్పు ఆధారంగా శాసనమండలిలో వైసిపి భవితవ్యం ఆధారపడి ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలు...

### జగన్‌తో విబేధిస్తున్న ఆ ఆరుగురు





విశాఖపట్టణం, సెప్టెంబర్ 23, (భారత శక్తి):
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీకి గుడ్ బై చెబుతారా? తమంతట తాము బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారా? లేకుంటే అధికార పార్టీ ప్రలోభ పెడుతోందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లా అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం తాజాగా ఒక ప్రకటన చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్ళిపోయే అవకాశం లేదని తేల్చి చెప్పారు. చివరి వరకు తమ కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతుందని.. జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులమని చెప్పుకునే ప్రయత్నం చేశారు. అయితే ఉన్నపలంగా వైసీపీ ఎమ్మెల్యే ఇప్పుడు పార్టీ మారడం లేదని చెప్పడం మాత్రం హాట్ టాపిక్ అవుతోంది. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు టిడిపిలో చేరడం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏడాది పాటు ఎదురుచూసిన వారు ఇప్పుడు చేరుతుండడం ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో బిజెపిలోకి ఒక ఎమ్మెల్సీ వెళ్లడం కూడా చర్చకు దారితీస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చుట్టూ ఏదో జరుగుతోందన్న అనుమానం బలపడుతోంది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 11 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అందులో ఐదుగురు పార్టీలో సీనియర్లు. ఆపై జగన్మోహన్ రెడ్డి సొంత సామాజిక వర్గానికి చెందినవారు. మిగతా వారు మాత్రం కొత్తవారే. కూటమి ప్రభంజనాన్ని సైతం తట్టుకొని నిలబడ్డారు. అయితే వారు అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అనాలని ఎక్కువ మందికి ఆలోచన ఉంటుంది. ఎందుకంటే ఎమ్మెల్యేగా గెలిచి సభలో అడుగుపెట్టడం అనేది ప్రతి ఒక్కరి కల. కానీ జగన్మోహన్ రెడ్డి రాజకీయ కోణంలో ఆలోచించి సభకు గైర్హాజరవుతున్నారు. అయితే వైసీపీకి తక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నా.. అందులో ఎక్కువ మంది జగన్ నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. దీంతో వారంతా అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఏపీలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 18న ప్రారంభం అయ్యాయి.
అదే రోజు జగన్ పార్టీ ఎమ్మెల్యేలు తో సమావేశం అయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని తేల్చి చెప్పారు. సభకు హాజరైన మాట్లాడే అవకాశం ఇవ్వనందున.. మనం సభకు వెళ్లడం వృథా ప్రయాస అని చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఒకరిద్దరు ఎమ్మెల్యేలు బాహటంగానే వ్యాఖ్యానాలు చేసినట్లు ప్రచారం సాగుతోంది. సభకు వెళితే బాగుంటుందన్న అభిప్రాయం వినిపించింది. అయితే సీనియర్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సారథ్యంలో మీరు సభకు వెళ్ళొచ్చని జగన్ ఎమ్మెల్యేలతో అన్నట్లు కూడా టాక్ నడిచింది. కానీ అందుకు పెద్దిరెడ్డి విముఖత చూపడంతో అక్కడితో ఆ చర్చ ఆగిపోయింది. జగన్ తిరిగి బెంగళూరు వెళ్ళిపోయారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల అంశంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పాడేరు వైద్య కళాశాల విషయంలో కూడా ఉమ్మడి విశాఖ జిల్లా నేతలు ఆందోళన చేపట్టారు. అయితే పక్కనే ఉన్న అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం మాత్రం హాజరు కాలేదు. ఆపై సీఎం చంద్రబాబు సమక్షంలో వైసీపీ ఎమ్మెల్సీలు టిడిపిలో చేరారు. దీంతో రాజకీయంగా కూటమి సరికొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డిని విభేదించి ఓ ఐదు, ఆరుగురు ఎమ్మెల్యేలు సభకు హాజరైతే ఇబ్బందుల్లో పెట్టవచ్చన్న ఆలోచనలో కూటమి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రముఖంగా అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం పేరు వినిపిస్తోంది. ఆయనతో పాటు ఓ ఐదుగురిని సభకు రప్పించి.. ప్రజాక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డిని పలుచన చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## ప్రజలకు 8 వేల కోట్లు మిగులు

నెల్లూరు, సెప్టెంబర్ 23, (భారత శక్తి):
దేశంలో నూతన జీఎస్టీ విధానం ఈరోజు నుంచి అమల్లోకి వచ్చింది. సామాన్యులకు ఊరటనిచ్చేలా అనేక వస్తువులపై జీఎస్టిని తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. చాలా రకాల వస్తువులను ఐదు శాతం జీఎస్టీ పరిధిలోకి రావడంతో వాటి ధర తగ్గనుంది. నూతన జీఎస్టీ విధానానికి సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక బుక్ లెట్ విడుదల చేశారు. ఇది పూర్తిగా తెలుగులోనే రూపొందించారు. మరోవైపు కొత్త జీఎస్టీ విధానం కారణంగా ఏపీ ప్రజలకు 8 వేల కోట్ల రూపాయల వరకు ప్రయోజనం అని ఏపీ వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు తెలిపారు. చాలా వస్తువులపై ప్రస్తుతం జీఎస్టీ 18% ఉంది. అది ఐదు శాతానికి తగ్గితే భారీగా ధరలు తగ్గుతాయని వాణిజ్య పనుల శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా వెన్న, నెయ్యి,పన్నీరు, సబ్బులు, షాంపూ, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీ వంటి వాటిపై పన్ను తగ్గనుంది. ప్యాశ్చరైజ్డ్ పాలు, పన్నీరు, బ్రెడ్ వంటి వాటికి జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు లభించింది. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టీవీలు, ఏసీలు, సిమెంట్ వాటిపై జీఎస్టీని 28% నుంచి 18 శాతానికి తగ్గించడంతో మధ్యతరగతి వారికి భారీ ఉపశమనం. స్వీట్లు,చాక్లెట్లు, ఐస్ క్రీమ్స్ మీద కూడా పన్ను ఐదు శాతానికి తగ్గనుంది. వ్యవసాయ రంగానికి సంబంధించి ఎరువులు, పురుగు మందులు, ట్రాక్టర్ల పై జీఎస్టి 15% నుండి ఐదు శాతానికి తగ్గించారు. ఇక ఏపీలో ప్రత్యేకంగా జీఎస్టీ తగ్గింపుతో చాలా రంగాలకు ఉపయోగం ఉంది. ముఖ్యంగా చేనేత, హస్తకళలకు సంబంధించి జీఎస్టీ తగ్గింపుతో చాలా రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. మన రాష్ట్రంలో చేనేత రంగానికి సంబంధించి పొందూరు ఖాది, ధర్మవరం, పోచంపల్లి, మంగళగిరి చేనేత వృత్తుల వారికి.. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం అధికంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ఎగుమతులు పెరిగేందుకు అవకాశం లభించనుంది. సేవ రంగం, హోటల్ వసతులపై జిఎస్టి తగ్గింపు వల్ల.. హోటల్ చార్జీలు కూడా తగ్గుతాయి. ఫలితంగా విశాఖ లాంటి పర్యాటక నగరంలో సామాన్యుడికి సైతం షెల్టర్ దక్కి అవకాశం ఉంది. ప్రజారోగ్యానికి సంబంధించి మందులు, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం లపై కూడా జీఎస్టీని తగ్గించడం మంచి నిర్ణయం. ఇది రాష్ట్రానికి ఎంతో మేలు జరిగేలా ఉందని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు

## చీరలు..బహుమతులు.. పుస్తకాలు

### పవన్ కు పిఠాపురం ప్రజలు ఫిదా

కాకినాడ, సెప్టెంబర 23, , (భారత శక్తి):
పిఠాపురం నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రత్యేకతను చాటుకుంటూ వస్తున్నారు. ప్రతి పండుగను ఒక వేడుకగా జరుపుకుంటున్నారు. తాజాగా దసరా ఉత్సవాలకు అమ్మవారికి చీరలు పంపించారు. పిఠాపురంలో పాదగయ క్షేత్రానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు అక్కడ ఘనంగా జరుగుతాయి. ఆలయంలోని రాజరాజేశ్వరి అమ్మవార్లకు ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలు కూడా చేస్తారు. పదో శక్తి పీఠమైన పూరుహితిక అమ్మవారికి కుంకుమార్చనలు కూడా చేస్తారు. అయితే దసరా శరన్నవరాత్రి వేడుకలకు గాను అమ్మవారిని అలంకరించేందుకు 22 చీరలను ప్రత్యేకంగా పంపారు. ఈ దేవీ నవరాత్రుల్లో ఒకరోజు పవన్ వచ్చి అమ్మవారిని దర్శించే అవకాశం ఉందని ఆలయ వర్గాలు చెబుతున్నాయి. గతంలో పవన్ కళ్యాణ్ శ్రావణమాసం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో మహిళలకు 14 వేల చీరలను అందించారు. పవన్ వదిన, ఎమ్మెల్సీ నాగబాబు భార్య పద్మజ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అప్పట్లో పాదుగయ క్షేత్రంలో ఐదు బృందాలుగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. వేలాది మంది మహిళలు ఈ సామూహిక పూజల్లో పాల్గొన్నారు. వారికి నాగబాబు భార్య పద్మజ పవన్ కళ్యాణ్ సమకూర్చిన 14000 చీరలను అందించారు. అయితే ఏకంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ కోసం చీరలు పంపించడం పై మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. మరోవైపు పిఠాపురంలో రాఖీ పండుగ సందర్భంగా వితంతు మహిళలకు 1500 చీరలను పంపించారు పవన్ కళ్యాణ్. వివిధ కారణాలతో వైధవ్యం పొందిన మహిళలకు సోదరుడిగా అండగా నిలిచారు పవన్. సోదరుడిగా తాను ఉన్నానని భరోసా కల్పించేందుకు, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు పవన్ చీరలను అందజేశారు. జనసైనికులు ఇంటింటికి వెళ్లి ఈ చీరలను అప్పట్లో అందించారు. ఏపీ డిప్యూటీ సీఎం గా ఉంటూ పిఠాపురం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు పవన్ కళ్యాణ్. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూనే.. ప్రతి వర్గానికి దగ్గర అయ్యేలా ప్రయత్నం చేస్తున్నారు.

# కవిత మాస్టర్ మైండ్...



హైదరాబాద్, సెప్టెంబర్ 23,(భారత శక్తి): రాజకీయాలలో బంధాలకు, అనుబంధాలకు తావు ఉండదు. రాజకీయ నాయకులకు అధికారమే ముఖ్యం కాబట్టి.. దానికోసమే పాకులాడుతూ ఉంటారు. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తూ ఉంటారు. అవసరమైతే కుటుంబ సభ్యులను వదులుకోవడానికి వెనుకాడరు.. తరహా ఉదంతాలు మన దేశంలో ఎన్నో చోటుచేసుకున్నాయి. చోటు చేసుకుంటూనే ఉన్నాయి.. కాకపోతే జరుగుతున్న సంఘటనలు మాత్రమే మారుతున్నాయి. అంతిమంగా పరమార్ధం మాత్రం ఒకటే.తెలంగాణ రాష్ట్రంలో గడచిన పది సంవత్సరాలు భారత రాష్ట్ర సమితి తిరుగులేని స్థానంలో ఉండేది. ప్రతిపక్షాన్ని చీల్చడం ద్వారా కేసిఆర్ తిరుగులేని నాయకుడిగా తెలంగాణలో స్థిరపడిపోయారు. తన వారసుడిగా కేటీఆర్ ను తెలంగాణ సమాజానికి పరిచయం చేశారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహారాలు మొత్తం కేటీఆర్ చూసుకునేవారు. ఒకరకంగా అనధికారిక ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగే వారు. కేటీఆర్ స్థాయిలోనే ఉద్యమం చేసిన కవితకు చెప్పుకునే స్థాయిలో పదవులు దక్కలేదు. 2014లో పార్లమెంట్ సభ్యురాలిగా.. ఎన్నికయ్యారు. జాగృతి వ్యవస్థాపకరాలిగా కొనసాగే వారు. పార్టీలో కీలక వ్యవహారాలు సాగించే పదవి అనేది ఆమెకు ఉండేది కాదు. ఒక రకంగా పార్టీకి ఉన్న ఎంపీలలో ఆమె ఒక ఎంపీగా ఉండేవారు. చివరికి ఆమెకు పార్లమెంట్లో ఫ్లోర్ లీడర్ పదవి కూడా కేసీఆర్ ఇవ్వలేదు. ఇవన్నీ కూడా కవితకు ఇబ్బందిని కలిగించాయి. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత.. కవితకు కేసిఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఎంపీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కవిత ప్రాధాన్యం పార్టీలో మరింత తగ్గిపోయింది. ఇది ఇలాగే కొనసాగితే తనకు ఇబ్బందికరమని భావించిన ఆమె పార్టీపై వ్యతిరేక స్వరం వినిపించారు. ఇదే క్రమంలో పార్టీ అధిష్టానం ఆమెను సస్పెండ్ చేసింది.. ఈ నేపథ్యంలోనే కవితను మరింత ఇబ్బంది పెట్టాలని ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రయత్నాలను కవిత అత్యంత చాకచక్యంగా తిప్పి కొట్టారు. పార్టీ తనను సస్పెండ్ చేస్తే.. కవిత ఏకంగా పార్టీకి రాజీనామా చేయడంతో పాటు.. పార్టీ ద్వారా లభించిన ఎమ్మెల్సీ పదవికి కూడా ఆమె రాజీనామా చేశారు. రాజీనామా కూడా స్పీకర్ ఫార్మాట్ లోనే కవిత సమర్పించారు. ఆ తర్వాత శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి ఫోన్ కూడా చేశారు. కవిత రాజీనామా చేసిన సమయం ప్రకారం చూసుకుంటే ఈపాటికి మండలి చైర్మన్ ఆమోదం తెలిపి ఉండేవారు. కానీ ఆయన వేచి చూసే ధోరణి కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం సుఖేందర్రెడ్డి కాంగ్రెస్ వైపు ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో ఆయన గులాబీ పార్టీలో ఉండేవారు.. సాధారణంగా స్పీకర్ ఫార్మాట్లో చేసిన రాజీనామాను వెంటనే ఆమోదిస్తారు. కానీ ఆయన పెండింగ్లో పెట్టారు. తద్వారా భారత రాష్ట్ర సమితికి షాక్ ఇచ్చే పరిణామాన్ని అమలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కవిత జాగృతి చీలిపోయింది. జాగృతిని కేటీఆర్ విజయవంతంగా చీల్చారని వినికిడి. ఎమ్మెల్సీ పదవి కూడా పోతే కవిత మరింత ఒంటరి అవుతుందని చర్చ కూడా జరిగింది. అయితే కవిత వ్యూహాత్మకంగా తన పదవి ఇప్పుడప్పుడే రద్దు కాకుండా ఉండడానికి జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. తద్వారా తన సోదరుడికి షాక్ ఇచ్చారనే విశ్లేషణలు నడుస్తున్నాయి.

================

## వానలతో రైతులు అతలాకుతలం

అదిలాబాద్, సెప్టెంబర్ 23(భారత శక్తి):
ఎపుడైనా అకస్మాత్తుగా ప్రమాదం జరిగితే ఆర్థిక అండ కోసం బీమా సౌకర్యం తప్పని సరిగా ఉండాలంటారు. అందుకే భీమా లేనిదే జీవితానికి ధీమా లేదు. అలాం టి ధీమా మనుషులకే కాదు.. పంటలకు అత్యవసరంగా మారింది. ప్రస్తుత కాలంలో ఎప్పుడు అతివృష్టి ఏర్పడుతుందో.. ఎన్న డూ అనావృష్టి కనిపిస్తుందో తెలియని పరిస్థితి. ఈ సమయంలో ఏదేని కారణంతో పం టలు నష్టపోతే భీమా సౌకర్యం ఉంటే ఆర్థిక సాయం అందుతుందనే ధీమా రైతుల్లో ఉం టుంది. గత కొన్నేళ్ల నుంచి రైతులకు ఇలాంటి సౌకర్యం లేకపోవడంతో ఆర్థిక సాయం రాక అన్నదాతలు దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. ఆపత్కాలంలో ప్రభుత్వాలు ఆడపదడపా సాయం అందిస్తున్నా.. జరిగిన నష్టం అధికంగా ఉండటం.. సర్కారు సాయం తక్కువ అందించడం వంటి పరిస్థితుల్లో అన్నదాతలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల నుంచి ఇన్సూరెన్స్ కంపెనీలకు తమ వాటా కింద డబ్బులు చెల్లించకపోవడంతో పంటలు నష్టపోయిన సందర్భంలో రైతులకు పరిహారం రాలేని పరిస్థితి కనిపిస్తోంది. రాష్ట్రంలో ఇది వరకు రైతులకు వాతవరణ ఆధారిత భీమా (ఫసల్ బీమా )అమలయ్యేది. 2016 ఏప్రిల్ లో ప్రారంభమైన ఈ పథకం మొదలైంది. రైతులు వేసే పంటలకు సంబంధించి వాతావరణం ఆధారిత భీమా కోసం బ్యాంకుల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు డబ్బులు చెల్లించేవారు. వీటికి తోడుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటా కూడా చెల్లించేవి. దీంతో అధిక వర్షాలు, లేదంటే వర్షాభావ పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా పంటల వారీగా సర్వే చేయించి పంట నష్టం వివరాలు పంపించేవారు. ఇన్సూరెన్స్ కంపెనీలు నష్ట పరిహారం అందించేవి.కానీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు అమలు చేస్తున్న దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ఫసల్ భీమా పథకం లో చేరలేదు. 2020 నుంచి రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా చెల్లించడం నిలిపివేయడంతో ఈ ఫసల్ భీమా సౌకర్యం కూడా ఆగిపోయింది. కానీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రతి ఏటా అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోతున్నా పరిహారం దక్కని పరిస్థితి తలెత్తుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది సుమారు 15 లక్షల ఎకరాల్లో పత్తి, సోయా, వరి, కందులు, మొక్కజొన్న, జొన్న తదితర పంటలు వేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే 18,600 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు చెబుతున్నారు. కుము రం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోనూ దాదాపు ఇలాంటి పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫసల్ భీమా సౌకర్యం అమలు చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ వాటాతో పాటు రైతుల వాటాను సైతం ప్రభుత్వమే చెల్లిస్తుందని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రావ డంతో పాటు మంత్రులు సైతం ఇందుకు రూ. 1,500 కోట్లు అవసరమవుతాయని పేర్కొన్నారు. కానీ అధికారం లోకి వచ్చి దాదాపు ఏడాదిన్నర దాటినా ఫసల్ భీమాపై నిర్ణయం తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకమైన పంటల భీమా పథకం తీసుకొస్తామని సైతం ప్రకటించింది. కానీ అమలు చేయడంలో మాత్రం జాప్యం జరగడంతో ప్రకృతి ప్రకోపాలకు బలవుతున్న అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంటలకు భీమా సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

# కాకినాడను వదలని రేషన్ మాఫియా

కాకినాడ, సెప్టెంబర్ 23, , (భారత శక్తి):
కాకినాడ అనగానే ఠక్కున గుర్తుకు వచ్చేది బీచ్ అనుకుంటారంతా... లేదా పోర్ట్ అనుకుంటారు.. కానీ రాజకీయ విమర్శలపరంగా వెంటనే గుర్తుకు వచ్చేది కాకినాడ పోర్ట్ కేంద్రంగా నడిచే అక్రమ పీడీఎస్ బియ్యం మాఫీయా గురించే. సంవత్సరాల కాలంగా వేళ్లూనుకుపోయిన ఈ మాఫియాను అడ్డుకట్ట వేయాలంటే కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేనే తప్ప మరో మార్గం లేదన్న వాదను ఎక్కువగా వినిపిస్తుంటాయి. ఎందకంటే గత వైసీపీ పాలనలో ఈ మాఫికా కార్యకలాపాలకు గేట్లు ఎత్తేశారన్న ఆరోపణలున్నాయి. వైసీపీ నేతలే టార్గెట్‌గా అప్పట్లో ఎన్నికల ప్రచారంలో కూడా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కీలక ఆరోపణలు చేస్తూ అధికారంలోకి రాగనే మీ తాట తీస్తామని హెచ్చరించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 15 నెలల సమమం గడుస్తున్నా కాకినాడ పోర్టు కేంద్రంగా నడుస్తోన్న పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా మాత్రం ఏమాత్రం అడ్డుకట్టపడలేదన్నది పలువురి మాటగా వినిపిస్తోంది. తాజాగా ఇదే విషయాన్ని ఇటీవలే అమరావతి జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఏపీ డిప్యూటీ సీఎం సంధించిన పలు ప్రశ్నలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. కాకినాడ జిల్లా కలెక్టర్‌ను పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేశారు. ఇది రాజకీయంగా ప్రధాన్యత సంతరించుకుంది. కానీ పవన్ కళ్యాణ్ ప్రశ్నలకే పరిమితం అయ్యారా అన్న విమర్శలొస్తున్నాయి. ఎన్నికలకు ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచార సభల్లో కాకినాడ కేంద్రంగా జరుగుతోన్న అక్రమ బియ్యం రవాణా విషయంలో కీలకంగా వ్యాఖ్యానించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని హెచ్చరించారు కూడా. అయితే కూటమి ప్రభుత్వం కోలువు తీరింది.. ఒకసారి ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టులో తనిఖీలు చేశారు. సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పలుసార్లు పోర్టులో తనిఖీలు చేసి కొంత సరుకును సీజ్‌కూడా చేయించారు. కానీ ప్రస్తుతం వినిపిస్తోన్న మాట కాకినాడ కేంద్రంగా సాగుతోన్న




పీడీఎస్ అక్రమ రవాణా విషయంలో కూటమి ప్రభుత్వం ఏమాత్రం అడ్డుకట్టవేయలేకపోయిందన్న విమర్శలు వినిపిస్తోన్నాయి.. ఈ కారణమే ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో పవన్ కళ్యాణ్ ఈ ప్రశ్నలు సంధించారన్న ప్రచారం జరుగుతోంది. కూటమికి చెందిన నేతలు, అధికారులు, పీడీఎస్ అక్రమ రవాణా మాఫియాతో కలిసిపోయారని కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ఎందుకు పెరిగింది? గత ఐదు సంవత్సరాల్లో కాకినాడ పోర్ట్ కేంద్రంగా పిడిఎస్ బియ్యం నమూనా పేరుతో ఎగుమతులు జరుగుతున్నాయి. రేషన్ డీలర్లు, మిల్లర్లు, స్మగ్లర్ల మధ్య నెట్‌వర్క్ ఏర్పడి రేషన్ కార్డుదారుల నుంచి తక్కువ ధరలో బియ్యం కొని, తిరిగి మిల్లింగ్ చేసి, పెద్దలకి అధిక ధరకు అమ్ముతున్నారని విచారణల్లో తేలితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? ప్రభుత్వ నేతలు, కొన్ని పోలీసు అధికారులు నుంచి కూడా మద్దతు ఉన్నట్లు ఆరోపణలు రావడం వెనుక వాస్తవం ఎంత.? 2024లో కాకినాడ పోర్ట్ ద్వారా సుమారు 13 లక్షల మెట్రిక్ టన్నులపైగా బియ్యం ఎగుమతి అయినట్లు అధికార లెక్కలు చూపిస్తున్నాయి. ఇందులో అక్రమ పీడీఎస్ బియ్యం వాటా ఎంత.? ఇలా అనేక ప్రశ్నలు సామాన్యుల నుంచి వినిపిస్తున్నాయంటున్నారు.కాకినాడ పోర్టు కేంద్రంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై జరుగుతోన్న చర్చ అటుంచితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక దీనిపై దృష్టిసారించి చర్యలు ప్రారంభించారనే చెప్పవచ్చు. కాకినాడ పోర్టుపై నియంత్రణ, అక్రమ బియ్యం రవాణా నిరంతర నిఘా.. అధిక చెక్‌పాయింట్లు తనిఖీలు.. అధికారుల నిరంతర తనిఖీల ద్వారా బియ్యం సంబంధిత గోదాములు, లారీలు సీజ్ చేస్తోంది.. ఇటీవలే 85 కేసులు కాకినాడలో నమోదయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తొలినాళ్లలో చూపిన ఉత్సాహం నీరుకారిపోయిందని, ప్రస్తుతం కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న పీడీఎస్ బియ్యం అక్రమ ఎగుమతులు ఏమాత్రం తగ్గలేదని, కానీ పట్టించుకునే నాధులే కరవయ్యారని మాత్రం దీనిపై పెదవి విరుస్తున్నారు..

=================

# జాయింట్ వెంచర్‌గా మెట్రోరైల్ ప్రాజెక్టు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 23 (భారత శక్తి):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెట్రో రైల్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ టెండర్లలో భాగస్వామ్యం కోసం జాయింట్ వెంచర్స్ (ఏఎ) కు అవకాశం ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ప్రీ బిడ్డింగ్ మీటింగ్ కు హాజరైన కాంట్రాక్ట్ సంస్థల నుంచి వచ్చిన వినతితో ఈ నిర్ణయం తీసుకున్నారు. వీటిలో గరిష్టంగా 3 కంపెనీలు కలసి టెండర్‌ను వేయడానికి అనుమతించనున్నారు. ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ ఎన్పీ రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయాలు, ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తాయి. విశాఖ మెట్రో టెండర్లకు అక్టోబర్ 10, విజయవాడ మెట్రో టెండర్లకు అక్టోబర్ 14 వ తేదీ తుది గడువు విధించారు. ఇటీవల జరిగిన అధ్యయనాల ప్రకారం చిన్న చిన్న ప్యాకేజీలుగా విశాఖ, విజయవాడ మెట్రో రైలు పనులను విభజించడం వల్ల ప్రాజెక్ట్ నిర్మాణంలో ఆలస్యం జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. దీనివల్ల నిర్మాణ వ్యయం కూడా భారీగా పెరుగుతుంది. అందువల్ల, జాయింట్ వెంచర్స్ విధానానికి అవకాశం ఇచ్చారు. ఈ మెట్రో ప్రాజెక్టులను రికార్డు టైమ్‌లో పూర్తి చేయాలని లక్ష్యంగా, పనులను పెద్ద ప్యాకేజీలుగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. మెట్రో ఫేజ్-1లో విశాఖపట్నంలో 46.23 కిలోమీటర్లు, విజయవాడలో 38 కిలోమీటర్లు మెట్రో సివిల్ పనులకు అంతర్జాతీయ స్థాయిలో టెండర్లు ఆహ్వానించారు. విశాఖపట్నం మెట్రో టెండర్ల దాఖలుకు అక్టోబర్ 10వ తేదీ, విజయవాడ టెండర్లకు అక్టోబర్ 14వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. జాయింట్ వెంచర్ నిర్ణయాలతో ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. విజయవాడ, విశాఖల్లో మెట్రోలకు ఏపీ ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులను చేపట్టనున్నాయి. మొత్తం రూ.21,616 కోట్లతో విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు టెండర్లకు ఇటీవల అనుమతి ఇచ్చింది. ఇందులో భాగంగా రూ.10,118 కోట్లతో



విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు, రూ.11,498 కోట్లతో విశాఖ మెట్రో రైలుకు టెండర్లు ఆహ్వానించింది. ఈ రెండు మెట్రో రైలు ప్రాజెక్టులను జాయింట్ వెంచర్స్ కు అవకాశం కల్పించింది. విశాఖ మెట్రోకు ఏపీ ప్రభుత్వ వాటాగా రూ.4,101 కోట్లు, సీఆర్డీఏ నుంచి విజయవాడ మెట్రోకు రూ. 3,497 కోట్లు ఇస్తారు. విశాఖ మెట్రోకు వీఎంఆర్డీఏ నుంచి నిధులు కేటాయిస్తారు. విజయవాడ మెట్రో రైలు పొడవు మొత్తం 66.15 కి.మీ, ఇందులో ఫేజ్-1 ప్రాజెక్టు 38.40 కిలోమీటర్లు, రెండు కారిడార్లుగా నిర్మించనున్నారు. గన్నవరం నుంచి పండిత్ నెహ్రూ బస్ స్టేషన్ వరకు 25.95 కి.మీ ఒక కారిడార్, నెహ్రూ బస్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకు 12.45 కి.మీ రెండో కారిడార్ గా నిర్మించనున్నారు. ఫేజ్-1లో మొత్తం 34 స్టేషన్లు, అన్నీ ఎలివేటెడ్‌గా ఉండనున్నాయి. విజయవాడలో 66 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ మెట్రో రైలు ప్రాజెక్టు చేపడుతున్నారు. విశాఖపట్నం మెట్రో రైలు పొడవు 76.90 కిలోమీటర్లు. ఫేజ్-1 ప్రాజెక్టు 46.23 కిలోమీటర్లు. మొత్తం 3 కారిడార్లు ఉంటుంది. స్టీల్ ప్లాంట్ జంక్షన్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 29 స్టేషన్లు, 34.40 కి.మీ మొదటి కారిడార్, గురుద్వారా నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకు 6 స్టేషన్లు 08 కి.మీ. రెండో కారిడార్. తాటిచెట్లపాలెం నుంచి చిన్న వాల్తేర్ వరకు 7 స్టేషన్లు 6.75 కి.మీ, మూడో కారిడార్ గా చేపడతారు. మొత్తం 99.75 ఎకరాల భూమి కావాలి. దీని ఖర్చు రూ.882 కోట్లుగా అంచనా. విశాఖలో 76.90 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ మెట్రో రైలు నిర్మించనున్నారు.

## 11 రాష్ట్రాలు విపరీత అప్పులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23, (భారత శక్తి):
పదేళ్లలో దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగింది. రాబోయే ఐదేళ్లలో మూడోస్థానంలో నిలవడమే తమ లక్ష్యం అని బీజేపీ నేతలు పదే పదే చెప్పుకుంటున్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలోనూ దీనిని ప్రధానంగా పేర్కొన్నారు. 5 స్థానానికి వచ్చింది నిజమే కానీ, మూడోస్థానం అంత ఈజీ కాదు. ఇక ఆర్థికంగా ఎదిగినా.. అప్పుల్లో కూడా గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. కాగ్ తాజా నివేదిక ప్రకారం, 2013?14 నుంచి 2022?23 వరకు 28 రాష్ట్రాల మొత్తం ప్రభుత్వ రుణం 17.57 లక్షల కోట్ల నుండి 59.60 లక్షల కోట్లకు చేరింది, అంటే 3.3 రెట్లు పెరిగింది. ఈ పరిణామం రాష్ట్రాల ఆర్థిక ఉత్పాదకతను బలహీనపరుస్తూ, స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో రుణ శాతం 16.66 నుంచి 23 శాతానికి పెరిగింది. ఇది దేశ జీడీపీలో 22.17 శాతానికి సమానమైన 268.9 లక్షల కోట్ల భారాన్ని సృష్టించింది. ఈ ట్రెండ్ ఆర్థిక వృద్ధి మూలాలను దెబ్బతీస్తూ, భవిష్యత్ పెట్టుబడులకు అడ్డంకిగా మారుతోంది. రుణ స్థాయిలు రాష్ట్రాల మధ్య విస్తృతంగా మారుతున్నాయి. 2023 చివరి నాటికి, పంజాబ్ 40.35 శాతం జీఎస్‌డీపీతో అత్యధికం, నాగాలాండ్ 37.15 శాతం, పశ్చిమ బెంగాల్ 33.70 శాతంతో వచ్చాయి. ఇక బీజేపీ పాలిత గుజరాత్ 16.37 శాతం, మహారాష్ట్ర 14.64 శాతం రుణాలు నమోదయ్యాయి, అయితే ఒడిశా 8.45 శాతంతో తక్కువ రుణాలు తీసుకుంది. మొత్తంగా, ఎనిమిది రాష్ట్రాలు 30 శాతం మించిన రుణాలతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ వైవిధ్యం పాలనా విధానాలు, ఆదాయ వనరుల పంపిణీలోని అసమానతలను ప్రతిబింబిస్తుంది. ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, కేరళ, బీహార్, తమిళనాడు సహా 11 రాష్ట్రాలు 2023లో ఆర్థిక నిబంధనలు ఉల్లంఘించి రోజువారీ ఖర్చులకు కూడా రుణాలు సేకరించాయి. రుణాలు పెట్టుబడులకు మాత్రమే పరిమితం కావాలి, కానీ ఈ రాష్ట్రాలు బాండ్లు, ట్రెజరీ బిల్లులు, బ్యాంకు రుణాలు, ఆర్‌బీఐ వెయ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఎల్‌ఐసీ, నాబార్డ్ వంటి మార్గాల ద్వారా దీన్ని చేశాయి. ఇది రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరించాయి. దీర్ఘకాలిక స్థిరత్వానికి ముప్పుగా మారింది. కాగ్ నివేదిక మోడీ పాలనా దశలో రాష్ట్రాల రుణాల భారాన్ని స్పష్టంగా వెల్లడించింది.

# విద్యార్థుల్లో సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

## -నేడు జాతీయ సేవా పథకం దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని ) , (భారత శక్తి):
విద్యార్థి దశ నుంచే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్-ఎస్)ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తమ కళాశాలలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోను, ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్యపర్చడంలోను ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి వెల కట్టలేనిది. సమాజంలో ఉన్నవారిని చైతన్యపర్చడంతో పాటు, సమాజ సేవను తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు పునాదులు వేసినట్లవుతుంది. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్‌లో వలంటీర్లుగా చేరతారు. జాతీయ సేవా పథకం (నేషనల్ సర్వీస్ స్కీమ్ ) భారత ప్రభుత్వం చేత 1969 సంవత్సరం ప్రారంభించబడిన యువజన కార్యక్రమం. ఈ పథకాన్ని ప్రారంభించి నేటికీ 57 సంవత్సరాలు. ఇక దీని చరిత్రలోకి పోతే డా. డి.ఎస్. కొఠారి (1964-66) నేతృత్వంలోని విద్యా కమిషన్, విద్య అన్ని దశలలో ఉన్న విద్యార్థులను ఏదో ఒక విధమైన సామాజిక సేవతో ముడిపెట్టాలని సిఫారసు చేసింది. ఏప్రిల్ 1967 సంవత్సరంలో రాష్ట్రాల విద్యాశాఖ మంత్రి వారి సమావేశంలో దీనిని పరిగణనలోకి తీసుకున్నారు. అయితే అప్పటికే విశ్వవిద్యాలయ దశలో, స్వచ్ఛంద ప్రాతిపదికన ఉనికిలో ఉన్న నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) లో చేరడానికి విద్యార్థులను అనుమతించాలని, దీనికి ప్రత్యామ్నాయాన్ని నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ఎస్ఎస్) అని పిలువబడే కొత్త కార్యక్రమం రూపంలో వారికి అందించవచ్చని వారు సిఫార్సు చేశారు. 1969 సంవత్సరంలో సెప్టెంబరులో జరిగిన వైస్ చాన్సలర్స్ కాన్ఫరెన్స్ ఈ సిఫారసు ప్రకారంగా,సమస్యను వివరంగా పరిశీలించడానికి వైస్ చాన్సలర్లతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయవచ్చని సూచించారు. భారత ప్రభుత్వ విద్యపై జాతీయ విధానం ప్రకటనలో, పని అనుభవం, జాతీయ సేవ విద్యలో అంతర్భాగంగా ఉండాలని నిర్దేశించబడింది. మే, 1969




సంవత్సరంలో, విద్యా మంత్రిత్వ శాఖ, విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల విద్యార్థుల ప్రతినిధుల సమావేశం కూడా ఏకగ్రీవంగా 'జాతీయ సేవ జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదని ప్రకటించింది. పట్టణ విద్యార్థులను గ్రామీణ జీవితానికి పరిచయం చేయడానికి, తద్వారా దేశ పురోభివృద్ధికి, అభ్యున్నతికి విద్యార్థి సమాజం చేస్తున్న కృషికి చిహ్నంగా ఉంటుందని జాతీయ సేవా పథకం తీసుకరావడం జరిగింది. 1969 సెప్టెంబరు 24న అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి.రావు 37 విశ్వవిద్యాలయాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కార్యక్రమాన్ని ప్రారంభించి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఈ పథకం అమలుకు సహాయం,సహకారాన్ని అడిగిగారు. విద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. కానీ భావి భారతాన్ని నిర్ణయించవలసినది యువకులే. ప్రతి దేశ పురోభివృద్ధిలోనూ, ఉద్యమాలలోనూ విద్యార్థులు పాలుపంచుకుంటారు. ఒక్కొక్కసారి ఆవేశం ఎక్కువ కావచ్చు కానీ కల్లాకపటం తెలియని నిర్మల మనస్కులు వీరు. వీరు కూడా సంఘజీవులే, సంఘంలో భాగస్వాములే, కాబట్టి సంఘసేవ (సోషల్ సర్వీస్) వాళ్ళకి బాధ్యత ఉంది. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘసేవ చేసే అవకాశాలున్నాయి. ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్షణం. అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మనవల్ల ఆ పదిమందికీ ప్రయోజనం వుండాలి- లేదా మనవల్ల మరొకరికి మేలు కలగాలి. ఆ విధంగా పరస్పర సహకారంగా, పరోపకారంగా, మంచిగా మెలగటమే సంఘసేవ. విద్యార్థుల్లో సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే అవకాశాన్ని కల్పించడం ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యం. విద్యార్థుల్లో స్వచ్ఛంద సేవను ప్రోత్సహించేందుకు, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఎన్ఎస్ఎస్ కార్యక్రమం రెండు భాగాలుగా విభజించబడింది: సాధారణ కార్యకలాపాలు మరియు ప్రత్యేక క్యాంపింగ్ కార్యక్రమాలు. సాధారణ కార్యకలాపాలలో వారంవారీ సమావేశాలు, సమాజ సేవ, సామాజిక సేవా ప్రాజెక్ట్‌లు ఉంటాయి. ప్రత్యేక క్యాంపింగ్ కార్యక్రమాలు సాధారణంగా 7 రోజుల పాటు నిర్వహించబడతాయి, ఈ సమయంలో విద్యార్థులు శుభ్రపరచడం, మొక్కల పెంపకం మరియు ఆరోగ్యం, పారిశుద్ధ్య కార్యక్రమాల వంటి సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. కళాశాలను పరిశుభ్రంగా వుంచటం- తోటలు పెంచటం- రోడ్లు వెయ్యటం. పరిసర గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామంలో రోడ్లు వేయటం, మురికి వాడలను శుభ్రపరచడం, నిరక్షరాస్యులకి విద్య బోధించడం. ఆరోగ్య సూత్రాలను, వయోజన విద్య ఆవశ్యకతను, జనాభా సమస్య నివారణను ప్రజలకు తెలియజేయడం. వరదలు వచ్చినప్పుడు, అగ్ని ప్రమదాలలోనూ సహాయం చేయడం. ధనవంతుల నుండి విరాళాలు సేకరించి బీదవారికి, అనాథలకు సహాయపడటం. పొదుపు ఆవశ్యకతను, అంటు వ్యాధుల వల్ల వచ్చే అరిష్టాలను అరికట్టే విధానాలను ప్రచారం చేయడం దీని ముఖ్య లక్షణం.

# లక్కవరం లో భారీ దొంగతనం వృద్ధులపై దాడి చేసి కట్టేసి బెదిరింపు

## బంగారం ఎత్తుకుపోయిన దొంగలు.

జంగారెడ్డిగూడెం సెప్టెంబర్ 23, (భారత శక్తి):
జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం లో ఓ ఇంట్లో భారీగా బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. లక్కవరంలో నివాసముంటున్న వందనపు రూక్కయ్య లక్ష్మీ కుమారి నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి తెల్లవారుజామున దొంగలు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న భారీ ఎత్తులో అభరణాలు క్యాష్ బంగారు ఆభరణాలతో పాటు విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు.ఈ చోరీపై లక్కవరం పోలీసులకు బాధితులు అర్ధరాత్రి ఫిర్యాదు చేయడం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.చోరీ జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్ లను పోలీసులు పరిశీలిస్తున్నారు.. విషయం తెలుసుకున్న వెంటనే జంగారెడ్డిగూడెం డిఎస్పి సర్కిల్ ఇన్స్పెక్టర్ తడికలపూడి ఎస్సై సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. దొంగతనం చేయడానికి ముగ్గురు వ్యక్తులు వచ్చారని భయభ్రాంతులకు గురి చేశారని బాధితులు చెబుతున్నారు..

========================లీలీ

# బెంగళూరులో డిపాజిట్ భారం




బెంగళూరు, సెప్టెంబర్ 23, (భారత శక్తి):
భారతదేశ ఐటీ రాజధానిగా పేరొందిన బెంగళూరు, సిలికాన్ సిటీగా ఖ్యాతి గడించింది. ఇక్కడి ఇంటి అద్దెలు సామాన్యులకు ఆర్థిక భారంగా మారుతున్నాయి. జీతంలో అత్యధికంగా ఇంటి అద్దెకే చెల్లించాల్సి వస్తోంది. అడ్వాన్స్ డిపాజిట్ డిమాండ్‌లు జనసామాన్యాన్ని, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులను కలవరపెడుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ అంశంపై తీవ్ర చర్చ జరుగుతోందిఇటీవల రెడిట్‌లో ఓ వినియోగదారు బెంగళూరులోని పణత్తూరు ప్రాంతంలో ఒక ఫ్లాట్‌కు నెలకు రూ.70 వేల అద్దె, రూ.5 లక్షల డిపాజిట్ అడుగుతున్నారని పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ ఐటీ ఉద్యోగులు, స్థానికుల మధ్య భారీ చర్చకు దారితీసింది. ట్రాఫిక్ సమస్యలు, వర్షంతో నీటితో నిండిపోయే రోడ్ల మధ్య ఇంత భారీ అద్దె డిమాండ్ చేయడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరు 'ఇంత అద్దె భారం ఉంటే జీవనం ఎలా సాగించగలం?' అని ప్రశ్నించగా, మరొకరు చమత్కారంగా 'కార్యాలయానికి దగ్గరగా ఉంటే చిన్న గదికైనా భారీ అద్దె చెల్లిస్తారు, కానీ ట్రాఫిక్‌లో చిక్కుకుంటారు' అని వ్యాఖ్యానించారు. ఇక పణత్తూరులో సగటు అద్దె రూ.41 వేలు ఉండగా, రూ.70 వేల అని పేర్కొనడంపై స్థానికులు అభ్యంతరం తెలుపుతున్నారు.

అద్దెల పెరుగుదలకు కారణాలు

బెంగళూరులో ఇంటి అద్దెలు గతంలో ముంబై, ఢిల్లీలతో పోలిస్తే సాపేక్షంగా తక్కువగా ఉండేవి. అయితే, కొవిడ్?19 మహమ్మారి తర్వాత పరిస్థితులు గణనీయంగా మారాయి. ఈ అద్దెల పెరుగుదలకు కొన్ని కీలక కారణాలు ఉన్నాయి.

- కోవిడ్ తర్వాత ఐటీ సంస్థలు కార్యాలయాలకు తిరిగి రావాలని ఉద్యోగులను కోరడంతో, బెంగళూరుకు తిరిగి వచ్చే ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఇది గృహాల డిమాండ్‌ను పెంచింది.
- ఇళ్ల నిర్మాణం తగ్గడంతో సరఫరా డిమాండ్‌కు సరిపడటం లేదు, ఫలితంగా అద్దెలు పెరిగాయి.
- రద్దీగా ఉండే రోడ్లు, ట్రాఫిక్ సమస్యల కారణంగా ఉద్యోగులు కార్యాలయాలకు సమీపంలో ఉండేందుకు ఎక్కువ అద్దెలు చెల్లించడానికి సిద్ధపడుతున్నారు.
- స్థానికుల అభిప్రాయం ప్రకారం, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అద్దెలు పెరుగుతాయని, ఇది సహజమైన ఆర్థిక ఒడిదుడుకుల ఫలితమని చెబుతున్నారు.

మల్లేశ్వరం వంటి ప్రాంతాల్లో ట్రిబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లకు రూ.లక్షకు పైగా అద్దె ఉండగా, 11 నెలల డిపాజిట్ వసూలు సాధారణమైంది. ఇంటిని ఖాళీ చేసేటప్పుడు రిపేర్, పెయింటింగ్ ఖర్చుల పేరుతో డిపాజిట్‌లోంచి ఒక నెల అద్దె మొత్తాన్ని కోతపెట్టడం సర్వసాధారణంగా మారింది. ఇది అద్దెదారులకు అదనపు ఆర్థిక భారంగా పరిణమిస్తోంది. బెంగళూరు ఐటీ రాజధానిగా ఉండటం వల్ల ఆర్థిక అవకాశాలు ఎన్నో అందిస్తున్నప్పటికీ, ఇంటి అద్దెల భారం సామాన్యులకు, ఐటీ ఉద్యోగులకు సవాలుగా మారింది. సోషల్ మీడియా చర్చలు ఈ సమస్య యొక్క తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి.

==============

# ఆల్మట్టి ఎత్తు పెంపునకు అడ్డుకుని తీరుతాం

## కృష్ణా ట్రైబ్యునల్ లో సమర్థమైన వాదనలు వినిపిస్తాం నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 23 (భారత శక్తి):




కృష్ణా జలాల్లో న్యాయపరమైన వాటా సాధిస్తామని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రైబ్యునల్ లో సమర్థమైన వాదనలు వినిపిస్తామని అన్నారు. ఇవాల్టి నుంచి 3 రోజుల పాటు కృష్ణా ట్రైబ్యునల్ లో వాదనలు జరుగుతాయని, ట్రైబ్యునల్ లో వాదనల దృష్ట్యా ఢిల్లీకి వెళ్లారు. ఈ సందరర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ట్రైబ్యునల్ ముందు రాష్ట్ర వాదనలు స్వయంగా పరిశీలిస్తానని, బ్రిజేష్ ట్రైబ్యునల్-2 ఉమ్మడి ఎపికి 1050 టిఎంసిలు కేటాయించిందని తెలియజేశారు. ఇప్పుడు కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 70 శాతం వాటా కోరుతున్నామని, నదీ పరివాహకం, సాగు భూమి, జనాభా ఆధారంగా అధిక వాటా కోరుతున్నామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేవలం 299 టిఎంసిలకే అంగీకరిస్తూ మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వం సంతకం చేసిందని, అప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పని వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎపి ప్రభుత్వం కృష్ణా బేసిన్ అవతలకు జలాలను తరలిస్తోందని ఉత్తమ్ విమర్శించారు. ఆల్మట్టి ఎత్తు పెంపునకు అడ్డుకుని తీరుతామని, తెలంగాణ జల హక్కులను కాపాడుందుకు ఎవరితోనైనా పోరాడుతామని ఉత్తమ్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు.

# క్రాస్ క్లోవర్ లీఫ్ కోసం 127 ఎకరాలు

విజయవాడ, సెప్టెంబర్ 23, (భారత శక్తి):
ఆంధ్రప్రదేశ్‌లో బందరు పోర్టు శరవేగంగా రూపుదిద్దుకుంటోంది! దీనికి అనుసంధానంగా ఉన్న జాతీయ రహదారులను విస్తరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా నేషనల్ హైవే 65, నేషనల్ హైవేలను కలుపుతూ ఒక ప్రత్యేక కూడలిని నిర్మించనున్నారు. దీనివల్ల పోర్టుకు సరుకులు చేరవేయడం సులభమవుతుంది అంటున్నారు. అంతేకాదు, తెలంగాణ నుంచి కూడా రవాణా మరింత సులువు కానుంది. ఈ ప్రాజెక్టుతో ప్రాంతీయ అభివృద్ధికి బాటలు పడనున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మరో హైవే విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే బందరు పోర్టు త్వరలో అందుబాటులోకి రానుండటంతో.. ఆ హైవేను ఆరు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించారు. అలాగే బందరు పోర్టుకు వెళ్లే రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. నేషనల్ హైవే-65, నేషనల్ హైవే-216 లను పోర్టుకు అనుసంధానం చేస్తారు. దీని కోసం 127 ఎకరాల భూమిని సేకరించనున్నారు.. భూసేకరణపై చర్చించేందుకు జిల్లా మోర్త్ అధికారులు ఢిల్లీ వెళ్లారు.మచిలీపట్నం దగ్గర నేషనల్ హైవే 65, నేషనల్ హైవే-216 రోడ్లు కలిసే చోట ఒక కూడలిని నిర్మించనున్నారు. దీని వల్ల పోర్టుకు వెళ్ళే వాహనాలకు ట్రాఫిక్ సమస్య ఉండదు. వచ్చే ఏడాది అక్టోబరు నాటికి పోర్టు నిర్మాణం పూర్తవుతుంది. ఈ కూడలి (క్రాస్ క్లోవర్ లీఫ్) త్వరగా పూర్తయితే అభివృద్ధికి మరింత ఉపయోగపడుతుంది. మచిలీపట్నం బైపాస్ వంతెన దగ్గర ఈ కూడలిని నాలుగు రింగులతో నిర్మిస్తారు. దీని వల్ల పోర్టుకు వచ్చే వాహనాలు నేరుగా వెళ్ళిపోవచ్చు. ఇతర వాహనాలతో కలిసే అవకాశం ఉండదు. దీని వలన ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. పోర్టు పూర్తయితే ఓడల రాకపోకలు పెరుగుతాయి.. ఈ సమయంలో కూడలి అందుబాటులోకి వస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు.ఈ కూడలి (జంక్షన్) నిర్మాణం కోసం మూడు గ్రామాల పరిధిలో భూమిని సేకరించనున్నారు. మొత్తం 127 ఎకరాల భూమిని సేకరిస్తారు. ఎస్ఎన్‌గొల్లపాలెంలో 94 ఎకరాలు, అరిసేపల్లిలో 27 ఎకరాలు, మాచవరంలో 5 ఎకరాల భూమిని సేకరిస్తారు. ఈ మేరకు సర్వే నంబర్లను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. వాటిని మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ (మోర్త్)కు పంపించారు. భూసేకరణ కోసం 3ఏ నోటిఫికేషన్‌ను మరో 15 రోజుల్లో ఇవ్వనున్నారు. ఈ ప్రక్రియకు దాదాపు రూ.600 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.నేషనల్ హైవే 216 ను విస్తరిస్తే తెలంగాణకు బందరు పోర్టుతో సంబంధం ఏర్పడుతుంది. దీనివల్ల భద్రాచలం, ఖమ్మం నుండి గ్రానైట్ రాయిని పోర్టుకు ఈజీగా పంపవచ్చు. అమరావతి నాఖీఖీ దగ్గర నుంచే ఈ రహదారి వెళ్తుంది కాబట్టి రాజధానికి వెళ్లడం సులువు అవుతుంది. ట్రాఫిక్ సమస్యలు కూడా ఉండవు. నూజివీడు మామిడి పండ్లు, మల్లవల్లి పరిశ్రమల ఉత్పత్తులను తేలికగా రవాణా చేయవచ్చు. ఇది తీర ప్రాంత రహదారి. దీనివల్ల ఆక్వా ఉత్పత్తులను పోర్టుకు ఎగుమతి, దిగుమతి చేయడానికి అవకాశం ఉంటుంది. మొత్తం మీద బందరు పోర్ట్ నిర్మాణంతో హైవే విస్తరణతో పాటుగా అమరావతికి, హైదరాబాద్‌కు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది అంటున్నారు. ఈ పనుల్ని త్వరలోనే ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు అధికారులు.

# తెలంగాణలో కాంగ్రెస్ కష్టకాలమే



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23, (భారత శక్తి):
తెలంగాణలో ఉప ఎన్నికలు రాబోతు న్నాయా.. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఏ పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకుంటుంది?.. అధికార పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుందా.. ప్రతిపక్ష పార్టీ తన స్థానాలను నిలుపుకు ంటుదా.. ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం లభించింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అయితే ఈ వ్యవహారంపై గులాబీ పార్టీ ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్లడం.. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించడం.. స్పీకర్ కు నోటీసులు ఇవ్వడం.. వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో స్పీకర్ ఆ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. ఫలితంగా వారంతా కూడా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని స్పీకర్ కు సమాధానం చెప్పారు. అయితే ఆ పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. వారి స్థానాలలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని స్పష్టం చేస్తోంది. ఎలాగూ ఆ పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారు కాబట్టి ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదని మరి కొంతమంది అంటున్నారు.ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఆ 10 స్థానాలలో ఎవరు గెలుస్తారు అనే విషయం ఆసక్తికరంగా మారింది. ఇటీవల జూబ్లీహిల్స్ శాసనసభ సభ్యుడు మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూసిన నేపథ్యంలో.. ఆ స్థానానికి ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. ఆ ఎన్నికలో గులాబీ పార్టీ నుంచి గోపీనాథ్ సతీమణిని అభ్యర్థిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ కు టికెట్ ఖరారు అయిందని తెలుస్తోంది. బిజెపి నుంచి ఎవరు పోటీ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ తోపాటు ఆ పది నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగితే జగిత్యాల, గద్వాల స్థానాలలో మాత్రమే కాంగ్రెస్ గెలుస్తుందని ఓ సర్వే లో తేలింది. ఓ ప్రైవేట్ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో ఈ సర్వే కు సంబంధించిన విషయాలు వెల్లడయ్యాయి.వాస్తవానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్, గులాబీ పార్టీల మధ్య హో రాహోరీగా పోరు జరుగుతుందని తెలుస్తోంది. ఆ పోరులో గులాబీ పార్టీకి కాస్త అడ్వాంటేజ్ ఉంటుందని తెలుస్తోంది. మాగంటి గోపీనాథ్ కు ఉన్న చరిష్మా ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీకి తోడ్పడుతుందని సమాచారం. అయితే గతంలో ఇదే స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున నవీన్ యాదవ్ పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి ఎలాగైనా గెలుస్తానని.. ఎమ్మెల్యేగా శాసనసభలో అడుగు పెడతానని నవీన్ యాదవ్ చెబుతున్నారు. నవీన్ యాదవ్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రంగంలోకి దిగారు. అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ పదవిని కేటాయించి.. నవీన్ యాదవ్ కు లైన్ క్లియర్ చేశారు. తద్వారా జూబ్లీహిల్స్ లో పోటీకి సిద్ధమని సంకేతాలు ఇచ్చారు. ఎన్నికలు అన్నాక అనేక సర్వేలు బయటికి వస్తాయి. ఎవరికి తోచింది వారు చెబుతుంటారు. ఈ సర్వేలు నిజం కావాలని లేదు. అలాగని అబద్ధం అవుతాయని కూడా లేదు. అంతిమంగా ప్రజలు మాత్రమే ఎన్నికల్లో విజేతలను నిర్ణయించగలరు.

# కడియం పొలిటికల్ రిటైర్మెంట్...



వరంగల్, సెప్టెంబర్ 23, (భారత శక్తి):
కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో ఫిరాయింపులు అనేవి సర్వసాధారణంగా మారిపోయాయి. 2014లో అధికారంలోకి వచ్చిన అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది. దానికి రాజకీయ పునరేకీకరణ అని పేరు పెట్టుకుంది. 2018 లోనూ ఎమ్మెల్యేల ఫిరాయింపులను ప్రోత్సహించింది. అసలు ప్రతిపక్షం అనేది లేకుండా చూసుకుంది. 2014, 2018 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర సమితి ఆటలు సాగాయి కానీ.. 2023 కి వచ్చేసరికి ఆ పరిస్థితి లేకుండా పోయింది. పార్టీ ఫిరాయింపుల వల్ల ఏర్పడిన ఇబ్బందిని గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి చవిచూసింది. అందువల్లే ఆ ప్రతీకారాన్ని మిగతా పార్టీల మీద తీర్చుకుంది. అయితే అన్ని రోజులు ఒకే విధంగా ఉంటాయని భారత రాష్ట్ర సమితి అనుకుంది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో భారత రాష్ట్ర సమితి అనుకున్న లక్ష్యాలు మొత్తం తలకిందులయ్యాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది. భారత రాష్ట్ర సమితి నుంచి ఏకంగా 8 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కడియం శ్రీహరి కూడా ఒకరు. ఆయన భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా కూడా పనిచేశారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. పార్టీ ఫిరాయింపులపై భారత రాష్ట్ర సమితి ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం వద్దకు వెళ్లడంతో.. తీర్పు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా వచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ లేఖ రాయడంతో ఇన్ని రోజులపాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారంతా.. తాము ఆ పార్టీలో చేరలేదని.. అభివృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రిని కలిశామని స్పష్టత ఇచ్చారు. అయితే ఇందులో కడియం శ్రీహరి ఎలాంటి లేఖ రాశారో తెలియదు గాని.. తన రాజకీయ ప్రయాణానికి సంబంధించి కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల విలేకరులతో మాట్లాడిన ఆయన కీలక విషయాలను వెల్లడించారుపార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే అధికారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేదని శ్రీహరి ఇటీవల పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత నైతిక విలువలు కేసీఆర్ కు గుర్తుకు వస్తున్నాయని విమర్శించారు. అయితే కడియం శ్రీహరి మాట్లాడిన మాటలు ఇలా ఉంటే.. గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియా హ్యాండిల్స్ లో మాత్రం మరో విధంగా ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి పోటీ చేయబోనని చెప్పారని? ఇవే తన చివరి ఎన్నికలు అని పేర్కొన్నారని.. రాజకీయంగా ఆయన చరిత్ర ముగిసిపోయినట్టేనని రాసుకొచ్చింది. రాజకీయంగా కడియం శ్రీహరి బలమైన నాయకుడు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంత్రిగా.. కెసిఆర్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అటువంటి వ్యక్తి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను అంటే రాజకీయంగా సన్యాసం తీసుకున్నట్టు కాదు కదా.. పాపం గులాబీ పార్టీ సోషల్ మీడియా అడ్డగోలుగా ప్రచారం చేస్తోంది. తన కింద ఉన్న మరకలను మరచిపోతోంది. అలాగని ఇక్కడ కడియం శ్రీహరి విలువలు ఉన్న నాయకుడు అని చెప్పడం లేదు. గులాబీ పార్టీ మీద గెలిచి ఆయన కాంగ్రెస్లోకి వెళ్ళిపోయారు. అంతేకాదు తన కుమార్తెకు గులాబీ పార్టీ బీఫారం ఇచ్చినప్పటికీ.. పక్కనపెట్టి కాంగ్రెస్ లో లాబీయింగ్ చేసుకొని వచ్చారు. తన కుమార్తెకు టికెట్ ఇప్పించుకొని ఏకంగా ఎంపీని చేసుకున్నారు.

# నిర్బంధ ఓటింగ్ విధానం తోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది



భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల 'మత' ప్రాంత 'లింగ 'జాతి బాషా 'అనే భేదం లేకుండా అక్షరాస్యులుకు' నిరక్షరాస్యులకు 18 సంవత్సరాల వయస్సు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది .ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కు ప్రపంచ రాజకీయ చరిత్రలో ఓటు హక్కు గొప్ప విప్లవాత్మకమైన మార్పు. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది.ఓటు హక్కుతో ప్రజాస్వామ్యయాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది . ఐదేళ్లకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వియోగించుకోవడం తో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. లిమన భవిష్యత్తు మన చేతిలోనే ఉందిలి అన్న విషయాన్ని ఓటు చాటుతుంది . ఓటు రూపములో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది.ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చి వేస్తుంది. ప్రభుత్వాలను కూలదొస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది .ఓటు హక్కు వజ్రాయుధం .ఓటు హక్కును వినయోగించు కోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం.ఓటు హక్కుపై విస్తృత ప్రచారంచెయ్యాలి. కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

## ఓటుహక్కు వినియోగం సార్వత్రిక ఎన్నికలు

భారత దేశములో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95 '50 '25'694 చేరింది.

దేశంలో జనభాతో పాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విఫలమైనాయి. ఓటర్లలో 3 వ వంతు పోలింగ్ కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగుతుంది.

దేశంలో1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు' 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది .

యువకులు' పట్టణ నగర ప్రాంతాలలో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో 3 వవంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కోవడం గమనార్హం

దేశములో 1951 లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు వుండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగుక పోవడం శోచనీయం.

1957 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య19.37 కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నరు.
ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచటానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది.

2014 లో దేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 వుంది.2019 లో లోకసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4.శాతం మించలేదు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది.

పట్టణ నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది.ఇటీవల హిమాచల్ ప్రదేశ్ గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్ లో పాల్గొనకుండా వున్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది.

## ఉన్న చోటే ఓటు హక్కు వినియోగం -రిమోట్ ఓటింగ్ విధానం

స్వరాష్ట్రములో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేరువేరు చోట్లకు వలస వెళ్లిన క్రమములో ఓటు హక్కు వినియోగించుకునే స్థితిలో లేరు
వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది.

వినూతనమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది.
లిరాజకీయ ఏకాభిప్రాయంలి రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశములో వున్న జాతీయ ప్రాంతీయ పార్టీలు 'ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి.
ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు
రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు 2009 లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ప్రస్తుతం తెలంగాణలో ఓటర్ల వివరాలు

పురుషులు 15048250 స్త్రీలు,14924718 థర్డ్ జెండర్.1951ఎన్ ఆర్ ఐ 2740 రక్షణ రంగములో పనిచేసే సేవారంగం 15282
మొత్తం 2 99 92941 వున్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారిగా అవగాహన చైతన్యం కలిగించాలి.

## ఎన్నారై ఓటర్లు ఆన్లైన్ ఓటింగ్

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికి పైగా ఎన్ 'ర్ ' ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.
ఆన్లైన్ ఓటింగ్ విధానం రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే
ఎన్ 'ఆర్ 'ఐ లు తమ వోటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుంది.

## ఓటింగ్ శాతం పెంచడానికి తీసుకోవలసిన చర్యలు

ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్తవోటర్ల చేరికలు డూప్లికేటే ఓటర్ల ను దొంగఓటర్లను ఓతర్ల జాబితా నుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి.
కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి
ఎలక్షన్ లిట్రిసీ క్లబ్ లను నిర్వహించాలి.లిఎన్నికల అక్షరాస్యతలి బలమైన ప్రజాస్వామ్యం కొసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో
యువజన 'మహిళా 'స్వశక్తి సంఘాలు' పౌర సమాజం స్వచ్ఛంధ ' సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి.

## నిర్బంధ ఓటింగ్ విధానం సంస్కరణలు చట్టాలు

ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి.అందుకు అవసరమగు బిల్లు లోకసభలో ప్రవేశ పెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి.
భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90శాతంఓటింగ్ జరిగితే దేశం అభివృధి పధంలో ముందుకు సాగుతుంది అన్న వాక్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పు కావాలి.
.యువత ఓటువే యడం మీద ఆసక్తి చూపడం లేదు. ఓటు విలువ మీద విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలి. ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం.
గ్రామ సభ' పురపాలక 'నగర పాలక సంస్థలు ప్రతి 3.నెలలకు ఒక సారి ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన చైతన్యం కలిగించాలి.

# సీఎం పర్యటనకు వచ్చిన ఎంపీ బలరాం నాయక్‌కు భంగపాటు



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (భారత శక్తి) : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను మంగళవారం సందర్శించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి పర్యటనలో మహబూబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ కు భంగపాటు ఎదురైంది. సాధారణంగా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే అని చెప్తుంటారు.

ముఖ్యమంత్రి ప్రసంగించే స్టేజి మీద ఉన్న ఫ్లెక్సీలో తన బొమ్మ (కటౌట్) లేదని తీవ్రంగా భంగపడ్డారు. మంత్రి సీతక్క బలరాం నాయక్ ను శాలువాతో సత్కరించబోతుంటే, నాకెందుకు అక్క ఈ సత్కారం స్టేజి మీదే నా బొమ్మ లేనప్పుడు. నా బొమ్మ వద్దనుకున్నారేమో సీఎం నే అడుగుతానని ఎంపీ బలరాం నాయక్ బాధపడుతూ అన్నారు. దీంతో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ – శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క ఎవరెవరు వస్తారో, ఎవరెవరు పోతారో తెల్వక రాత్రికి రాత్రే ఫ్లెక్సీలు సెట్ చేశారని మంత్రి కితాబు ఇచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



కరీంనగర్, సెప్టెంబర్ 23(భారత శక్తి):
పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించి, ఆపద్బాంధవుల ఆదుకునేదే (సీఎం రిలీఫ్ ఫండ్) ముఖ్యమంత్రి సహాయ నిధి అని, లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ స్పష్టం చేశారు. నగరంలోని 45 వ డివిజన్ లో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) ద్వారా ఆర్థిక భారంతో ఆసుపత్రుల్లో చికిత్సల కోసం కొట్టుమిట్టాడుతున్న పేదలకు ఓ వారంలంటిదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమైనవి గుర్తుచేశారు. వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న వారికి ఈ రిలీఫ్ ఫండ్ చెక్కులు ప్రాణాధారంగా మారుతున్నాయనీ తెలియజేశారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వారి పక్షాన నిలబడటం నా కర్తవ్యమని భావిస్తున్నాననీ, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షానే నిలుస్తుందనీ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి కృషి చేస్తుండటం సంతోషకరమనీ, నా వంతుగా పేద ప్రజలకు సాయం అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో సామాజిక చైతన్యం

### -అవగాహన కలిగించిన పలు కాలనీల వాసులు




మణికొండ, (భారతశక్తి)సెప్టెంబర్ 23:
స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని అబ్దుల్ కలాం పార్కు పరిసరాల్లో ఘనంగా నిర్వహించారు. శ్రీ చైతన్య కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, తానేష్ నగర్ కాలనీ, నవసంకల్ప సభ్యులు, సర్దార్ పార్క్ వాక్ మెట్స్, సీనియర్ సిటిజన్లు, వివిధ అపార్ట్‌మెంట్‌ల నివాసులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ ధరించి వీధులను శుభ్రం చేస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ రఘు సతీష్‌కుమార్ పాల్గొన్న వారందరితో స్వచ్ఛ భారత్ ప్రమాణస్వీకారం చేయించారు. స్లోగన్లతో ప్రజల్లో చైతన్యం కలిగించారు.

ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ ప్రెసిడెంట్ రాజశేఖర్, బీవీపీ జిజియాబాయి బ్రాంచ్ ప్రెసిడెంట్ పెంటా రెడ్డి, సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ ప్రభూజీ, నవసంకల్ప సభ్యులు మణికుమార్, వాక్ మెట్స్ భాస్కర్, సుగుణ రాజు, సత్యనారాయణ, జువల్ క్రౌన్ మెంబర్ శంకర్‌రావు, కాశీ, ఎంప్లాయిస్ కాలనీ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ చార్యులు, అజమతుల్లా, వెంకటేశ్వర్లు, సుధాకర్, తానేష్ నగర్ ఇక్బాల్, అమృత గ్రాండ్ ప్రెసిడెంట్ ప్రదీప్, వివిధ అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.ప్లాస్టిక్ వినియోగం నిషేధం, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# నిర్మల్ పట్టణ అభివృద్ధికి రూ 57 కోట్ల నిధుల మంజూరుకు ఎమ్మెల్యే కృషి

- గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని నిర్మల్ పట్టణం
- సీసీ రోడ్లు డ్రైనేజ్ నిర్మాణాలకు 15 కోట్లు, ు కేంద్ర ప్రభుత్వ స్వచ్ భారత్ మిషన్ పథకం ద్వారా ఎస్ టి పి. ప్లాంట్ ల ఏర్పాటుకు రూ 42కోట్లు మంజూరు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 ( భారతశక్తి) : నిర్మల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం లో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు మాట్లాడుతూబీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కృషితో గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి కుంటుపడిన నిర్మల్ పట్టణ అభివృద్ధికి 57 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. నిర్మల్ పట్టణంలోని అంతర్గత సీసీ రోడ్లు , డ్రైనేజ్ ల నిర్మాణానికి 15 కోట్లు, కేంద్ర ప్రభుత్వ స్వచ్ భారత్ మిషన్ పథకం ద్వారా పట్టణంలో ఎస్ టి పి ప్లాంట్ ల (మురుగునీటి శుద్ధి కేంద్రాలు) కు రూ 42 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత మహేశ్వర్ రెడ్డి కి చెందుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పట్టణంలోని కాలనీలు అంభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. నిర్మల్ కు దిక్సూచి గా ఉన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నియోజక అభివృద్ధికి వందల కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజ్ లు, బిటి రోడ్లు ఇలా మారుమూల గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని అన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై అసత్య, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇకనైన తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ఆకుల కార్తీక్, సీనియర్ నాయకులు ఆదేపు సుధాకర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, తాజా మాజీ కౌన్సిలర్లు చిన్నయ్య, సాదాం అరవింద్, శంకరపతి, పద్మాకర్, నాయకులు జింక సూరి, జుట్టు దినేష్ , కొండజి శ్రావణ్, గిల్లి విజయ్, గంజి రాజు, రాజేష్, పుదరి రంజిత్, రవి, తిరుపతి, సంతోష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తరోడ చెక్ పోస్ట్ వద్ద ఆన్లైన్‌లో సేవలు చేసుకోవాలని ఫ్లెక్సీని ఏర్పాటుచేసిన అధికారులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 23:
తరోడ అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉన్న సేవలు ఇప్పుడు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో అందుబాటులోకి వచ్చాయి. చెక్పోస్టు వద్ద అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ద్వారా ఈ సమాచారాన్ని డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారులకు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన తాజా మార్గదర్శకాలను అనుసరించి, అంతర్రాష్ట్ర చెక్పోస్టులను సత్వరమే మూసివేయాలని నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రవాణా శాఖ అధునాతన ఆన్‌లైన్ సేవల ద్వారా అనుమతులు మరియు ఇతర టాక్స్ చెల్లింపులను పూర్తి చేసుకునే వెసులుబాటు కల్పించింది.

అందుబాటులో ఉన్న ముఖ్య సేవలు:

. టెంపరరీ పర్మిట్ – తాత్కాలిక రవాణా అవసరాల కోసం

. వాలంటరీ టాక్స్ –వాహన యజమానులు స్వచ్ఛందంగా చెల్లించవలసిన పన్నులు

. స్పెషల్ పర్మిట్ – ప్రత్యేక సందర్భాలలో వాహనాల రవాణాకు అవసరమైన అనుమతులు

పౌరులు ఈ సేవలను తెలంగాణ రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్ www.transport.telangana.gov.in ద్వారా పొందవచ్చు. వెబ్‌సైట్‌లోని %ూఅశ్రీఱఅవ ూవతీఙఱఎవం% విభాగంలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి.




అధికారుల మాటల్లో:
ఇకపై చెక్పోస్ట్ వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు. డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలు తమ అనుమతులు ముందుగానే ఆన్లైన్‌లో పొందవచ్చు. ఇది సమయాన్ని, ఖర్చును ఆదా చేయడమే కాకుండా, పారదర్శకతను తీసుకువస్తుంది, అని ఓ సీనియర్ ఆర్టిఏ అధికారి తెలిపారు.

పౌరుల అభిప్రాయం:
కొత్త విధానం ద్వారా సేవల వేగం పెరిగిందని, నిబంధనల ప్రకారం పని జరిగేలా మారిందని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అందుబాటులో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలు: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, సెప్టెంబర్ 23(భారత శక్తి):
ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలను అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం కోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా కరీంనగర్ రామ్ నగర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన ఆయుర్వేద ఔషధాలను, పలు రకాల ఆయుర్వేద మొక్కలను పరిశీలించారు. ఇక్కడ యోగా కేంద్రంలో యోగాసనాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆసుపత్రిని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ సహా ప్రభుత్వం నుంచి లభించే ఉచిత వైద్య సేవలు, ఔషధాల వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. ఆయుష్ డిపార్ట్మెంట్ నుండి అందజేస్తున్న సేవలను వివరంగా రోగులకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణీలకు సాధారణ ప్రసవానికి మేలు చేసే యోగాసనాలను గురించి తెలియజేయాలన్నారు. ఆస్పత్రి ఆవరణను సుభ్రం చేసి మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, యునాని సీనియర్ మెడికల్ ఆఫీసర్ యసబ్ సుల్తానా, డి.పి.ఎం జి.ప్రవీణ్ కుమార్, ఆర్.నీరజ పాల్గొన్నారు.

హైపటైటిస్ వ్యాక్సినేషన్ పరిశీలన..
వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న హైపటైటిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. నేషనల్ వైరల్ హైపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం ద్వారా హైపటైటిస్ వ్యాధిగ్రస్తుల నుండి వైద్యులు, సిబ్బందికి వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్తగా ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల వైద్య సిబ్బందికి రోగ నిరోధక శక్తి పెరిగి కాలేయ సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ సమస్యలు నివారించవచ్చన్నారు. అనంతరం ఆస్పత్రిలోనే పలు విభాగాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్.ఎం.ఓ నవీనా, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత పాల్గొన్నారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం..

- రేపటి నుంచి ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- సామాన్య భక్తుల కోసం అన్ని ప్రివిలేజ్ దర్శనాల రద్దు
- భక్తులకు 16 రకాల ప్రత్యేక వంటకాల పంపిణీకి ఏర్పాట్లు
- పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక యాప్, చెప్పుల కోసం క్యూఆర్ కోడ్
- 4,700 మంది పోలీసులు, 3000 సీసీ కెమెరాలతో భారీ భద్రత
- భక్తులకు అందుబాటులో రోజూ 8 లక్షల లడ్డూలు

తిరుపతి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (భారత శక్తి):
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల క్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ నెల 24 నుంచి అక్టోబరు 2 వరకు జరగనున్న ఈ వేడుకలకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈసారి సామాన్య భక్తులకే అత్యంత ప్రాధాన్యం ఇస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో అన్ని రకాల ప్రివిలేజ్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

మాడ వీధుల్లో స్వామివారి వాహన సేవలను కనులారా వీక్షించేందుకు గంటల తరబడి వేచి ఉండే భక్తులకు ఈ ఏడాది ప్రత్యేకంగా 16 రకాల వంటకాలను అందించనున్నారు. రద్దీని నియంత్రించేందుకు, ప్రతి 45 నిమిషాలకు ఒకసారి సుమారు 35,000 మంది భక్తులను రీఫిల్లింగ్ పద్ధతిలో గ్యాలరీల్లోకి అనుమతించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. మాడ వీధుల బయట ఉన్న భక్తులు కూడా ఉత్సవాలను చూసేందుకు వీలుగా 36 భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

పటిష్ఠ భద్రత, సాంకేతికత వినియోగంబ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతకు టీటీడీ పెద్దపీట వేసింది. 3,000 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేయగా, 4,700 మంది పోలీసులు, 2,000 మంది టీటీడీ భద్రతా సిబ్బంది భక్తులకు రక్షణ కల్పించనున్నారు. భక్తుల సేవలో 3,500 మంది శ్రీవారి సేవకులు పాలుపంచుకోనున్నారు. కొండపైకి రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రతి 4 నిమిషాలకు ఒక బస్సును నడపనున్నారు.




ఈసారి పారిశుధ్య నిర్వహణ కోసం టీటీడీ సాంకేతికతను వినియోగిస్తోంది. సిబ్బంది పనితీరును పర్యవేక్షించేందుకు, భక్తుల నుంచి ఫీడ్‌బ్యాక్ స్వీకరించేందుకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. భక్తులు ఎక్కడపడితే అక్కడ వదిలివేసే చెప్పుల సమస్యను అధిగమించేందుకు వినూత్నంగా క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానం ద్వారా సమస్య 90 శాతం పరిష్కారమైందని అధికారులు చెబుతున్నారు.పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాం: అదనపు ఈవో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పక్కా కార్యాచరణ రూపొందించామని అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్పష్టం చేశారు. “సామాన్య భక్తుల వసతి కోసం తిరుమలలోని మఠాల నుంచి 60 శాతం గదులు తీసుకున్నాం. వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకు నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ ఉంటుంది. రోజూ 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతాం. ఎంత రద్దీ ఉన్నా ఎదుర్కొనేందుకు సూక్ష్మస్థాయి ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నాం” అని ఆయన వివరించారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ ప్రారంభం





సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 23:
మహిళల ందరూ బతుకమ్మను ఆడి, పాడి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాంప్రదాయ ఉత్సవం బతుకమ్మ పండుగను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. మొదటి రోజు ఉత్సవాలను రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా సబ్ కలెక్టర్ ఉమా హారతి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ విభాగాల మహిళా అధికారులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భముగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ ను గ్రామాలు ,పట్టణాలలో మహిళలు , ఆనందంగా జరుపుకునే పూల పండుగ అని అన్నారు . మహిళలు సాంప్రదాయ గా పూలతో అలంకరించిన బతుకమ్మను గౌరమ్మ కు అర్పిస్తూ కొలుస్తారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మను ఉత్సాహంతో ఆడుతూ పాటలతో పూజిస్తారు. ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక గుర్తుగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. తొమ్మిది రోజుల పాటు దైవభక్తి, ఆనందోత్సాహంతో పండుగను జరుపుకోవాలని, అందరూ సంతోషంగా ఈ ఉత్సవాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి ఐనెస్ , పి డి ఐ సి డి ఎస్ లలితకుమారి , రెవెన్యూ , సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ,కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# కోవర్ట్‌ఆపరేషన్తో మావోయిస్ట్ అగ్రనేతల ఎన్కౌంటర్లు

హైదరాబాద్ సెప్టెంబర్ 23, (భారత శక్తి):
మావోయిస్టు నేతల ఎన్ కౌంటర్లు పోలీసులు కోవర్ట్ ఆపరేషన్లతో జరిపారని వార్తలు గుప్పుమన్నాయి. నాలుగు నెలలక్రితం కోవర్ట్ ఆపరేషన్తో నంబాల ఎన్కౌంటర్ అయింది. కేశవరావు ఎన్కౌంటర్ నుంచి కోవర్ట్ ఆపరేషన్ మొదలయ్యాయి. తన వ్యూహంలో భాగంగా నంబాల తన దగ్గర పనిచేసే ఐదుగురిని ఛత్తీస్గఢ్ పోలీస్ డీఆర్జీ లో చేర్పించినట్లు సమాచారం. ఆ తరువాత కొద్దిరోజులకే నంబాల దగ్గర పనిచేసే ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయినవారు ఇచ్చిన సమాచారంతో కోవర్ట్ ఆపరేషన్ ప్రారంభించారు.నంబాల ప్లాన్ను కనిపెట్టిన ఛత్తీస్గఢ్ ప్రభుత్వం, కౌంటర్ ప్లాన్ వేసింది. పోలీసుల ముసుగులో ఉన్న మావోయిస్టులను డీఆర్జీ కనిపెట్టింది. తరువాత నంబాల కదిలికలు కనిపెట్టి ఎన్కౌంటర్ చేసారు. కోవర్ట్ ఆపరేషన్తోనే సత్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి ఎన్కౌంటర్ అయ్యాయని సమాచారం.

# దుర్గమ్మను దర్శించుకున్న హోంమంత్రి అనిత

విజయవాడ సెప్టెంబర్ 23, (భారత శక్తి):హోంమంత్రి అనిత మంగళవారం నాడు దుర్గమ్మను దర్శించుకున్నారు. మంత్రి మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం. సుపరిపాలన అందిస్తున్న సీఎం చంద్రబాబు, పవన్, లోకేష్ కు శక్తి, మంచి ఆరోగ్యం ఇవ్వాలని దుర్గమ్మను కోరుకున్నా. మా కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తోంది.. మరో 20 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వం ఉండాలని ప్రార్థించా. ఏపీపై సైకోల కళ్లు పడకూడదని దుర్గమ్మను వేడుకున్నానని అన్నారు.

# తెలంగాణ మహిళల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ :జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 23:
తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ , ఇంటర్ ఇంటర్మీడియట్ విద్యాశాఖ ల ఆధ్వర్యంలో రెండవ రోజు బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అన్నారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అన్నారు. భావి తరాల కు చెందిన పిల్లలకు సంస్కృతి , సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ,మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి , పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు ఉద్యోగులు విద్యాశాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి ఐ ఈ ఓ గోవింద్ రామ్ , ఉపాధ్యాయులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐడిఎస్ఎంటి పనులు వేగవంతం చేయాలి సుడా చైర్మన్ కోమటిరెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 23(భారత శక్తి):
ఐడిఎస్ఎంటి పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు. వివిధ పనుల నిమిత్తం టవర్ సర్కిల్ పరిసర ప్రాంతాలకు వచ్చేవారికి పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పనులు వేగవంతం చేయాలని కోరారు. కాంప్లెక్స్ షట్టర్స్ అందుబాటులోకి తీసుకురావాలని, నెల రోజుల్లో పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ రాజేంద్ర ప్రసాద్, ఎఈ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, అజ్మల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గడియారం ప్రాంతంలో దుర్గా దేవి నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిష్టించిన అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 నాటికి స్మార్ట్ కిచెన్లను సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, సెప్టెంబర్ 23(భారత శక్తి ప్రతినిధి) : పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్లను.. మండలాల్లో కూడా అక్టోబర్ 2వ తేదీ నాటికి నిర్మాణాలను పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా రూపుదిద్దుకోనున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణాలు అన్ని మండలాల్లో ఒకే డిజైన్ తో ఉండాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఇప్పటికే కడప నగరంలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందించే లక్ష్యంగా ప్రతి మండలంలో ఒక ప్రధాన పాఠశాలలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ షెడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేసి, అన్ని పరికరాలను ఏర్పాటు చేసి ట్రయిల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ నిర్మాణ ప్రక్రియ మొత్తం అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసి.. కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, స్మార్ట్ కిచెన్స్ పర్యవేక్షకులు జోయల్ విజయ్ కుమార్, ఏపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తిఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరి బలిజ లో బలిజను వెంటనే తొలగించి, జీ ఓ 5 ను వెంటనే రద్దు చేయ్యాలి : రాష్ట్ర కాపు జేఏసీ

- బీసీ రిజర్వేషన్ బలిజ కాపు వర్గాలకు అమలు పరచాలి
- త్వరలో రాష్ట్ర కాపు జేఏసీ పక్షాన ఆమరణ దీక్ష చేస్తా: అధ్యక్షులు చందు జనార్దన్



పుట్టపర్తి –సెప్టెంబర్ 23(భారత శక్తి ప్రతినిధి):
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీ ఓ 5 ను వెంటనే రద్దు చేయాలనీ గిరి బలిజ లో బలిజ ను తొలగించాలని రాష్ట్ర కాపు జేఏసీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ రాయలసీమ పర్యటన లో భాగంగా పుట్టపర్తి బలిజ సంఘ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి మంగళవారం పుట్టపర్తి పట్టణం లో హాజరయ్యారు. ఈ సందర్భంగా చందు జనార్దన్ మాట్లాడుతూ దొమ్మరులను కూటమి ప్రభుత్వం గౌరవించడాన్ని బలిజ వర్గాలు స్వాగతిస్తాయి కానీ గిరి బలిజ పేరిట జీ ఓ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తామని అన్నారు. శ్రీకృష్ణ దేవరాయల వారి వంశం గా ఉన్న బలిజల్లో ఇతర కులాన్ని కలపడం బలిజలపై కూటమి ప్రభుత్వ దాడి గా బలిజలు భావిస్తారని విమర్శంచారు.
తక్షణం జీ ఓ ను రద్దు చేసి గిరి బలిజ లో బలిజను తొలగించాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ కోరారు.
దశాబ్దాల కాలం నుండి బలిజ,కాపు వర్గాలు ఎదురుచూస్తున్న బీసీ రిజర్వేషన్ అంశాన్ని పూర్తి చేసి, న్యాయం చేయాలని, బలిజ,కాపు వర్గాల సమస్యల కోసం బీసీ రిజర్వేషన్ కోసం త్వరలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని చందు జనార్ధన్ స్పష్టత నిచ్చారు.
శ్రీకృష్ణ దేవరాయ ఉద్యోగ జే. ఏ. సి అధ్యక్షులు సోమ రౌతు రామకృష్ణ మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో ఈ. డబ్ల్యూ. ఎస్. రిజర్వేషన్ మరియు బీసీ రిజర్వేషన్ కాపు, బలజ విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం వలన కనీసం ఐదు వేల వార్డ్ సెక్రటీస్ ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. అదే నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఈ రిజర్వేషన్ అందుబాటులోకి రాకపోవడం వలన డీఎస్సీ పరీక్షల్లో 15 వందలమంది విద్యార్థులు నష్టపోయారు.
ఈ కార్యక్రమంలో పూల శివ ప్రసాద్,మార్కెట్ యార్డ్ చైర్మన్,జనసేన, సురేష్,పెనుమూరి కుమార్,హరి రాయల్,సురేష్ బాబు,బాల గంగాధర్ (బీజేపీ జిల్లా నాయకులు), బొగ్గరం శ్రీనివాసులు, కుంటిమిద్ది రామాంజనేయులు, ఎస్. రాము (జనసేన జిల్లా నాయకులు),దాసరి శ్రీనివాసులు,నాగిరెడ్డి (టీడీపీ జిల్లా నాయకులు), కావేటి మల్లికార్జున (బీజేపీ జిల్లా నాయకులు), ఏ.వెంకటేష్, ఎం.కరుణాకర్,చిట్టిబాబు, మంజునాథ్, ఎస్.గంగాధర్, వెంకటాద్రి,దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయం లాభదాయకం: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ కడప జిల్లా, సెప్టెంబర్ 23(భారత శక్తి ప్రతినిధి): ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చవచ్చని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.
మంగళవారం కలెక్టరేట్లోని బోర్డు రూమ్ హాలు లో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారులు, ఇఫ్కో(ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్) ప్రతినిధులు, సుస్థిర వ్యవసాయ కేంద్రం ప్రతినిధులు, నాబార్డ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు వ్యవసాయంలో నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభించాలన్నారు. రైతులుసాంకేతికత పరిజ్ఞానాన్ని వినియోగించుకుని తక్కువ ఖర్చుతో అధిక ఉత్పాదికత సాధించి రైతులకు లాభాలు వచ్చేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద వేముల వేంపల్లి ఒంటిమిట్ట మండలాలలో ఇప్పటికే అరటిపంటల్లో ఈ పద్ధతిని అవలంబిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు 1000 ఎకరాల్లో దాదాపు 500 మంది రైతులు ఈ విధానాన్ని పాటిస్తూ మంచి క్వాలిటీ పంటను ఉత్పత్తి చేసి తమ ఉత్పత్తులను ఆ గ్రామంలోని విక్రయించేలాగా చర్యలు చేపట్టామని తెలిపారు. రాబోవు కాలంలో వీటిని జిల్లా అంతట విస్తృతంగా అమలు చేసి సుస్థిర స్థిరమైన ఉత్పాదకతను సాధించేలాగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.
అలాగే జిల్లాలో మైక్రో ఇరిగేషన్ వ్యవసాయంలో కూడా అధునాతన పద్ధతులను అవలంబించి బనానా తో పాటు పసుపు, చీని, ఫ్లోరికల్చర్ లో ఈ విధానాన్ని పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ సాగులో మొబైల్ అప్లికేషన్ ద్వారా వాటర్ మేనేజ్మెంట్ పవర్



మేనేజ్మెంట్ తదితర అంశాలకు సంబంధించిన పద్ధతులను ఆయన పరిశీలించారు. అలాగే రైతులకు మార్కెట్ ధరలను అందుబాటులో తెచ్చి రైతులు మరింత లాభపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉత్పత్తి అయ్యే అరటిపంటలను అంతర్జాతీయ మార్కెట్లోకి తీసుకెళ్లి అత్యధిక లాభాలు చేకూర్చే లాగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు నాబార్డ్, ఇఫ్కో సుస్థిర వ్యవసాయ కేంద్ర ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. అలాగే జిల్లాలో మరింత మంది రైతులు అత్యాధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకునేలా మార్పు తీసుకురావాలని అధికారులకు సూచించారు.ముందుగా ఇఫ్కో ప్రతినిధులు సుస్థిర వ్యవసాయం కేంద్రం ప్రతినిధులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా కలెక్టర్ వీక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి చంద్రా నాయక్,ఏపీ ఎం ఐ పి వెంకటేశ్వర్లు , నాబార్డ్ ఏజీఎం విజయ్ విహారి, లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, వ్యవసాయ, మైక్రో ఇరిగేషన్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యు సి ఐ ఎల్ సమస్యలను పరిష్కరించండి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి




వైయస్సార్ కడప జిల్లా, సెప్టెంబర్ 23(భారత శక్తి ప్రతినిధి): యు సి ఐ ఎల్ లో సమస్యలను పరిష్కరించి, పర్యావరణ సహితంగా ప్రాజెక్టును నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.
మంగళవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐ ఎల్) సమస్యలపై ప్రాజెక్టు అధికారులు, పులివెందుల డివిజన్ రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ యుసీఐఎల్ ప్రాజెక్టులో ఎలాంటి భూ,ఇతర సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలని పులివెందుల ఆర్డీవోను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని పునరావాసం కోరుతున్న కే కే కొట్టాల గ్రామాల ప్రజలు రైతులతో మాట్లాడి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలన్నారు.గతం లో ప్రాజెక్టు కోసం మంజూరైన భూములను త్వరతిగతిన వారికి అప్పజెప్పాలన్నారు.ప్రాజెక్టు నిర్వహణ, భద్రతాపరమైన అంశాల్లో ఎలాంటి అలసత్వం వహించారాదన్నారు.యురేనియం గనుల వల్ల పరిసర గ్రామాలు ప్రభావితం కాకుండా చూడాలన్నారు.యురేనియం ప్రాజెక్టు (టైలింగ్) వ్యర్థపదార్థాల నిల్వలు, స్టోరేజ్ సామర్థ్యం వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు
ఈ కార్యక్రమంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్,,యుసీఐఎల్ సూపర్డెంట్ నవీన్ రెడ్డి , పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య , ఆర్ అండ్ బి డిఈ మాధవి, రెవెన్యూ అధికారులు, పర్యావరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన రేణుక అక్షర మహిళా మండలి



మణుగూరు, సెప్టెంబర్ 23 (భారతశక్తి): పినపాక నియోజకవర్గానికి కేంద్రబిందువు అయిన మణుగూరు పట్టణంలో ఏజెన్సీ ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సంజీవినిలో అపరిశుభ్రత వాతావరణం నెలకొందని రేణుక అక్షర మహిళ మండలి సభ్యులు ఆరోపించారు. మంగళవారం వంద పడకల హాస్పిటల్ ను మహిళ మండలి సభ్యులు సందర్శించి పరిసరాలను పరిశీలించారు. నిత్యం వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్ లో టాయిలెట్స్ మౌలిక సదుపాయాలు సరిగా లేవని జనరల్ వార్డులో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. పరిసరాల్లో అపరిశుభ్రత వాతావరణం తాడవిస్తుందని వాటిని పట్టించుకునే పరిస్థితి లేదని రేణుక అక్షర మహిళా మండలి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ, మల్లేరియా, విషజ్వరాలు, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా దీనికి సంబంధించిన కాంట్రాక్టర్స్, సిబ్బంది ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో శుభ్ర పరచాలని కోరారు. ఈ కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ మహిళా నాయకులు ఎండీ షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజత డాకూరి సౌజన్య, బడిశా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# జీవితం ధన్యమైంది: మంత్రి సీతక్క



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (భారతశక్తి) : వనదేవతల గద్దెల నిర్మాణం, ఆలయ అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయినందుకునా జీవితం ధన్యమైందని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) భావోద్వేగంతో అన్నారు.
మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి మేడారం ఆలయ పునర్నిర్మాణం పనులను ప్రారంభించారు.
ఈ కారక్యక్రమంలోమంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ
ఆలయ అభివృద్ధి పనుల్లోభాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సమ్మక్కతల్లుల ఆశీర్వాదం వల్లే ఇంతటి దాన్ని అయ్యానని చెప్పుకొచ్చారు. తల్లులుబాగుంటే ప్రజలందరూ బాగుంటారని,అందుకే ఆలయాన్నిశాశ్వతంగానిర్మించాలనే ఆశయంతో సీఎం రేవంత్ రెడ్డి ఆలయ ప్రాంగణాన్ని శాశ్వతంగా నిర్మించేందుకుపూనుకున్నారని సీతక్క తెలిపారు.
ఆలయ అభివృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తే లేదని ఎంత ఖర్చు అయినా సరే ఫరవాలేదు అని సీఎం హామీ ఇచ్చారని సీతక్క తెలిపారు. ఆదివాసీల సాంప్రదాయాల మేరకే గద్దెల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు జరుగుతాయని సీతక్క తెలిపారు. ములుగు నియోజకవర్గ ప్రజల తరపున ఆదివాసీల తరపున మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి-ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 23 (భారతశక్తి): కోడిపందాలు, పేకాట, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.
మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు దుమ్ముగూడెం, బూర్గంపాడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిత్యం ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో నేను సైతం కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించి, నిత్యం అట్టి ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.

# వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీ రాజ్ రోడ్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 23: జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పాల్వంచ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి వరకు గల రోడ్డుకు జరుగుతున్న మరమత్తు పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరదల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను త్వరగా మరమ్మత్తులు చేసి పునరుద్ధరించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రజా రవాణాకి ఇబ్బంది కలగకుండా సకాలములో రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఈఈ దుర్గాప్రసాద్ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే. శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ స్వామి దాస్, ఏఈఈ సంజయ్ తదితరులు ఉన్నారు.

# ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (భారత శక్తి) :
నిర్మల్ పట్టణంలోని వేదం గ్లోబల్ హైస్కూల్లో జరిగిన ట్రస్మా జిల్లా కమిటీ ఎన్నికల్లో వేదం తపవన్ శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీ వంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనే జ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు విజయవంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లోకేశ్వరం మండలానికి చెందిన రమేష్,ఉపాధ్యక్షుడిగా అరవింద్ రెడ్డి (తానూర్ వాగ్దేవి విద్యానికేతన్ స్యూల్), సంయుక్త కార్యదర్శిగా వెంకటేశ్వర్లు (కుబీర్ ఎల్బీం స్కూల్), కోశాధికారిగా మల్లేష్ యాదవ్ (సోన్ మండల్ మాదాపూర్ శ్రీ సరస్వతీ విద్యా మందిర్ స్కూల్), ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
సమావేశంలో ట్రస్మా సభ్యులు తమ పాఠశాలలు ఎదుర్కొటున్న సమస్య లను రాష్ట్ర కమిటీ సభ్యులకు వివరించారు. దీనిపై స్పందించిన ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్రవు మాట్లాడుతూ సమస్యలు సహజమని, వాటిని అందరూ కలిసికట్టుగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలని సూచిం చారు. విద్యార్థుల పురోగతికి, భావి పౌరులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యా యులకు తగిన శిక్షణ ఇవ్వడం, అలాగే ప్రభుత్వపరంగా ఉపాధ్యాయు లకు అందాల్సిన వివిధ రకాల సహాయం కోసం పోరాడతామని హామీ ఇచ్చారు. ట్రస్మా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వానం



సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 23:
సంగారెడ్డి పట్టణంలోని సన్ రైస్ హాస్పిటల్ రోడ్డు లో ఈనెల 25 తేదిన మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ శక్తి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానం అందజేశారు. ఇందులో మధుసూదన్ రెడ్డి, జీవి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# సీఎం కు పూల మొక్కతో స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (భారత శక్తి) : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవ తలను సందర్శిం చేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా ఎస్పీ పి. శబరీష్ లు సాధా రణ స్వాగతం పలుకుతూ పూల మొక్క, బొకేలను అందించారు.





# వ్యాపార, వాణిజ్య కేంద్రాలను సందర్శించిన బిజెపి శ్రేణులు

కరీంనగర్, సెప్టెంబర్ 23 (భారత శక్తి):
కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ పన్నుల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి, వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని, జీఎస్టీ 2.0 పై ప్రజలు , వ్యాపార వాణిజ్య వర్గాలు సంతోషంతో ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ అన్నారు. నూతన జిఎస్టి అమలైన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి శ్రేణులు పట్టణంలోని పలు వాణిజ్య, వ్యాపార కేంద్రాలను సందర్శించి, వ్యాపారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే వస్తువులపై టాక్స్ తగ్గింపు మొదటిసారన్నారు. ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడు అంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని చెప్పారు. నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జిఎస్టి వర్తించేలా మార్పులు చేపట్టి , ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు.



# తిమ్మాపూర్ ఆర్టీఏ లో సారథి పోర్టల్ సేవలు ప్రారంభం



కరీంనగర్, సెప్టెంబర్ 23 (భారత శక్తి):
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సారథి పోర్టల్ సేవలను కరీంనగర్ జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్ పేర్కొన్నారు. మంగళవారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయంలో సారథి పోర్టల్ ద్వారా తొలిసారిగా పొందిన లర్నింగ్ లైసెన్స్ ను మెంబర్ పడాల రాహుల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లర్నింగ్ లైసెన్సులు, పర్మినెంట్ లైసెన్సులు ఇతర లైసెన్స్ లో స్లాట్ బుకింగ్ లు టీజీ ట్రాన్స్పోర్టు వెబ్సైట్ ద్వారా జరిగేవని పేర్కొన్నారు. ప్రస్తుతం సారథి పోర్టల్ ద్వారా లర్నింగ్ లైసెన్సులు పర్మినెంట్ లైసెన్సులు ఇతర లైసెన్సులకు సంబంధించి సారథి పోర్టల్ ద్వారా ఆన్లైన్లోస్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. %http://sarathi.parivahan.gov.in/sarathiservicesలైసెన్సుదారుడు ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉండి ఉద్యోగరీత్యా, ఇతర కారణాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆ వ్యక్తి డైరెక్ట్ గా సారథి పోర్టల్ ద్వారా చిరునామా మార్పు గురించి ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు అన్నారు. గతంలో ఆ లైసెన్స్ దారుడు సంబంధిత ఆర్టీవో ఆఫీస్ నుంచి లైసెన్సులకు సంబంధించిన ఎన్వోసీ తీసుకురావాల్సిన అవసరం ఉండేదన్నారు. సారథి పోర్టల్ సేవల వల్ల ఎటువంటి ఎన్ఓసి తీసుకురావాల్సిన అవసరం లేకుండానే సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా కొత్తగా లర్నింగ్ లైసెన్సు తీసుకునేవారు స్లాట్ బుక్ చేసుకునే సమయంలో సంబంధిత డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసిన తర్వాత విధిగా ఐదు నిమిషాల నిడివిగల రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనల వీడియోను చూడాలని, ట్రాఫిక్ నిబంధన పై అవగాహన పెంపొందించుకోవాలని రాహుల్ సూచించారు. లర్నింగ్ లైసెన్సులు తీసుకునే వారు తప్పకుండా రోడ్డు భద్రత సంబంధించిన నిబంధనలపై కచ్చితంగా అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో సారథి పోర్టల్ సేవలు ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ రవికుమార్, ఆర్టీఏ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం నిర్వీర్యం



కరీంనగర్, సెప్టెంబర్ 23(భారత శక్తి):
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రోజు రోజుకి అందని ద్రాక్షలా మారి నిర్వీర్యం అవుతోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు గడుస్తున్నా విద్యా విద్యాశాఖ మంత్రిని నియమించుకోకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ అధ్యక్షతన కరీంనగర్ లోని కోతిరంపూర్ లోగల ముకుంద లాల్ మిశ్రా భవన్లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ తరగతులను రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ప్రారంభించి ప్రారంబోపన్యాసం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం కనీసం విద్యార్థుల గోడు వినే నాదుడే కరువయ్యాడని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ విద్య నిర్లక్ష్యం అవుతుందని, పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవనీ, సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.
జిల్లా పార్టీ కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందనీ, నిరంతరం విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేస్తున్న ఘనత వీరికే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పైన సమరశీల పోరాటాలకు ఎస్ఎఫ్ఐ ఎప్పుడు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో మతోన్మాదం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. విద్యార్థులలో కులాలను మతాలను జపించే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందనీ ఆరోపించారు. రాష్ట్ర అధ్యక్షుడు శనిగర రజనీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐ లో ఈ సంవత్సరం ప్రవేశాలు చేపట్టకుండా నిలిపివేశారనీ, ప్రభుత్వం ఎ.టి.సి.లను
తీసుకోచ్చి ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి ఇవ్వాలనే పేరుతో సాంప్రదాయ ట్రేడ్లలో అడ్మిషన్లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని ఆరోపించారు. రాష్ట్రంలో దాదాపు 8700 కోట్లకు పైగా పెండింగ్లో స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్లు ఉన్న పరిస్థితి ఉందనీ వాటిని నామమాత్రంగా విడుదల చేశారని చెప్పారు. 8700 కోట్ల పెండింగ్ బకాయిలు ఉంటే కేవలం 600 కోట్లు మాత్రమే విడుదల చేస్తామని హామీ ఇవ్వడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలోని విద్యార్థుల పైన రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపెల్లి పూజ, సహాయ కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్,కిరణ్, ప్రశాంత్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష కాంపెల్లి అరవింద్, రాష్ట్ర కమిటీ నాయకులు , ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలపై విద్యార్థులకు ఆన్లైన్ పోటీలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 23 (భారత శక్తి): జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. జిల్లాలోని మండల విద్యాధికారులు అందరూ తెలంగాణ వ్యాప్తంగా జరిగే బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ తరఫున అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం మరియు షార్ట్ ఫిలిమ్స్ కాంపిటీషన్స్ ను కాంప్లెక్స్ పరిధిలో లో మరియు మండల పరిధిలో లో ఆన్లైన్ ద్వారా నిర్వహించి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపలని పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# గాయత్రి డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ అవగాహన కార్యక్రమం



ఖమ్మం ప్రతినిది,(భారత శక్తి ) సెప్టెంబర్ 23:
ఖమ్మం నగరంలోని గాయత్రి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ యన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువత మత్తుపదార్థాలకు, మద్యానికి బానిస కాకూడదని స్వచంద సేవా కార్యక్రమాలలో పాల్గొని, సద్బుద్ధితో ఉండాలని ఆశించారు. యువత మీద చాలా పెద్ద బాధ్యత ఉందని, భారత దేశ భవిష్యత్తు నేటి యువతతో ముడిపడి ఉందని, కానీ యువత మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు అన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ కుతుంబాక సునీల్ కుమార్ మాట్లాడుతూ శారీరక మానసిక ఉల్లాసానికి ప్రతిరోజు వ్యాయామం అవసరమని ఇటువంటి ఎన్.ఎస్.ఎస్ స్వచ్ఛంద కార్యక్రమాలను చేస్తున్నప్పుడు శారీరక, మానసిక ఒత్తిడికి దూరమై విద్యార్థులు భవిష్యత్తులో విజయాలు సాధించడానికి ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని సూచించారు. ఎన్ఎస్ఎస్ లో చేరుతున్నటువంటి విద్యార్థులందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీరంగం జయప్రధ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ( ఆరోగ్య ఉప కేంద్రం )ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 23: మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ చుక్కాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ( ఆరోగ్య ఉప కేంద్రం ) ను అకస్మిక తనిఖీ చేసినారు. ఇట్టి తనిఖీలో ఈ కేంద్రంలో అందుతున్న ఆరోగ్య సేవల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో వసతులు మెరుగు పర్చాలని సూచించారు. నీటి సరఫరా వసతి కల్పించడానికి తగు ఏర్పాట్లు చేయాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో రోజుకి ఎంత మంది రోగులు వస్తారు, ఎంత మంది గర్భిణీ లకు పరీక్షలు చేస్తున్నారు అని ఆరా తీశారు. గర్భిణీ పరీక్షల కోసం కావలసిన ఎక్జామినేషన్ మంచాలు, టేబుల్స్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో అందుబాటులో లేని విషయం గమనించిన కలెక్టర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిని అడుగగా అవి సరఫరా లేవని తెలుపగా మొత్తం ఎన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లకు ఎన్ని మంచాలు, టేబుల్స్ అవసరం అవుతాయో ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించినారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ తనిఖీలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ , జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ప్రభు దయా కిరణ్, వైద్య అధికారి డా. ఆదర్శ్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావును కలిసిన వాసవి జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులు

ఖమ్మం ప్రతినిది, (భారత శక్తి ) సెప్టెంబర్ 23:



తెలంగాణ బిజెపి రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన దేవకి వాసుదేవరావును వాసవి జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా నాయకులు,ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ,తెలంగాణలో బిజెపి ఒక బలమైన శక్తిగా అభివృద్ధి చెందుతోంది. రాబోయే రోజుల్లో పార్టీ ప్రజల ఆశీస్సులతో అధికారాన్ని చేపడుతుంది. నాకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణ, పారదర్శకతతో నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను, అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీ నిధుల వినియోగంలో పారదర్శకత అత్యంత ముఖ్యం. కార్యకర్తల శ్రమ, ప్రజల సహకారం సమర్థవంతంగా వినియోగించబడేలా నేను కట్టుబడి పని చేస్తాను. ప్రతి కార్యకర్తకు గౌరవం లభించేలా, పార్టీ క్రమశిక్షణ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తాను.
దేవకి వాసుదేవరావు తన సమీక్షలో, ప్రజలతో అనుసంధానం బిజెపి బలానికి మూలం. పార్టీకి తోడ్పాటు అందించే ప్రతి ఒక్కరు మన బలమైన స్తంభాలు. మీడియా కూడా ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో ఒక శక్తివంతమైన వేదిక. జర్నలిస్టుల సమర్థ సహకారం ఉండటం మాకు ఆనందంగా ఉంది అని జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో కొదుమూరి భద్రయ్య, టి. సంతోష్ చక్రవర్తి, నూకల రామచంద్ర మూర్తి, వందనపు సామ్రాట్, వందనపు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడే నేను చనిపోయేవాడిని: రిషబ్‌శెట్టి

కాంతార షూటింగ్



'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో 4 సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే తనను కాపాడాడని రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' ). అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు.

**నాలుగు సార్లు చనిపోయి ఉండేవాడిని..**

షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీమ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు.

**అవన్నీ ఫేక్ పోస్టర్లే..**

ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. "కాంతార చాప్టర్ 1' టీమ్‌లోని వారు ధూమపానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదు" అని రిషబ్ తెలిపారు.

**నా జీవితాన్ని మార్చేసింది: రుక్మిణి వసంత్**

'కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్) నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. "నా కెరీర్ ప్రారంభదశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసింది" అని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.

## బ్రహ్మానందం



కామెడీ బతికితే అందరూ ఆనందంగా ఉంటారు

అందర్నీ కడుపుబ్బా నవ్వించే హాస్య చిత్రం 'మిత్ర మండలి'. ఇది ప్రేక్షకుల మదిలో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందన్న నమ్మకం నాకుంది" అన్నారు నటుడు బ్రహ్మానందం. ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమే 'మిత్ర మండలి'. విజయేందర్ ఎస్ తెరకెక్కించారు. బన్నీ వాస్ సమర్పణలో కల్యాణ్ మంతిన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. బ్రహ్మానందం, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా అక్టోబరు 16న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఇందులోని "జంబర్ గింబర్ లాలా" అనే గీతాన్ని సోమవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు.

ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ.. "ఈ చిత్రంలో అందరూ కుర్రోళ్లే. వాళ్లందరితో కలిసి నటించాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా ఒప్పుకున్నా. తమ జీవితం ఎలా ఉన్నా.. అందర్నీ నవ్వించాలనే సిద్ధాంతంతో బతుకుతుంటారు హాస్యనటులు. అందుకే వాళ్లను ఆశీర్వదించండి. కామెడీని బతికించండి. కామెడీ బతికితే అందరూ ఆనందంగా ఉంటారు. అందరూ హాయిగా నవ్వుకునే సినిమా తీయాలని సంకల్పించిన నిర్మాతలకు అభినందనలు. ఇలాంటి మంచి చిత్రాల్ని అందరూ ఆదరించండి" అన్నారు. "ఈ చిత్రం చూసి థియేటర్లలో అందరూ బాగా నవ్వుకుంటారని హామీ ఇస్తున్నా" అన్నారు నటుడు ప్రియదర్శి. ఈ కార్యక్రమంలో బన్నీ వాస్, విజయేందర్, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# విరామం వచ్చినా... ఎంపిక మారవు



"సినిమాల్లో మహిళల్ని శక్తిమంతంగా చూపించే కథల్నే ఎంచుకోవడానికి ప్రయత్నించా.. కొన్నేళ్లు విరామం వచ్చినంత మాత్రానా నా ఎంపికల్లో తేడా ఉండదు" అని అంటోంది బాలీవుడ్ తార సోనమ్ కపూర్. 'రాంఝానా', 'నీర్జా', 'ప్రేమ్ రతన్ ధన్ పాయో', 'వీర్ దే వెడ్డింగ్', 'ప్యాడ్ మ్యాన్' లాంటి వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని మెప్పించిన కథానాయికీమె. మాతృత్వపు దశను ఆస్వాదిస్తూ కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సోనమ్.. మళ్లీ తెరపై రావడానికి సిద్ధంగా ఉన్నానని చెప్తోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. "ఒక తల్లిగా వీలైనంత ఎక్కువ సమయం నా కొడుకు కోసం కేటాయించాలనుకున్నా. నా జీవితంలో ఈ అద్భుతమైన క్షణాల్ని ఆస్వాదించాలనుకున్నా. అందుకే సినిమాల నుంచి విశ్రాంతి తీసుకున్నా. ఈ దశ నన్ను మరింత బలంగా మార్చింది.

ఓపికగా ఉండటం నేర్పించింది. ఇప్పుడు నేను ఇష్టపడే నా వృత్తి కోసం మళ్లీ సన్నద్ధమయ్యే సమయం వచ్చేసింది. కెమెరా ముందుకు రావడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. అమ్మ అయిన తర్వాత నా మొదటి ప్రాజెక్ట్ ఈ ఏడాది ఆఖర్లో ప్రారంభమవుతుంద"ని చెప్పుకొచ్చింది.

# నిస్వార్థమైన మీ ప్రేమే కారణం..



రంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు'. ఈ సినిమా విడుదలై సోమవారంతో 47 వసంతాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ చిరంజీవి సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. '22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివ శంకర వరప్రసాద్ అనబడే నేను 'ప్రాణం ఖరీదు" చిత్రం ద్వారా చిరంజీవిగా మీకు పరిచయం అయ్యి నేటితో 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి, మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే%ౌ% అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమ. ఈ 47 ఏళ్ళలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎల్లప్పటికీ ఇలాగే కొనసాగాలి అని కోరుకుంటున్నా' అని పోస్ట్‌లో చిరంజీవి పేర్కొన్నారు.

# 'ఓజీ' ట్రైలర్‌తో ఫ్యాన్స్ ఉత్సాహం రెట్టింపు



దర్శకుడు సుజీత్ 'ఓజీ' ట్రైలర్‌ను భారీ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామా, స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో ఓ విందు భోజనంలా మలిచారు. ట్రైలర్ అభిమానుల ఉత్సాహాన్ని మరో స్థాయికి తీసుకొని వెళ్ళింది' అని మేకర్స్ తెలిపారు. పవన్‌కళ్యాణ్ కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో 'ఓజీ' చిత్రం తెరకెక్కింది. డి.వి.వి. ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై దానయ్య డీవీవీ, కళ్యాణ్ దాసరి నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సోమవారం ట్రైలర్‌ను రిలీజ్ చేసింది. ఈ నేపథ్యంలో ట్రైలర్ గురించి, దీనికి వస్తున్న రెస్పాన్స్ గురించి చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేసింది. 'ఈ ట్రైలర్ పవన్ కళ్యాణ్ పాత్ర వెనకున్న రహస్యాన్ని హైలైట్ చేయడమే కాకుండా, పవన్ కళ్యాణ్-ఇమ్రాన్ హష్మీ పాత్రల మధ్య జరిగే పోరాటం పట్ల కూడా ఆసక్తి కలిగేలా చేసింది. వెండితెరపై ఈ ఉత్కంఠభరితమైన ఘర్షణను ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఉత్సుకతను కలిగిస్తూ ట్రైలర్ ఉంది. దీంతో విడుదలైన తక్షణమే ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో అగ్రి తుఫాను సృష్టిస్తోంది. సినిమా స్థాయిని, శక్తివంతమైన కథని, గొప్ప విజువల్స్‌ను ప్రదర్శిస్తూ.. ట్రైలర్ అద్భుతంగా ఉంది. 2025లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయ చిత్రంగా 'ఓజీ' ఎందుకు ప్రశంసించబడుతుందో ట్రైలర్ పునరుద్ఘాటిస్తుంది. ఇప్పటికే 'ఓజీ' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. కొద్దిరోజులుగా ఎక్కడ చూసినా 'ఓజీ' పేరు మారుమోగిపోతోంది. ఇక ఇప్పుడు ట్రైలర్ రాకతో అంచనాలు రెట్టింపు అయ్యాయి. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా నటించిన ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ ముఖ్య పాత్రలలో కనిపించనున్నారు.

# మోదీ ఒక స్ఫూర్తి శిఖరం..: జాన్వీ కపూర్



భారత ప్రధాని మోదీ నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై (%చ్ఘితీవఅఎతీఖ వీశీఎఅ%) అభిమానాన్ని చాటుకున్నారు. ఆ ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. "ఈ కార్యక్రమానికి హాజరుకావడం నాకు చాలా ఆనందంగా ఉంది. దేశంలోని వారందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ ( అన్నారు.'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయనాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో అందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు.


# దసరా కానుక..



శ్రీ విష్ణు హీరోగా జానకిరామ్ మారెళ్ల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కోనవెంకట్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా టైటిల్‌ని దసరా కానుకగా అక్టోబర్ 2న అనౌన్స్ చేయనున్నారు. గన్స్, గ్రనైడ్, రోజ్ ఫ్లవర్స్, ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో డిజైన్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో చాలా క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో మహిమా నంబియార్, రాధికా శరత్ కుమార్, షైన్ టామ్ చాక్కో, ఉపేంద్ర లిమాయే, శత్రు, సాయిచంద్, బ్రహ్మాజీ, కమెడియన్ సత్య, రెడిన్ కింగ్స్లీకీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, డీవోపీ: సాయి శ్రీరామ్, సంగీతం: విజయ్ బుల్గానిన్, ఆర్ట్: శ్రీనివాస్.

# అర్జున్ తెండూల్కర్ బౌలింగ్.. సమిత్ ద్రవిడ్ ఔట్





సచిన్ తెండూల్కర్, రాహుల్ ద్రవిడ్.. టీమ్ఇండియా దిగ్గజాలు. వీరి కుమారులైన అర్జున్ తెండూల్కర్, సమిత్ ద్రవిడ్ కూడా క్రికెటర్లుగా అడుగులు వేస్తున్నారు. అర్జున్ తెండూల్కర్ ఐపీఎల్‌లో ముంబయి తరఫున ఆడుతున్నాడు. అయితే వీరిద్దరూ కె.తిమ్మప్పయ్య మెమోరియల్ టోర్నమెంట్‌లో ఇటీవల ముఖాముఖి తలపడ్డారు. ఈ టోర్నీలో గోవా తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్.. కేఎస్‌సీఏ సెక్రటరీస్ ఎలెవన్ తరఫున ఆడిన సమిత్‌ను ఔట్ చేశాడు.

అర్జున్ బౌలింగ్‌లో సమిత్.. కసబ్ బక్లేకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ ఇన్నింగ్స్‌లో సమిత్ 26 బంతులు ఎదుర్కొని 9 పరుగులు చేశాడు. ఇందులో రెండు ఫోర్లున్నాయి. ఈ టోర్నమెంట్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో అర్జున్ తెండూల్కర్ అయిదు వికెట్ల ప్రదర్శన సైతం చేశాడు.

అర్జున్ తెండూల్కర్ ఇప్పటివరకు 17 ఫస్ట్‌క్లాస్ మ్యాచుల్లో 37 వికెట్లు తీసుకున్నాడు. అలాగే 532 పరుగులు చేశాడు. 24 టీ20ల్లో 27 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. 119 పరుగులు సాధించాడు. 18 వన్డేల్లో (లిస్ట్ ఎ) 25 వికెట్లు సాధించాడు. 102 పరుగులు చేశాడు.

# అతడో బ్యాటంబాంబు



న్నింగ్స్‌లో అది తొలి ఓవర్. పేసర్ షహీన్‌షా అఫ్రిది సంధించిన తొలి బంతి సర్రున దూసుకొచ్చింది. అంతే వేగంగా స్టాండ్స్‌లో తేలింది..! కొట్టింది అభిషేక్ శర్మ. ఒకప్పుడు సెహ్వాగ్ ఇలాగే నిర్భీతిగా మొదటి బంతి నుంచే బాదుడు మొదలెట్టేవాడు. ఇప్పుడు అతడిని తలపిస్తూ అభిషేక్ ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నాడు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌లు చాలు ఈ లెఫ్ట్ హ్యాండర్ దూకుడు ఏ స్థాయిదో అర్థమవుతుంది. అనిశ్చితికి మారు పేరైన టీ20ల్లో స్థిరంగా ఆడుతూ ఈ కుర్రాడు ఔరా అనిపిస్తున్నాడు.

ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించడం.. భారత జట్టుకు వచ్చాక తేలిపోవడం! గత కొన్నేళ్లలో చాలామంది యువ క్రికెటర్ల పరిస్థితి ఇది. కానీ అభిషేక్ వేరు.. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసక బ్యాటర్‌గా వెలుగులోకి వచ్చిన అతడు.. అదే ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఎడాపెడా బాదేయడం కాదు.. కొలిచి కొట్టినట్లు ఎంతో పకడ్బందీగా షాట్లు ఆడడం ఈ కుర్రాడి స్టయిల్. 2018 నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్నా.. గత రెండేళ్లుగా అతడు ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో ఈ ఓపెనర్ పాత్ర ఎంతో ఉంది. గత రెండు సీజన్లలోనూ అతడు 190పైన స్ట్రైక్‌రేట్‌తో 400పైన పరుగులు చేశాడు. ట్రావిస్ హెడ్‌తో కలిసి ప్రత్యర్థి బౌలింగ్‌ను ఊచకోత కోశాడు. ఇదే జోరును అంతర్జాతీయ స్థాయికి తీసుకొచ్చి చెలరేగుతున్నాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో పాక్ పేసర్లు అఫ్రిది, హారిస్ రవూఫ్‌ల బౌలింగ్‌లో అతడు ఆడిన తీరే ఇందుకు నిదర్శనం. వారిద్దరిని అతడు లెక్కే చేయలేదు. సెహ్వాగ్ ఫుట్‌వర్క్ విషయంలో ఫిర్యాదులు ఉండేవి. కానీ అభిషేక్‌కు మంచి ఫుట్‌వర్క్ ఉంది. బంతి పడుతుండగానే క్రీజులో వదిలి ఆఫ్‌సైడ్ బ్యాట్ ఝుళిపించడం, వికెట్లకు కాస్త పక్కకు జరుగుతూ మెరుపు ఫ్లిక్స్ కొట్టడం.. బుల్లెట్ స్ట్రెయిట్ డ్రైవ్‌లు ఇలా చాలా ఉన్నాయి ఈ కుర్రాడి ఆటలో. ఇన్‌సైడ్ ఔట్ షాట్లు అయితే చూసి తీరాల్సిందే. అంతర్జాతీయ టీ20ల్లో సెంచరీ చేయడం తేలికేం కాదు. అలాంటిది అభిషేక్ రెండుసార్లు మూడంకెల మార్కు దాటడం విశేషం. ఇప్పటిదాకా 21 టీ20ల్లో దాదాపుగా 200 స్ట్రైక్‌రేట్‌తో 708 పరుగులు సాధించిన ఈ ఓపెనర్.. కఠిన ప్రత్యర్థి ఇంగ్లాండ్‌పై 5 మ్యాచ్‌ల్లో 279 పరుగులు చేశాడు.

యువీ బాటలో..: భారత క్రికెట్లో తనకుంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన ఆటగాడు యువరాజ్ సింగ్. గొప్ప క్రికెటర్ కాగలడని క్రికెట్ పండితులు అభిప్రాయపడుతున్న అభిషేక్ వెనుక కూడా యువీనే ఉన్నాడు. ఈ పంజాబ్ క్రికెటర్‌ను ప్రోత్సహించింది.. అతడి సత్తాను గుర్తించి సానబట్టింది ఈ మాజీ స్టారే. అండర్-12 స్థాయి నుంచి అభిషేక్ ముందుండి నడిపించాడు యువీ. అతడి పర్యవేక్షణలో గంటల తరబడి ప్రాక్టీస్‌తో అభిషేక్ రాటుదేలాడు. మరో పంజాబ్ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌తో కలిసి చేసిన సాధన కూడా అభిషేక్‌ను ఓ ప్రత్యేకమైన ఆటగాడిగా మార్చింది. ఒత్తిడికి తలొగ్గకపోవడం.. ప్రత్యర్థి బౌలర్ ఎవరైనా సరే ఎదురుదాడికి దిగడం అభిషేక్ చిన్నప్పుడే నేర్చుకున్నాడు. స్టాన్స్, లాఫ్టెడ్ షాట్లు, మణికట్టును బలంగా ఉపయోగిస్తూ కొట్టే ఫ్లిక్స్ యువీని గుర్తుకు తెస్తాయి. ఇక ధోని శైలిలో ఆడే ఇన్‌సైడ్ ఔట్ షాట్‌ను చూడాల్సిందే. అతడి బ్యాటింగ్‌లో యువీ మాదిరి ఓ స్వింగ్ ఉంటుంది. ఇదే తేలిగ్గా మెరుపు షాట్లు ఆడేందుకు సాయం చేస్తుంది ఇలాంటి ఆయుధాలు అమ్ములపొదిలో ఉన్నాయి కాబట్టే అభిషేక్ టీ20ల్లో నంబర్‌వన్ బ్యాటర్ అయ్యాడు. ప్రస్తుత ఆసియాకప్‌లో 208.43 స్ట్రైక్‌రేట్‌తో 173 పరుగులు చేసిన అభిషేక్ అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బ్యాట్‌తోనే కాదు బంతితోనూ మాయ చేయగల సత్తా అభిషేక్‌కు ఉంది. సెహ్వాగ్, యువీ మాదిరే ఉపయుక్తమైన స్పిన్నర్ కూడా. "అభిషేక్ తొలి బంతి నుంచే బాదేందుకు సిద్ధంగా ఉంటున్నాడు. సాధారణంగా మొదటి బంతిని ఏ బ్యాటర్ కూడా దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించరు. అందుకే బౌలర్ కూడా వార్మప్ మాదిరే ఆ బంతిని వేస్తాడు. కానీ అభిషేక్ అలాంటి బంతి కోసమే ఎదురు చూస్తుంటాడు. తన స్లాట్‌లో బంతి పడకపోయినా సరే బౌండరీకి తరలించాలనే చూస్తాడు" అని సెహ్వాగ్ అన్నాడు.

# బంగ్లాతో భారత్ పోరు.. టీమ్ఇండియాదే జోరు





: ఆసియాకప్ 2025లో టీమ్ఇండియా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. అంచనాలకు తగినట్లుగానే అదరగొడుతోంది. సూపర్- 4లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇక టీమ్ఇండియా తన రెండో మ్యాచ్‌లో బుధవారం (సెప్టెంబర్ 24) దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన ఆసియా కప్ టోర్నీల్లో ఈ రెండు జట్లు తలపడిన సమయంలో ఏం జరిగిందో ఒకసారి పరిశీలిస్తే..

ఒక్కసారి కూడా..!

ఇప్పటి వరకు టీమ్ఇండియా అత్యధికంగా ఎనిమిది సార్లు ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో టోర్నీ విజేతగా నిలిస్తే.. ఒకసారి టీ20 ఫార్మాట్లో కప్‌ను సొంతం చేసుకుంది. ఇక బంగ్లాదేశ్ విషయానికొస్తే.. ఇప్పటి వరకు మూడు సార్లు ఫైనల్‌కు చేరుకుంది. కానీ ఒక్కసారి కూడా టైటిల్ విన్నర్‌గా నిలవలేదు.

టీమ్ ఇండియాదే పై చేయి..

ఆసియా కప్ వేదికగా ఇప్పటి వరకు టీమ్ఇండియా, బంగ్లాదేశ్ 15 సార్లు ముఖాముఖి పోటీ పడ్డాయి. వీటిలో ఏకంగా 13 మ్యాచుల్లో టీమ్ఇండియా విజయం సాధిస్తే.. కేవలం 2 మ్యాచుల్లోనే బంగ్లాదేశ్ గెలిచింది. 1988, 1990, 1995, 1997, 2000, 2004, 2008, 2010 వరకు టీమ్ఇండియా వరుసగా బంగ్లాదేశ్‌పై విజయం సాధించింది. ఈ సంవత్సరాల్లో భారత జట్టు, బంగ్లాదేశ్ కేవలం ఒక్కోసారి మాత్రమే తలపడ్డాయి. అయితే, బంగ్లాదేశ్ మొదటి సారిగా 2012లో టీమ్ఇండియాపై విజయం సాధించింది. తర్వాత 2014, 2016, 2018లో బంగ్లాదేశ్‌పై టీమ్ఇండియా విజేతగా నిలిచింది. 2014లో ఇరు జట్లు ఒక్కసారి తలపడితే, 2016, 2018లో రెండేసి సార్లు మ్యాచ్‌లు ఆడాయి. ఇక ఆఖరున 2023లో బంగ్లాదేశ్ టీమ్ఇండియాపై 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.

పొట్టి ఫార్మాట్లో...

ఆసియా కప్ మొదట్లో వన్డే ఫార్మాట్లోనే జరిగింది. కానీ 2016లో మొదటిసారిగా టీ20 ఫార్మాట్‌లో నిర్వహించారు.

అప్పుడు ఆసియా కప్‌లో టీమ్ఇండియా, బంగ్లాదేశ్ రెండుసార్లు తలపడ్డాయి.

రెండుసార్లూ టీమ్ఇండియానే విజేతగా నిలిచింది. తర్వాత 2022లో టీ20 ఫార్మాట్లో జరిగింది. అయితే అప్పుడు టీమ్ఇండియా, బంగ్లాదేశ్ మధ్య పోరు జరగలేదు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే (2025) టీ20 ఫార్మాట్లో మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అంటే ఆసియా కప్‌లో టీ20 ఫార్మాట్లో ఇప్పటి వరకు టీమ్ఇండియా, బంగ్లాదేశ్ రెండు మ్యాచుల్లో ముఖాముఖి తలపడ్డాయి.

ఆ రెండింట్లోనూ టీమ్ఇండియానే గెలిచింది. బంగ్లాదేశ్ ఈ టోర్నీలో టీ20 ఫార్మాట్లో ఒక్కసారి కూడా భారత్‌పై విజయం సాధించలేదు.

అలాగని తక్కువగా అంచనా వేయలేం..

గత రికార్డుల ప్రకారం టీమ్ఇండియానే ఫేవరెట్.. అయినప్పటికీ టీ20ల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి ఈ ఆసియా కప్‌లో టీమ్ఇండియా, ఒమన్‌కు మధ్య జరిగిన మ్యాచే ఉదాహరణ.

ఆ మ్యాచ్‌లో ఒమన్.. టీమ్ఇండియా బౌలర్లను దీటుగా ఎదుర్కొని గట్టి పోటీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా బంగ్లాదేశ్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు. అయితే సూపర్ 4లో టీమ్ఇండియా.. పాకిస్థాన్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి.. మంచి జోష్ మీద కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ మీద కూడా భారత జట్టు ఘన విజయం సాధించాలని టీమ్ఇండియా అభిమానులు కోరుకుంటున్నారు.

# పోటీనే లేదు.. వైరం ఎక్కడిది?



దుబాయ్: భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ల్ని వైరం అంటూ పిలవడం మానేయాలని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. ఇద్దరు సమవుజ్జీలు తలపడితే వైరమని.. అసలు పాక్‌తో తమకు పోటీనే లేదని సూర్య తెలిపాడు. పాక్ విలేకరి అడిగిన ప్రశ్నకు సూర్య బదులిస్తూ.. "సర్.. భారత్, పాక్ మ్యాచ్‌లను వైరం అంటూ పిలవడం మానేయాలన్నది నా విజ్ఞప్తి. రెండు జట్లు 15 మ్యాచ్‌లాడితే.. చెరో ఏడు గెలిచినప్పుడు లేదా 8-7తో ఒకరు ఆధిక్యంలో ఉన్నప్పుడు వైరం అని అనొచ్చు. ఇక్కడ 12-3 ఆధిక్యం ఉంది. అసలు పోటీనే లేదు" అని చెప్పాడు.

ఒకరు ఫైర్.. ఇంకొకరు ఐస్...

సూర్య: భారత టీ20 ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఫైర్, ఐస్ లాంటి వాళ్లని సూర్యకుమార్ అభివర్ణించాడు. "అభిషేక్-శుభ్‌మన్‌లది ఫైర్-ఐస్ కలయిక. వాళ్లిద్దరూ ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ముందుకు సాగుతారు. ఒకరు ఎదురుదాడి చేస్తుంటే ఇంకొకరు స్ట్రైక్ రొటేట్ చేస్తారు. మైదానం బయట అభిషేక్-శుభ్‌మన్ మంచి స్నేహితులు. వాళ్లిద్దరి మధ్య అనుబంధం మైదానంలోనూ కనబడుతుంది. ఒక్కోసారి చిన్న సైగ చాలు వేగంగా ఒక సింగిల్ తీసేయడానికి. క్రీజులో ఒకరు ఇబ్బందిపడుతుంటే మరొకరు సాయం చేస్తారు. స్నేహితులు కలిసి బ్యాటింగ్ చేస్తే వాళ్ల సమన్వయం వేరేలా ఉంటుంది. అభిషేక్ పవర్‌ప్లేలో చాలా దూకుడుగా ఆడతాడు. పవర్ ప్లే ముగిశాక తెలివిగా పరుగులు సాధిస్తాడు. ఇక శుభ్‌మన్ బ్యాటింగ్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు" అని సూర్య తెలిపాడు. అండర్-12 రోజుల నుంచి అభిషేక్, శుభ్‌మన్ కలిసి ఆడుతున్నారు. కొవిడ్ సమయంలో యువరాజ్ సింగ్ కనుసన్నల్లో ఇద్దరూ సాధన చేశారు. పాక్‌తో మ్యాచ్‌లో అభిషేక్ 74.. శుభ్‌మన్ 47 పరుగులు చేశారు. తొలి వికెట్‌కు 105 పరుగులు జత చేసి విజయానికి గట్టి పునాది వేశారు.


# డికాక్ మళ్లీ వచ్చాడు



జొహానెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా వికెట్‌కీపర్ క్వింటాన్ డికాక్ వన్డేల నుంచి రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకున్నాడు. త్వరలో పాకిస్థాన్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌లో పాల్గొనే దక్షిణాఫ్రికా జట్టులో అతడు చోటు దక్కించు కున్నాడు. నమీబియాతో ఏకైక టీ20లోనూ అతడు ఆడబోతున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ అనంతరం డికాక్ 50 ఓవర్ల ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత పొట్టి క్రికెట్లోనూ కనిపించలేదు. "డికాక్ తిరిగి రావడం దక్షిణాఫ్రికాకు ఎంతో బలాన్ని ఇస్తోంది. గత నెలలో అతడితో మాట్లాడినప్పుడు దేశానికి ఆడాలనే కోరిక ఇంకా ఉన్నట్లు వెల్లడించాడు. అతడి రాక జట్టుకు మేలు చేయనుంది" అని కోచ్ షుక్రి కాన్రాడ్ తెలిపాడు. సఫారీ జట్టు తరఫున ఇప్పటిదాకా 155 వన్డేలు ఆడిన డికాక్.. 45.74 సగటుతో 6770 పరుగులు చేశాడు. 92 టీ20ల్లో 2584 పరుగులు సాధించాడు. మరోవైపు పాకిస్థాన్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు కెప్టెన్ టెంబా బవుమా గాయంతో దూరమయ్యాడు. అతడి గైర్హాజరీలో మార్‌క్రమ్ జట్టును నడిపించనున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా అక్టోబర్ 12న పాక్‌తో మొదలయ్యే తొలి టెస్టుతో 2025-26 ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ చక్రాన్ని ప్రారంభించబోతోంది.

# మహాశ్రీ ఫ్యాషన్ సిల్క్స్ షోరూం ను ప్రారంభించిన శ్రీరాములు అందెల

బడంగ్పేట్, మహేశ్వరం సెప్టెంబర్ 23 (భారత శక్తి) : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మహాశ్రీ ఫ్యాషన్ సిల్క్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, చిత్రం శ్రీనివాస్, దేశపాక జగన్, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు లాలా సందీప్, ప్రధాన కార్యదర్శి కొంచెం మురళీధర్ రెడ్డి, అంకంగారి శ్రీనివాస్




గౌడ్, కార్పొరేషన్ బిజెపి ఉపాధ్యక్షులు సైదులు, బంగారు ఈశ్వర్, జి మల్లేష్, బంగారు సురేష్, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్, మోర మహేందర్, ఉపాధ్యక్షులు విజయేందర్, శ్రీనివాస్, గిరి, బంటి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 50 వార్షిక సమావేశం..

* **కమిటీ సభ్యులను సత్కరించిన పారిజాత నర్సింహారెడ్డి సీహెచ్..**
* **ఆఫీసు సిబ్బందిని ఇక్కడే కొనసాగించేందుకు కృషి చేస్తానని హామీ..**

**బడంగ్ పేట్, సెప్టెంబర్ 23 (భారత శక్తి) :** భారత శక్తి : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బాలాపూర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, బండ్లగూడ ఖాల్సా 50వ వార్షిక సర్వసభ్య సమావేశములో పాల్గొని కమిటీ సభ్యులను సత్కరించారు మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి.. తదనంతరం ఆమె ఈ సమావేశంలో మాట్లాడుతూ.. ఆఫీసు సిబ్బందిని ఇక్కడే కొనసాగించేందుకు కృషి చేస్తామని అన్నారు. 1975వ సంవత్సరంలో ప్రారంభించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చైర్మన్, డైరెక్టర్లు ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, పిఐసి చైర్మన్ సింగిరెడ్డి, పెంటా రెడ్డి, సీఈవో ఎర్ర జైహింద్, కమిటి డైరెక్టర్లు కోలన్ తిరుపతి రెడ్డి, పన్నాల గోపాల్ రెడ్డి, కళ్ళెం లక్ష్మారెడ్డి, మేకల మహేందర్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, కొంతం అరుణ రెడ్డి, ఇబ్రామ్ బాలయ్య, నిరుడు నర్సమ్మ, రావుల లింగం, కొంతం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 23 (భారత శక్తి): హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లోని శంకర్ నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు శంకర్ నగర్ కాలనీలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ కు వివరించడంతో వారు స్పందించి సంబంధిత అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా శంకర్ నగర్ కాలనీలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల సదుపాయం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలోకాలనీ అధ్యక్షులు సుభారావు,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులున్నారు.




## అనాథ విద్యార్థి గృహంలో మాగ్నిస్ డైగ్నోస్టిక్స్ రక్త పరీక్ష శిబిరం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 23 (భారత శక్తి): హైదరాబాద్ లోని ప్రముఖ మాగ్నిస్ డైగ్నోస్టిక్స్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సింగం శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆర్కేపురం చిత్రా లేఅవుట్ లో ఉన్న అనాథ విద్యార్థి గృహంలో ఉన్న 110 మంది విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు చేశారు.గృహ విద్యార్థులకు ముఖ్యంగా బ్లడ్ గ్రూప్ పరీక్షలు చేసి,ప్రతి విద్యార్థికి బ్లడ్ గ్రూపు ఫలితాన్ని రిపోర్ట్ ద్వారా అందచేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,అనాథ విద్యార్థి గృహం విద్యార్థులకు ఎనలేని సేవలు అందిస్తున్న విషయం తెలిసి అన్ని రకాల బ్లడ్ టెస్టులు ఉచితంగా అందించాలని నిర్ణయించి మంగళ వారం బ్లడ్ గ్రూప్ పరీక్షలు చేశామని, రెగ్యులర్ గా అత్యవసరమైన అన్ని పరీక్షలు కూడా చేస్తామని గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ కు మాట ఇచ్చారు. ప్రతి నెలా బ్లడ్ క్యాంప్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనాథ విద్యార్థి గృహ అడ్వైసరీ చైర్మన్ శశి మోహన్, మాగ్నిస్ డైగ్నోస్టిక్స్ టెక్నీషియన్స్ అశ్విని, సూర్య హాజరయ్యారు.

## హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మీర్పేట్, మహేశ్వరం, సెప్టెంబర్ 23 (భారత శక్తి) : మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35 డివిజన్లో తాగునీటి సరఫరా పై ఆరా తీశారు. సమస్యలపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు మాజీ మంత్రి,




మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజలకు తాగునీటి పైప్లైన్ల ద్వారా మురికి నీరు వస్తోందని తమ దృష్టికి తీసుకువచ్చిన కారణంగా ఈ సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎక్కడైతే పాత పైప్లైన్లు ఉన్నాయో అక్కడి నుంచి పాత పైపులు తొలగించి, కొత్త పైప్లైన్ వేయాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు శుభ్రమైన తాగునీరు నిరంతరాయంగా అందడం ప్రభుత్వ ప్రాధాన్యత అని కూడా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు మరియు ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముంపు సమస్యను పరిష్కరించండి

* **నాలాలను విస్తరించాలంటూ విజ్ఞప్తులు**
* **హైడ్రా ప్రజావాణికి 49 ఫిర్యాదులు**

హైదరాబాద్, సెప్టెంబరు 23 (భారత శక్తి) : భారీ వర్షాలు కురుస్తున్న వేళ హైడ్రా ప్రజావాణికి నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. నాలాలు ఆక్రమణలకు గురై వరద నీరు సాఫీగా సాగక తమ నివాస ప్రాంతాలు నీట మునుగుతున్నాయని పలువురు మంగళవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. చెరువులను అనుసంధానం చేస్తూ సాగే నాలాలు కబ్జాలకు గురి అవ్వడంతో పై నుంచి వచ్చిన వరద నేరుగా చెరువుకు వెళ్లకుండా.. కాలనీలను ముంచెత్తుతోందని పలువురు ఫిర్యాదు చేశారు. ఇలా మంగళవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 49 ఫిర్యాదులు వస్తే.. ఇందులో 30కి పైగా నాలా ఆక్రమణలు, వరద ముంపునకు సంబంధించినవి ఉన్నాయి. చెరువుల తూములు మూసేయడంతో పైన ఉన్న కాలనీలు నీట మునుగుతున్నాయని పలువురు ఫిర్యాదులు చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ విలేజ్‌లో బందంకొమ్ము చెరువు నాలాను డైవర్ట్ చేయడం వల్ల వరద సాఫీగా సాగక దాదాపు 8 కాలనీలు వరదతో ఇబ్బందులు పడుతున్నాయని స్థానికులు పెద్దమొత్తంలో వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు. కొన్ని చోట్లకు తాను వచ్చి పరిశీలిస్తామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు.

*** ఫిర్యాదులు ఇలా..**

యూసుఫ్‌గూడ వద్ద ఉన్న కృష్ణ నగర్‌లో



మురుగు, వరద నీరు ముంచెత్తుతోందని.. ఏమాత్రం వర్షం పడినా ఇంట్లోంచి బయటకు రాలేకపోతున్నామని అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. నాలాల్లో పేరుకుపోయిన పూడికను తొలగించిన చోట ప్రవాహం బాగున్నా.. మొత్తం క్లీన్ చేయకపోవడంతో సమస్యతలెత్తుతోందని.. నాలాను విస్తరించాలని అక్కడి నివాసితుల హైడ్రాకు విజ్ఞప్తి చేశారు.

* శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ వద్ద ఉన్న మయూరీనగర్‌లో వరద నీరు పోయే నాలాను అబ్బులు అనే వ్యక్తి ఆక్రమించి నిర్మించడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని నివాసితులు ఫిర్యాదు చేశారు. నాలాను ఆక్రమించి కంపౌండ్ వాల్ నిర్మించడంతో నీరు సరిగా వెళ్లకపోవడం, కాలనీలో నీరు నిలిచిపోవడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.
* కూకట్పల్లి మాధవినగర్లో ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని బయటి వ్యక్తులు వచ్చి కాజేయాలని చూస్తున్నారని.. వేరే దగ్గరి డాక్యుమెంట్‌తో ఇక్కడి స్థలాన్ని కొట్టేయాలనుకుంటున్నారని మాధవినగర్ వెల్ఫేర్ సొసైటీ వాళ్లు హైడ్రాకు పిర్యాదు చేశారు. 6 ఎకరాల మేర ఉన్న ఈ లేఔట్‌లో 500ల కుంటుంబాలు నివసిస్తున్నాయని.. తమకు వినియోగించుకునే అవకాశం కల్పించాలని నివాసితులు కోరారు.
* రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టి అన్నారం విలేజ్ మీదుగా చిన్న కాలువ వెళ్తోంది. ఈ నాలాకు అడ్డంగా ప్రహరీ నిర్మించడంతో వరద నీరు నిలిచిపోతోందని.. తమ ఇంజినీరింగ్ కళాశాలకు వచ్చే విద్యార్థులు రాలేని పరిస్థితి ఉందని శ్రేయస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫిర్యాదుచేసింది. దీనిపై స్థానిక మున్సిపల్, ఇరిగేషన్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని అయినా ప్రయోజనం లేదని వాపోయారు.
* రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్‌ఖలాన్ పరిసర ప్రాంతాల్లోని కాలనీలు నాగార్జున సాగర్ రోడ్డు పరిసరాల నుంచి వచ్చే వరదతో నీట మునుగుతున్నాయని.. కప్పల చెరువు పూర్తి స్థాయిలో నిండి పైన ఉన్న కాలనీలు కూడా నీట మునుగుతున్నాయని పలువురు వాపోయారు. సాగర్ కాంప్లెక్స్ పేరిట మూడు దశల్లో నిర్మించిన నివాసాలు హరిహరపురంతో పాటు పలు కాలనీలకు వరద ముప్పు తప్పించాలని హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

## వరద ముంపు సమస్య తీరుస్తాను..

: **వరద బాధితులకు హామీ ఇచ్చిన సుధీర్ రెడ్డి**

ఎల్బీనగర్, సెప్టెంబర్ 23 (భారత శక్తి): గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం, స్నేహమయినగర్ కాలనీ, వినూత్న ఎంక్లేవ్, గాంధీనగర్, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరి కాలనీ పూర్తిగా వరదముంపుకు గురి అయిన నేపథ్యంలో మంగళవారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆయా కాలనీలలో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులను కలిసి వాళ్ళ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని గుర్రంగూడ ఫారెస్ట్ లోని రాగికుంట నుండి గాంధీనగర్ స్నేహమైనగర్ పీవీఆర్ కాలనీసామ నగర్ నుండి కుమ్మరికుంట వరకు వరద కాలువ నిర్మాణం కొరకు, హరిహరపురం చెరువు నుండి



వివేకానంద విగ్రహం,శివ సింధు చౌరస్తా శివాలయం,గౌతమి నగర్, బతుకమ్మకుంట మీదుగా కుమ్మరికుంట వరకు వరద కాలువ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వచ్చే సంవత్సరం వర్షాకాలం వచ్చే లోపు వరద ముంపు సమస్య తీర్చనున్నట్టు కాలనీవాసులకు సుధీర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కటికరెడ్డి అరవింద్ రెడ్డి,అనిల్ చౌదరీ,సందీప్ రెడ్డి,కాజా శ్రీనివాస్, రషీద్, నరేష్,అమర్థ్య,స్నేహమయి నగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయులు, హరిహరపురం కాలనీ గౌరవ అధ్యక్షులు కళ్లెం విష్ణువర్ధన్ రెడ్డి, అధ్యక్షులు శంకర్ గౌడ్,గాంధీనగర్ అధ్యక్షులు మల్లారెడ్డి,గాంధీనగర్ సౌత్ కాలనీ అధ్యక్షులు కృష్ణరెడ్డి,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ,గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో వేడుకగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

**ఢిల్లీ, సెప్టెంబర్ 23 (భారత శక్తి) :** భారతీయ సినీ రంగంలో అత్యంత విశిష్టంగా భావించే 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అట్టహాసంగా జరిగింది. 2023 సంవత్సరానికి గాను భారతీయ సినిమాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ ఏడాది ఉత్తమ నటుడి పురస్కారాన్ని బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్, విలక్షణ నటుడు విక్రాంత్ మస్సే సంయుక్తంగా గెలుచుకున్నారు. పాన్‌ఇండియా చిత్రం 'జవాన్'లో అద్భుత నటనకు షారుఖ్ ఖాన్‌కు, '12th ఫెయిల్' చిత్రంలో అసాధారణ నటనకు విక్రాంత్ మస్సేకు రజత కమలం లభించింది. విశేషమేమిటంటే, వీరిద్దరికీ ఇదే తొలి జాతీయ అవార్డు కావడం గమనార్హం. మూడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ కెరీర్‌లో షారుఖ్ ఖాన్ జాతీయ అవార్డు అందుకోవడం ఇదే మొదటిసారి. భారతదేశంలో 'కింగ్ ఆఫ్ బాలీవుడ్'గా పేరుగాంచిన షారుఖ్, 80కి పైగా చిత్రాలలో నటించి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఆయన ఇప్పటికే పద్మశ్రీ, ఫ్రాన్స్‌కు చెందిన చెవాలియర్ డి లా లెజియన్ డి'హొన్నూర్ వంటి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. ఇక విక్రాంత్ మస్సే సైతం టీవీ రంగం నుంచి వచ్చి 'ఏ డెత్ ఇన్ ది గంజ్', 'ఛపాక్', 'మీర్జాపూర్' వంటి వెబ్ సిరీస్‌లతో తన నటనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ వేడుకలో భారతీయ సినిమాకు చేసిన సేవలకు గాను, మలయాళ సినీ దిగ్గజం మోహన్‌లాల్‌కు దేశంలోనే అత్యున్నత సినీ పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. దాదాపు ఐదు దశాబ్దాలుగా మలయాళ చిత్ర పరిశ్రమలో తన అద్భుత నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న మోహన్‌లాల్‌ను కేరళలో అభిమానులు 'లాలెట్టన్' అని ఆప్యాయంగా పిలుచుకుంటారు. ఆయన 350కి పైగా చిత్రాలలో నటించి, ఐదు జాతీయ అవార్డులతో పాటు ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. ఆయన కెరీర్‌లో 'రాజావింటే మకన్', 'కిరీడం', 'భారతం', 'వానప్రస్థం' వంటి ఎన్నో క్లాసిక్ చిత్రాలు ఉన్నాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఫీచర్ ఫిల్మ్ కేటగిరీ జ్యూరీ చైర్మన్, ప్రముఖ దర్శకనిర్మాత అశుతోష్ గోవారికర్, రచయిత గోపాలకృష్ణ పాయ్, దర్శకుడు పి. శేషాద్రి వంటి ప్రముఖులు హాజరయ్యారు. 2023 సంవత్సరానికి సంబంధించిన ఈ అవార్డులను ఆగస్టు 1, 2025న కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే.

## తిరుమల శ్రీవారికి విలువైన కానుక సమర్పించిన తెలంగాణ ఎంపీ

**తిరుమల, సెప్టెంబర్ 23 (భారత శక్తి) :** కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారికి తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం నాడు భారీ విరాళం సమర్పించారు. సుమారు రూ.60 లక్షల విలువైన అత్యంత అపురూపమైన స్వర్ణాభరణాన్ని ఆయన స్వామివారికి కానుకగా అందించారు. ఈ విషయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి 535 గ్రాముల బరువున్న "అష్టలక్ష్మీ చంద్రవంక కంఠి" అనే స్వర్ణ కంఠాభరణాన్ని శ్రీవారికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. తిరుమలలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఒక కార్యక్రమంలో, టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి తాము ఈ విరాళాన్ని స్వీకరించినట్లు ఛైర్మన్ పేర్కొన్నారు.

## జర్మనీకి భారత పర్యాటకుల వెల్లువ.. యూరప్‌లోనే టాప్–3 డెస్టినేషన్!

**ఢిల్లీ, సెప్టెంబర్ 23 (భారత శక్తి) :** యూరప్‌లో విహారయాత్రలకు వెళ్లే భారతీయులకు జర్మనీ అత్యంత ఇష్టమైన దేశంగా మారుతోంది. ఈ ఏడాది తొలి ఏడు నెలల్లోనే భారత పర్యాటకులు జర్మనీలో 5,20,000 మంది బస చేశారని జర్మన్ నేషనల్ టూరిస్ట్ ఆఫీస్ (జీఎన్‌టీవో, ఇండియా) మంగళవారం వెల్లడించింది. ఈ గణాంకాలతో యూరప్‌లో భారతీయులు ఎక్కువగా సందర్శించే టాప్ 3 దేశాల్లో ఒకటిగా జర్మనీ నిలిచింది. గతేడాది (2024) ఇదే సమయంతో పోలిస్తే ఈ ఏడాది జనవరి జూలై మధ్య జర్మనీకి వచ్చే భారత పర్యాటకుల సంఖ్య 5.5 శాతం పెరిగింది. ముఖ్యంగా భారత్ జర్మనీ మధ్య విమాన సర్వీసులు గణనీయంగా పెరగడం ఈ వృద్ధికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. 2019తో పోలిస్తే 2024 నాటికి ఇరు దేశాల మధ్య విమానాల రాకపోకలు 26 శాతం అధికమయ్యాయి. మెరుగైన కనెక్టివిటీతో పాటు, ఆధునిక భారత పర్యాటకులను ఆకట్టుకునేలా రూపొందించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు కూడా సత్ఫలితాలనిచ్చాయని జీఎన్‌టీవో తెలిపింది. ఈ పరిణామంపై జీఎన్‌టీవో ఇండియా మార్కెటింగ్ అండ్ సేల్స్ డైరెక్టర్ రోమిత్ థియోఫిలస్ మాట్లాడుతూ, "జర్మనీ టూరిజంకు భారత మార్కెట్ అత్యంత కీలకం. ఏటా నమోదవుతున్న వృద్ధి మాకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తోంది. జర్మనీలోని చారిత్రక నగరాలు, ప్రకృతి సౌందర్యం, ప్రత్యేక సంస్కృతి భారతీయులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని ఇది స్పష్టం చేస్తోంది" అని వివరించారు. భారత పర్యాటకుల వల్ల జర్మనీ ఆర్థిక వ్యవస్థకు కూడా భారీ ప్రయోజనం చేకూరుతోంది. 2024లో భారత పర్యాటకుల ద్వారా జర్మనీకి ఏకంగా 1.1 బిలియన్ యూరోల (దాదాపు రూ. 10 వేల కోట్లు) ఆదాయం సమకూరింది. జర్మనీకి వెళ్లే ప్రతి భారత పర్యాటకుడు సగటున ఒక ట్రిప్పులో 3,068 యూరోలు ఖర్చు చేస్తున్నాడని అంచనా. ఈ నేపథ్యంలో, భారత మార్కెట్‌పై మరింత దృష్టి సారించేందుకు జీఎన్‌టీవో సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా, ప్రముఖ భారత సెలబ్రిటీలతో జర్మనీలోని అంతగా ప్రాచుర్యం లేని పర్యాటక ప్రాంతాలను చూపిస్తూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను రూపొందించనున్నట్లు సంస్థ అధికారులు తెలిపారు.

## కులగణన తేల్చాకే స్థానిక పోల్స్.. తెలంగాణ ప్రభుత్వానికి కవిత డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (భారత శక్తి) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించడానికి ముందే, రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే వివరాలను ప్రతి గ్రామ పంచాయతీ వారీగా బయటపెట్టాలని ఆమె మంగళవారం డిమాండ్ చేశారు. కులగణన సర్వే వివరాలను రహస్యంగా ఉంచి, బీసీ రిజర్వేషన్లను తమకు అనుకూలంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె ఒక పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలమైన ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసుకునేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆమె విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం హడావుడిగా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కవిత హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించేలోపే కులగణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆమె అన్నారు. "బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రిజర్వేషన్లు పెరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని కవిత తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న కారణంతో బీఆర్ఎస్ అధినేత, ఆమె తండ్రి కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత, తెలంగాణ జాగృతి కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. కాగా, ఆమె మంగళవారం మంచిర్యాల జిల్లాలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కూడా ఆమె పాల్గొన్నారు.

## ప్రజల సొమ్ముతో పండుగ కానుకలు వద్దు.. కేంద్ర ఆర్థిక శాఖ కీలక ఆదేశాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (భారత శక్తి) :** దీపావళి పండుగ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ కీలక ఉత్తర్వులు వెలువరించింది. పండుగ సంతోషాన్ని పంచుకునేందుకు ప్రజల సొమ్ము వెచ్చించవద్దని ఆదేశించింది. ఇతర పండుగల సమయాల్లోనూ కానుకల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు చేయొద్దని మంత్రిత్వ శాఖలకు స్పష్టం చేసింది. ఆర్థిక క్రమశిక్షణకు, అనవసర వ్యయాలను నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొంది. ప్రజావనరులను మరింత సమర్థవంతంగా వినియోగించేలా ప్రభుత్వ విభాగాలకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తుంది. ఇందులో భాగంగానే తాజాగా ఈ నోటీసులు పంపింది. ఆర్థిక క్రమశిక్షణను ప్రోత్సహించడం, అనవసర ఖర్చులను నియంత్రించడంపై ఆర్థిక శాఖ వ్యయ విభాగం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే దీపావళి సహా ఇతర పండగలకు బహుమతుల కోసం మంత్రిత్వ శాఖలు ఎలాంటి ఖర్చు చేయరాదని నోటీసుల్లో పేర్కొంది.

## రైల్వే సరికొత్త సిగ్నలింగ్ వ్యవస్థ.. తగ్గనున్న ప్రమాదాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (భారత శక్తి) :** దేశవ్యాప్తంగా రోజూ లక్షలాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తోన్న రైల్వేశాఖ చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ పాత విధానంలోనే సిగ్నలింగ్ వ్యవస్థను అమలు చేస్తోంది. దీని వల్ల ఓ ట్రాక్‌పై ఓ రైలు స్టేషన్ నుంచి బయలు దేరి తర్వాతి స్టేషన్‌ను దాటే వరకు ఆ మార్గంలో మరో రైలును అనుమతించరు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతుంటారు. ఈ విధంగా రైలు ప్రయాణాల్లో ఆలస్యాన్ని నివారించడానికి రైల్వేశాఖ సరికొత్త ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తోంది. దీనిపై రైల్వే అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. కొత్త సిగ్నలింగ్ వ్యవస్థలో ఒక స్టేషన్ నుంచి మరొక స్టేషన్‌కు క్రమం తప్పకుండా సిగ్నల్స్ చేరుతాయన్నారు. దీని వల్ల ఒక రైలు సిగ్నల్‌ను దాటగానే.. మరో రైలు సిగ్నల్‌ను అందుకొని ట్రాక్‌పైకి వస్తుందన్నారు. గతంలో మొదటి రైలు బ్లాక్ సెక్షన్‌ను దాటే వరకు మరొక రైలును అనుమతించే అవకాశం ఉండేది కాదన్నారు. కొత్త వ్యవవస్థతో తక్కువ సమయంలో ప్రయాణికులకు ఎక్కువ రైళ్లను అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. ఆటోమేటిక్ వ్యవస్థ వల్ల రైలు ప్రమాదాలు కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. ఇటీవల ప్రయోగపూర్వకంగా తూర్పు కోస్ట్ రైల్వే తాల్చేర్‌పరదీప్ ఫ్రైట్ కారిడార్‌లోని కటక్‌పరదీప్ ప్రాంతాల మధ్య ఈ అత్యాధునిక సిగ్నలింగ్ వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించింది. ఈ ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ వల్ల రైల్వే సేవల కోసం మానవులపై ఆధారపడడం తగ్గడమే కాకుండా.. ప్రయాణికుల భద్రత, రైలు ప్రమాదాల తగ్గుదల, రైళ్లు ఆలస్యం కాకుండా సరైన సమయానికి గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం వంటి లాభాలు ఉంటాయని రైల్వే అధికారి నవీన్ కుమార్ తెలిపారు. వాణిజ్యానికి సంబంధించిన ఎగుమతులు, దిగుమతులు త్వరితగతిన జరగడంతో దేశ ఆర్థిక పరిస్థితి సైతం మెరుగవుతుందన్నారు.

## అమెరికాకు గుడ్ బై చెప్పండి... భారతీయ నిపుణులకు బెటర్ వర్క్ వీసాలు ఆఫర్ చేస్తున్న ఐదు దేశాలు

**అమెరిక, సెప్టెంబర్ 23 :** అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్ 1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.

**కెనడా, జర్మనీలలో విస్తృత అవకాశాలు:**

ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ (FSWP) ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు. యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించగానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.

*** ఆసియా, ఆస్ట్రేలియాలో ఆకర్షణీయమైన ప్యాకేజీలు:**

ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి 'ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)' ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత. మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం. ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు. అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం. ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు.



## మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనుకాడం: సీఎం రేవంత్ రెడ్డి

మేడారం, **సెప్టెంబర్ 23 (భారత శక్తి):** ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్కసారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ''సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చాను. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం'' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కొంపలు ముంచుతున్న కో లివింగ్ షేర్ హాస్టల్స్..

**స్వేచ్ఛను కోరుకోవడం తప్పకాదు.. కానీ స్వేచ్ఛను విచ్చలవిడితనంగా మార్చుకోవడం ఎంతో ప్రమాదం.. ఒకప్పుడు ఒక ఆడ, మొగ మాట్లాడుకోవాలంటేనే భయపడేవాళ్లు.. కానీ కాలం మారింది.. ఆడ, మొగ తేడాలు, తారతమ్యాలు లేకుండా కలిసి మెలసి సాగుతున్నారు.. ఇది సంతోషించదగిన విషయమే.. కానీ హద్దులు మీరిన ప్రవర్తనే ఇప్పుడు ఆందోళనకరంగా మారింది.. రోజు రోజుకూ పెరుగుతున్న విదేశీ సాంప్రదాయాలు, ఇంటర్నెట్ ప్రభావం యువత ఆలోచనా ధోరణిని సమూలంగా మార్చేస్తోంది.. ఏదో చేయాలని, ఏదో అనుభవించాలనే కాంక్ష రోజు రోజుకూ పెరిగిపోతోంది.. ఒకప్పుడు ప్రేమికులు ఒంటరిగా కలవాలంటే గగనంగా ఉండేది.. ఆతరువాత ఓయో పుణ్యమా అంటూ ఎలాంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా గడపసాగారు.. తాము కోరుకున్న లోకంలో విహరించసాగారు.. కానీ ఓయోల వ్యవహారం విమర్శలకు దారి తీయడంతో దానిపై కఠిన ఆంక్షలు విధించింది ప్రభుత్వం.. ఇప్పటికి బాగానే ఉంది అనుకునేలోపే ఎవరు ప్రవేశపెట్టారో..? ఎవరు అనుమతులు ఇచ్చారో తెలియదు కానీ హైదరాబాద్ మహానగరంలో ఆడ, మొగ కలిసి ఉండేలా షేర్ హాస్టల్స్ సాంప్రదాయం వచ్చింది.. ఇంతింతై వటుడింతై అన్న చందంగా గల్లీ గల్లీకి ఇలాంటి హాస్టళ్లు వెలిశాయి.. భారీగా ఫీజులు వసూలు చేస్తూ ముక్కు ముఖం తెలియని జంటలకు ఒకే రూంలో వసతి ఇస్తున్నారు.. అక్కడ ఏమి జరుగుతోందో ఎవరికీ తెలియదు.. అసలు ఇంత ధైర్యంగా ఇలాంటి హాస్టళ్లు ఎలా నడుస్తున్నాయి..? ఎవరు వీరికి పర్మిషన్లు ఇస్తున్నారు..? ప్రభుత్వం గానీ, జీ.హెచ్.ఎం.సి. అధికారులు గానీ, పోలీసులు గానీ ఏమి చేస్తున్నారు..? ఇలాంటి హాస్టళ్లు నడపవచ్చని ప్రభుత్వం ఏదైనా చట్టం తెచ్చిందా..? ఈ ప్రశ్నలకు సమాధానం ప్రభుత్వమే చెప్పాలి.. దీనిపై సమగ్ర విచారణతో కూడిన సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..**





**(స్పెషల్ కరస్పాండెంట్)**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (భారత శక్తి) :** హైదరాబాద్ కాకుండా ఇతర పట్టణాల్లో సైతం అడుగడుగునా షేర్ హాస్టల్స్ పుట్టుకొస్తున్నాయి. "విద్యార్థులకు సౌకర్యం", "ఉద్యోగులకు చవకైన వసతి" అనే పేర్లతో ఇవి విస్తరిస్తున్నప్పటికీ, వాస్తవానికి చాలా చోట్ల చట్టం, నియంత్రణ, బాధ్యత అనే పదాలకు ఏమాత్రం విలువ లేకుండా నడుస్తున్నాయి.

**సౌకర్యమా? లేక అసాంఘిక వేదికలా?**

కొన్ని షేర్ హాస్టల్స్ నిజంగా యువతకు తాత్కాలిక వసతిగా ఉపయోగపడుతున్నాయి. అయితే, ఎక్కువ భాగం హాస్టల్స్‌లో అనుమతులు లేవు, భద్రతా ప్రమాణాలు లేవు, సమాజ పట్ల బాధ్యత లేదు. ఫలితంగా ఇవి అసాంఘిక కార్యకలాపాల కేంద్రాలుగా మారుతున్నాయి. మాదక ద్రవ్యాలు, అనైతిక సంబంధాలు, రాత్రి వేళల్లో గందరగోళం.. ఇవే ఇప్పుడు ఈ హాస్టల్స్ లో వెలుగుచూస్తున్న వాస్తవాలు..

**ప్రభుత్వం, పోలీసుల వైఫల్యం :**

నియమాలు, నిబంధనలు ఉన్నాయి.. హాస్టల్స్ నిర్వాహణకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి. సీసీ కెమెరాలు తప్పనిసరి. నివాసితుల వివరాలు పోలీసులకు అందించాలి. ఇవన్నీ కాగితాల మీద మాత్రమే కనిపిస్తున్నాయి.. భూకంపం వచ్చినట్టే సంఘటనలు జరిగిన తర్వాతే అధికారులు మేల్కొంటారు. అప్పటికీ రెండు హాస్టల్స్ మూసి, వార్తల్లో హంగామా చేసి, మళ్లీ కళ్లుమూసుకుంటారు. ఇలాంటి కంటితుడుపు చర్యలు అసలు సమస్యను పరిష్కరించడానికి పనికిరావు అంటున్నారు విశ్లేషకులు..

**సమాజం మోసపోతుందా?**

అవును నిజానికి ఇక్కడ నష్టపోతున్నది సమాజమే. నిర్లక్ష్యంతో నడిచే ఈ హాస్టల్స్ వల్ల కాలనీలు అసౌకర్యానికి గురవుతున్నాయి. యువత తప్పుదారి పట్టే ప్రమాదం పెరుగుతోంది. "తాత్కాలిక వసతి" అనే ముసుగులో ఇవి అనైతిక స్థావరాలుగా మారిపోతున్నాయి. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు.. ఇది ఒక సామాజిక సమస్య.

**కఠిన చర్యలు తప్పనిసరి :**

ప్రభుత్వం, పోలీసులు ఇప్పటికైనా మేలుకోవాల్సిన అవసరం వచ్చింది.. లైసెన్స్ లేని హాస్టల్స్‌ను తక్షణమే మూసివేయాలి. చట్టాన్ని ఉల్లంఘించే నిర్వాహకులపై కఠిన శిక్షలు విధించాలి. సమాజానికి హాని కలిగించే హాస్టల్స్‌ను అనుమతి రద్దు చేసి శాశ్వతంగా నిలువరించాలి. లేకపోతే రేపు జరిగే ప్రమాదాలు కేవలం వ్యక్తులకే కాకుండా సమాజానికే శాపమవుతాయి.

ఆడ మొగ కలిసి ఉండేలా నిర్వహిస్తున్న హాస్టల్స్ ఒక వసతి సదుపాయం కావాలి. కానీ ఇవి అసాంఘిక వేదికలుగా మారిపోతున్నాయి.. భద్రతకు పెను ప్రమాదం సృష్టిస్తున్న ఇలాంటి వాటిపట్ల ప్రభుత్వం చూసి చూడనట్టుగా ఉండకూడదు. ఇప్పటికైనా కఠిన నియంత్రణ, కఠిన చర్యలు లేకపోతే, రేపటి సమాజం ఈ నిర్లక్షానికి మూల్యాన్ని చెల్లించక తప్పదు.

పెరుగుతున్న అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి ఉంటున్న షేర్ హాస్టల్స్, కోలివింగ్ స్పేసెస్.. లైసెన్సుడ్ వ్యభిచార కూపాలుగా మారుతున్నాయి.. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, ఐటీ సెక్టార్‌లో పనిచేసే యువత ఎక్కువగా వీటిలో ఉంటున్నారు. విపరీతమైన సంపాదన, కోరికలు వీరిని ఈ హాస్టళ్లవైపు నడిపిస్తున్నాయి.. ఇక్కడైతే ఏ గొడవా ఉండదు అని భావిస్తున్నారు.. పోలీసుల రైడింగ్ ఉండదు.. పెద్దవాళ్ళ భయం ఉండదు.. కోరిన సౌకర్యాలు, కోరిన తిండి దొరుకుతుంది.. అందుకే ఎక్కువగా ఇటువైపు ఒగ్గుచూపుతున్నారు.. కోరినంత డబ్బులు ఇస్తుండటంతో హాస్టళ్ల యాజమాన్యం కూడా వారికి సహకరిస్తున్నారు..

ఇలాంటి షేరింగ్ హాస్టళ్ల వల్ల కొన్ని లాభాలు కూడా ఉన్నాయంటున్నారు కొందరు మేధావులు.. అద్దె తక్కువగా అవుతుంది.. వేరువేరుగా ఉండటానికి కంటే షేర్ చేసుకుంటే గదుల అద్దె, కరెంటు, ఇంటర్నెట్, మెస్ ఖర్చులు తక్కువ అవుతాయి.. ఇక కాలేజీలు, ఆఫీసులకు దగ్గరగా ఉండేలా ఈ హాస్టల్స్ ఎక్కువగా ఉంటాయి. కనుక రాకపోకల సమస్య కూడా తక్కువ అవుతుంది.. కాగా ఆడ, మొగ కలిసి ఉండటం వల్ల ఒకరికొకరు సహాయం చేసుకోవడం, కలిసికట్టుగా ఉండే అలవాటు వస్తుంది. అధునాతన సౌకర్యాలు అందుతాయి..



ఉదాహరణకు వాషింగ్ మెషిన్, వైఫై, సీసీ కెమెరాలు, హౌస్‌కీపింగ్ లాంటి సదుపాయాలు కిక్కడ లభిస్తాయి..

**నష్టాలు మాత్రం అధికంగా ఉంటాయి :**

అనైతిక సంబంధాలు ఏర్పడతాయి.. కొంతమంది ఈ హాస్టల్స్‌ను సద్వినియోగం చేసుకోకుండా, వ్యభిచారానికి, మాదక ద్రవ్యాల వినియోగానికి వేదికగా మార్చేస్తున్నారు. అలాగే భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అనుమతులు లేకుండా నడపడం వల్ల అమ్మాయిలకు, అబ్బాయిలకూ ప్రమాదాలు రావచ్చు. ఇలాంటి హాస్టళ్లు కాలనీల్లో పెరగడంతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు, రాత్రివేళ శబ్దం, అసాంఘిక కార్యకలాపాల అనుమానం మొదలవుతాయి.

అయితే చాలా హాస్టల్స్ మున్సిపల్/పోలీస్ అనుమతులు లేకుండా నడుస్తున్నాయి. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరూ తీసుకోరు.

మున్సిపల్ కార్పొరేషన్లు, జీ.హెచ్.ఎం.సి., హెచ్.ఎం.డీ.ఏ. పరిధిలో హాస్టల్స్ లేదా పీజీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని నిబంధనలు ఉన్నాయి. కానీ ఎవరూ ఈ నిబంధనలను పాటించడం లేదు.. లంచాలకు మరిగిన అధికారులు ఈ హాస్టళ్లను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు.. నెల నెలా తమ జీతం కంటే ఎక్కువగా అదనపు సంపాదన వస్తుండటంతో పట్టించుకోవడం లేదు..

అయితే పోలీసులు తరచుగా తనిఖీలు చేసి అక్రమంగా నడుస్తున్న హాస్టల్స్‌ను మూసేస్తున్నారు. ఇది కూడా తాత్కాలికంగా మాత్రమే జరుగుతోంది.. తమకు టంచనుగా మామూళ్లు ఇవ్వని హాస్టళ్లపై మాత్రమే తనిఖీలు చేసి చర్యలు చేపడుతున్నారు.. ఇది వాంఛనీయం కాదు.. ఇక హాస్టల్ యజమానులు నివాసితుల పూర్తి వివరాలు అంటే ఆధార్, ఫోన్ నంబర్, ఉద్యోగం/కాలేజ్ వివరాలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి. కానీ మామూళ్లు చెల్లించి చాలామంది హాస్టల్స్ యాజమాన్యం ఈ ప్రక్రియ చేపట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి.. ఇక భద్రత కోసం సీసీ కెమెరాలుఅమర్చాలని ఆదేశాలు ఉన్నాయి. కానీ ఎవరూ పాటించడం లేదన్నది వాస్తవం.. విద్యార్థులు, ఉద్యోగులకు మాదక ద్రవ్యాలు, అనైతిక సంబంధాల నుంచి దూరంగా ఉండాలని పోలీసులు, ప్రభుత్వ సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి. కానీ ఎంతవరకు ఫలితాన్నిస్తున్నాయన్నది ప్రశ్నార్థకమే..

అయితే సరైన నియమావళి, భద్రతా చర్యలతో నడిచే షేర్ హాస్టల్స్ ఉపయోగకరమే. కానీ అనధికారంగా నడిచే వాటి వల్ల సమాజంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వీటిని కట్టడి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

# భవిష్యత్ తరాలకు బహుమతి ఇస్తున్నాం

* **రూ. 50 వేల కోట్ల విలువైన భూమిని కాపాడాం..**
* **923 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం**
* **ప్రకృతి పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్నాం**
* **వరద భయం లేని నగరమే హైడ్రా లక్ష్యం**
* **హైడ్రా ప్రెస్ మీట్లో కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (భారత శక్తి):** భారీ వర్షాలు ఒక వైపు.. కబ్జాల తొలగింపు మరో వైపు.. ఇలా మల్టీ టాస్కుతో హైడ్రా పని చేస్తోందని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకూ రూ. 50 వేల కోట్ల విలువైన 923.14 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామన్నారు. ఇలా చెరువులు, కాలువల్లో ఆక్రమణలను తొలగించి.. ప్రకృతిని పరిరక్షించడం ద్వారా నగరానికి మంచి భవిష్యత్తును ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. హైడ్రా కార్యకలాపాలను వివరించేందుకు ఏర్పాటు చేసిన ప్రెస్మీట్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ విలేకరులతో మాట్లాడారు. ఇప్పుడు హైడ్రా చర్యలన్నీ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హైడ్రా పట్ల నగర ప్రజలందరికి మంచి అభిప్రాయం ఉందని.. ఒకరిద్దరు విమర్శించినా భవిష్యత్తులో వాళ్లు కూడా మెచ్చుకుంటారని అన్నారు. తన సర్వీసులో విమర్శలు కొత్త కాదని.. తర్వాత రియలైజ్ అయిన ఘటనలున్నాయన్నారు. ఉదాహరణ 2007వ సంవత్సరం విజయవాడలో జరిగిన అయేషామీరా హత్య కేసులో నిందితుడిగా సత్యంబాబును గుర్తించడంతో పాటు.. నల్గొండ జిల్లాలో జరిగిన ప్రణయ్ పరువు హత్య కేసులో నిందితులకు శిక్ష పడేలా చేసిన దర్యాప్తులే ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పుడు హైడ్రా చర్యలు కాస్త కఠినంగా అనిపించినా.. నగర భవిష్యత్తు బాగుండాలంటే తప్పవని పేర్కొన్నారు. గొలుసుకట్టు చెరువులను, కాలువలను, ప్రభుత్వ భూములను కాపాడుకోలేకపోతే.. పర్యావరణం దెబ్బతింటుందని హెచ్చరించారు.

*** 923.14 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాం**

ఔటర్ రింగు రోడ్డు పరిధిలో 923.14 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడినట్టు హైడ్రా కమిషనర్ చెప్పారు. దీని విలువ రూ. 50 వేల కోట్ల వరకూ ఉంటుందని అంచనా. ఈ నెల 21న గాజుల రామారం, ప్రగతినగర్ మధ్యన 317 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాం. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్కు చెందిన ఈ భూమి కబ్జాలకు గురౌతుంటే.. స్థానికుల ఫిర్యాదుమేరకు విచారణ జరిపి.. ఆదివారం నాడు కబ్జాలనుతొలగించాం. ప్రగతినగర్వైపు బడాబాబులు కబ్జాలుంటే.. పదుల ఎకరాల్లో వెంచర్లను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాం. ఇలా ఇప్పటి వరకూ 581 ఆక్రమణలను తొలగించాం. ఇందులో బడాబాబుల కబ్జాలే ఎక్కువగా ఉన్నాయి. గండిపేటలో ప్రముఖ రాజకీయనాయకుల రిసార్టులు, ప్లే ఏరియాలు తొలగించాం. మూసీ నది ప్రవాహంపై ప్రభావం పడే విధంగా ఉన్న ఆక్రమణలు భారీ మొత్తంలో తొలగించాం. ఇందులో ప్రభుత్వ భూములు 424 ఎకరాలు కాగా.. నాలాలు, రహదారులు, పార్కులు, చెరువులు, అనుమతులు లేని నిర్మాణాలు వెలిసిన చోట తొలగించిన ఆక్రమణలు కలిపితే మొత్తం 923.14 ఎకరాల భూమిని కాపాడామని చెప్పారు.



*** వర్షా ల వేళ డీఆర్ ఎఫ్ సేవలు**

గతంతో పోలిస్తే భారీ వర్షాలు నమోదౌతున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం వంటి సందర్భాల్లో వర్షాలు పడేవి. వాతావరణ కాలుష్యం వల్ల పట్టణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. గాలిలో తేమ శాతాల్లో వచ్చిన మార్పుల వల్ల కుండ పోత వర్షాలు పడుతున్నాయి. భవిష్యత్లో కూడా వర్షాలు పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నగరంలోని గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించడమే లక్ష్యంగా హైడ్రా పనిచేస్తోందని ఆయన చెప్పారు. వరద కాలువలు 10 మీటర్ల వెడల్పుతో ఉన్నవి.. కేవలం 1 నుంచి 2 మీటర్లకు పరిమితమౌతున్నాయి. వీటిని విస్తరించుకోవాల్సి ఉందన్నారు. 24 గంటలూ హైడ్రా డీఆర్ ఎఫ్( డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు), మెట్ (మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్) టీమ్లు అందుబాటులో ఉంటున్నాయి. ఇలా నగరంలో 51 డీఆర్ ఎఫ్ టీమ్లు (825 మంది) పని చేస్తుండగా.. 150 మెట్ టీమ్లు(2250 మంది) నిరంతరంగా సేవలందిస్తున్నాయి. వీరికి తోడు 240 ప్రాంతాల్లో వరద ముప్పు ఉన్నందున ఆ ప్రాంతాల్లో 24 గంటలూ అందబాటులో ఉండి.. వరద నీరు సాఫీగా సాగేలా చర్యలు తీసుకునేందుకు 736 మంది స్టాటిక్ సిబ్బంది పని చేస్తున్నారు. ప్రజలు ఫిర్యాదు చేయడానికి టోల్ఫ్రీ నంబరు 1070ని కూడా హైడ్రా తీసుకువచ్చింది. అలాగే వర్షం సమాచారాన్ని కూడా ప్ జలకు ఎప్పటికప్పుడు చేరవేసి అప్రమత్తం చేస్తున్నాం.

*** 24653 క్యాచ్పిట్స్ క్లీన్ చేశాం :**

24653 క్యాచ్పిట్స్ ఈ వర్షాకాలంలో క్లీన్ చేశాం. 3193 చోట్ల నాలా ఆక్రమణలను తొలగించి వరద నీరు సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నామని హైడ్రా కమిషనర్ చెప్పారు. 7457 చోట్ల వర్షపు నీరు నిలిచిపోతే అక్కడ మట్టిని తొలగించి సమస్యను పరిష్కరించాం. 689 కల్వర్టుల్లో మట్టిని తొలగించి వరద నీటికి ఆటంకాలు లేకుండా చేశాం. ఈ వర్షాకాలంలో 4625 చెట్లు పడిపోతే నిమిషాల వ్యవధిలో వాటిని తొలగించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. 319 అగ్ని ప్రమాదాలను అడ్రస్ చేశాం. 221 రెస్క్యూ కాల్స్ను అటెండ్ అయ్యాం. కాలువల్లో పూడికపోయిన మట్టిని 2 వేల ట్రక్కులకు పైగా తీశామని.. వర్షాల వేల వరద నివారణకు చర్యలు తీసుకుంటుంటే.. వర్షాలు లేనప్పుడు భారీ మొత్తంలో సిల్ట్ రిమూవ్ చేస్తున్నామన్నారు. 5 సెంటీమీటర్లకు పైగా వర్షం పడితే అమీర్పేట మెట్రో స్టేషన్ పరిసరాలు నీట మునిగేవి. అక్కడ భూగర్భ డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తొలగించడంతో ఇటీవల 10 సెంటీమీర్లకు పైగా వర్షపాతం నమోదైనా నీరు నిలవలేదన్నారు.

*** ప్రజావాణి ఫిర్యాదులే ప్రాతిపదికగా**

ప్రతి సోమవారం నిర్వహించే హైడ్రా ప్రజావాణికి ఇప్పటి వరకూ మొత్తం 5 వేలకు పైగా వస్తే ఇందులో 75 శాతం వరకూ క్లియర్ చేశామని రంగనాథ్ చెప్పారు. చెరువులు, పార్కులు, రహదారులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జా జరిగితే హైడ్రా వెంటనే చర్యలు తీసుకుంటుందని హైడ్రా కమిషనర్ తెలిపారు. వీటికి తోడు మీడియాలో వచ్చిన కథనాలు, వాట్సాప్, ఎక్స్ వేదిక కూడా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హైడ్రా విధానంలో భాగంగా నివాసాలుండే ఇళ్లతోపాటు.. అనుమతులున్న కట్టడాలను తొలగించడంలేదని స్పష్టం చేశారు. నగర శివార్లలోని శంషాబాద్ ప్రాంతంలో ఉన్న వర్టెక్స్ నిర్మాణ సంస్థ ప్రైవేటు స్థలంలో వేసిన రహదారిని తొలగించలేదని సామాజిక మాధ్యమాలు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని అన్నారు. అక్కడ పక్కన ఉన్నవారి భూమిలో రహదారి నిర్మించారంటూ ఫిర్యాదు అందిందని.. అది కేవలం ప్రైవేటు వ్యవహారమని తేల్చి చెప్పారు. ఇదే వర్టెక్స్ రియల్ ఎస్టేట్ సంస్థ ఆ వెంచర్కు ఆనుకుని ఉన్న చెరువును కబ్జా చేస్తే వెంటనే ఆక్రమణలు తొలగించి.. ఆ సంస్త యజమానిపై పోలీసు కేసులు కూడా నమోదు చేశామన్నారు.

*** జనవరి నాటికి అందుబాటులోకి 6 చెరువులు :**

నగరంలో చెరువుల పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్నామని ఆయన తెలిపారు. బతుకమ్మ ఉత్సవాల నాటికి అంబర్పేటలోని బతుకమ్మ కుంటను సిద్ధం చేశామని.. ఇది హైడ్రాకు ఎంతో తృప్తిని, స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. అలాగే కూకట్పల్లి నల్ల చెరువుతో పాటు.. మొదటి విడతగా చేపట్టిన మొత్తం 6 చెరువుల పునరుద్ధరించడం జనవరి నెల నాటికి పూర్తి అవుతుందన్నారు. ఈ 6 చెరువులు 105 ఎకరాల మేర ఉండగా.. ఆక్రమనలు తొలగించడంతో అవి ఇప్పుడు 180 ఎకరాలకు పెరిగాయన్నారు. ఈ ఆరు చెరువుల విషయంలోనే 75 ఎకరాలు పెరిగితే.. నగరంలో ఇంకా వందలాది చెరువులున్నాయని.. అవన్నీ పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తే ఎంత మేర విస్తరణ జరుగుతుందో ఊహించాలన్నారు. ఈ చెరువుల స్థాయి పెరిగితే చాలా వరకు వరద నివారణ చేపట్టవచ్చునని చెప్పారు. ప్రెస్మీట్లో హైడ్రా కమిషనర్ పాటు హైడ్రా అడిషనల్ కమిషనర్ ఎన్ అశోక్ కుమార్, హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, హైడ్రా అడ్మినిస్ట్రేషన్ ఎస్ పీ ఆర్. సుదర్శన్ లు పాల్గొన్నారు..

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.